31 YEARS ANNIVERSARY

www.prajadarbar.net

# ప్రజాదర్బార్

తెలుగు దినపత్రిక

PRAJADARBAR TELUGU DAILY

Editor : G. VENU GOPAL SHARMA

ప్రకటనకర్తలకు విజ్ఞప్తి !

ప్రజాదర్బార్ దినపత్రికలో ప్రచురణకు ప్రభుత్వ ప్రకటనలు, కోర్టు నోటీసులు, ఇతరత్రా సమాచారాన్ని ఈ క్రింది చిరునామాకు తెలుపగలరు.

ప్రజాదర్బార్ దినపత్రిక కార్యాలయం శర్మా కాంప్లెక్స్, మెయిన్ రోడ్డు, ఉప్పల్, హైదరాబాద్

Phone & Fax : 040-27201814, 9440391525

Email : prajadarbar94@gmail.com

సంపుటి : 31 సంచిక : 314 హైదరాబాద్, కర్నూలు, తిరుపతి, కడప, అనంతపురం Wednesday, February,25,2026 పేజీలు : 12+8 వెల : రూ. 4.00

## దేశవ్యాప్తంగా 14 ఏళ్ల బాలికలకు ఉచితంగా

# హెచ్‌పీవీ టీకాకు ఆమోదం...






- సేవా తీర్థ్‌లో తొలి కేబినెట్ భేటీ... కీలక నిర్ణయాలు తీసుకున్న కేంద్రం
- కేరళ రాష్ట్రం పేరును అధికారికంగా 'కేరళం'గా మార్చేందుకు గ్రీన్ సిగ్నల్
- భారత్‌ను ప్రపంచంలో మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దేందుకు 'సేవా సంకల్ప్'
- రూ.12,236 కోట్లతో రైల్వే, మెట్రో సహా పలు మౌలిక ప్రాజెక్టులకు ఆమోదముద్ర

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అధ్యక్షతన కేంద్ర మంత్రివర్గం మంగళవారం పలు చారిత్రాత్మక నిర్ణయాలు తీసుకుంది. నూతనంగా ప్రారంభమైన 'సేవా తీర్థ్' సముదాయంలో జరిగిన ఈ తొలి సమావేశంలో, దేశవ్యాప్తంగా బాలికలకు ఉచితంగా హెచ్‌పీవీ టీకా అందించడం, కేరళ పేరును 'కేరళం'గా మార్చడం సహా అనేక కీలక ప్రతిపాదనలకు ఆమోద ముద్ర వేసింది. దీంతో పాటు, రాబోయే రోజుల్లో భారత్‌ను ప్రపంచంలోని మూడు అగ్రశ్రే ణి ఆర్థిక వ్యవస్థల్లో ఒకటిగా నిలబెట్ట డమే లక్ష్యం గా 'సేవా సంకల్ప్' పేరిట ఒక తీర్మానాన్ని కూడా ఆమోదించింది. నేడు 'సేవా తీర్థ్' ప్రాంగ ణంలో జరిగిన ఈ సమావేశం దేశ ప్రగతి ప్రయాణంలో ఒక కొత్త అధ్యాయానికి నాంది అని కేబినెట్ అభివర్ణించింది. వలసవాద గతం నుంచి ఆత్మవిశ్వాసంతో కూడిన నవ భారతం వైపు సాగుతున్న ప్రయాణానికి ఈ నూతన పరిపాలనా కేంద్రం ఒక శక్తివంతమైన చిహ్నా మని తీర్మానంలో పేర్కొన్నారు. 'సేవా తీర్థ్' అనే పేరు సేవ, బాధ్యత, అంకితభావాలకు ప్రతిరూపమని, ఇక్కడ పరిపాలనను ఒక పవిత్ర యాత్రగా భావిస్తామని వివరించారు. ఈ సమావే శంపై ప్రధాని మోదీ ట్వీట్ చేస్తూ.. "స్వదేశీ ఆలోచన, ఆధునిక దృక్పథం, 140 కోట్ల ప్రజల అపార సామర్థ్యంతో భారతదేశాన్ని మరింత శక్తివంతంగా తీర్చిదిద్దేందుకు సంకల్పం చేశాం" అని తెలిపారు.



## బెంగాల్‌లో జ్యుడీషియల్ అధికారుల సంఖ్యను పొడిగించండి : సుప్రీంకోర్టు

**న్యూఢిల్లీ:** పశ్చిమబెంగాల్ ఎస్ఐర్ ప్రక్రియ కోసం సుప్రీంకోర్టు ఎ క్కువ మంది జ్యుడీషియల్ అధికారులను నియమించాలని కోల్‌కతా హైకోర్టును ఆదేశించింది. "భారీ వ్యాయామం"లో ప్రమాదాలను వివరిస్తూ కోల్‌కతా హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి నుండిలేఖ అం దిన తర్వాత భారత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్ నేతృ త్వంలోని ప్రత్యేక ధర్మాసనం అత్యవసరంగా సమావేశమైంది. ఎస్ఐ ర్ ప్రక్రియలోఎన్నికల సంఘం (ఇసి)కి సాయం చేసేందుకు జ్యుడీషి యల్‌అధికారుల సంఖ్యను పెంచాలని ఆదేశించింది. ధృవీకరణ ప్ర క్రియను నిర్వహించడానికి ఎంపిక చేయబడిన 294 జిల్లా మరియు అదనపు జడ్జీలు కేవలం సముద్రంలో చుక్క మాత్రమేనని కోల్‌కతా హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి లేఖలో పేర్కొన్నారు. వారిలో ప్రతి ఒక్కరూరోజుకు 250కేసులను విచారించినా,మొత్తం ప్రక్రియ పూ ర్తి కావడానికి 80 రోజుల సమయం పడుతుందని తెలిపారు.

## ప్రధాని తన ఇమేజ్ కోసమే

# ఒత్తిడికి తలొగ్గారు

**న్యూఢిల్లీ:** కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ, ప్రధానమంత్రి నరేంద్ర మోదీపై తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. అమెరికాతో కుదిరిన వాణిజ్య ఒప్పందం కోసం ప్రధాని మోదీ దేశ ప్రయోజనాలను తాకట్టు పెట్టా రని, అమెరికా ఒత్తిడికి పూర్తిగా లొంగిపో యారని ఆయన ఆరోపించారు. మంగళ వారం భోపాల్‌లో కాంగ్రెస్ పార్టీ నిర్వహించిన 'మహా కిసాన్ సమ్మేళన్'లో రాహుల్ ఈ వ్యాఖ్యలు చేశారు. ఈ ఒప్పందం ప్రకారం, రాబోయే ఐదేళ్లలో భారత్ అమెరికా నుంచి రూ.9 లక్షల కోట్ల విలువైన వస్తువులను కొనుగోలు చేయాల్సి ఉంటుందని రాహుల్ గాంధీ పేర్కొన్నారు. దీనివల్ల దేశీయ పరిశ్రమలు, ముఖ్యంగా వ్యవసాయ, టెక్స్‌టైల్ రంగాలు తీవ్రంగా దెబ్బతింటాయని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. "టెక్స్‌టైల్ రంగాన్ని ఇప్పటికే నాశనం చేశారు. బంగ్లాదే శ్‌కు సున్నా శాతం సుంకాలు ఇచ్చిన అమె రికా, తమ నుంచి పత్తి కొనాలంటూ భారత్ పై ఒత్తిడి తెస్తోంది" అని రాహుల్ విమర్శిం చారు. "తన రాజకీయ భవిష్యత్తును, వ్యక్తిగత ఇమేజ్‌ను కాపాడుకోవడానికే నరేంద్ర మోదీజీ ఒత్తిడికి తలొగ్గారు" అని రాహుల్ ఆరోపించారు. ఈ ఒప్పందానికి సంబంధించి ఈమెయిళ్లు, వీడియోలతో సహా కీలక ఆధా రాలు తన వద్ద ఉన్నాయని, వాటిని ఇంకా బయటపెట్టలేదని ఆయన తెలిపారు.



- అమెరికా ఒత్తిడికి ప్రధాని మోదీ లొంగిపోయారన్న రాహుల్ గాంధీ
- వాణిజ్య ఒప్పందంతో దేశ ప్రయోజనాలను తాకట్టు పెట్టారని ఆరోపణ
- రైతులు, టెక్స్‌టైల్ రంగానికి తీవ్ర నష్టం వాటిల్లుతుందని ఆందోళన
- భోపాల్ సభతో దేశవ్యాప్త కిసాన్ సమ్మేళన్‌లకు కాంగ్రెస్ శ్రీకారం..

## లొంగిపోయిన మావోయిస్ట్ అగ్రనేతలు



**హైదరాబాద్,ఫిబ్రవరి,24:** తెలంగాణలో నిషేధిత సీపీఐ (మావోయిస్ట్) పార్టీకి చెందిన నలుగురు సీని యర్ నాయ కులు జనజీవనంలోకి వచ్చారు. మంగ ళవారం తెలంగాణ రాష్ట్ర డీజీపీ శివధర్ రెడ్డి సమక్ష ంలో అధికారికంగా లొంగిపోయారు. వీరిలో పొలి ట్ బ్యూరో సభ్యుడు (పీబీ ఎం)తిప్పిరి తిరుపతి అలి యాస్ దేవ్ జీఅలియాస్ కుమ్మ దాదా,సెంట్రల్ కమి టీ సభ్యుడు (సీసీఎం) మల్లా రాజి రెడ్డి అలియాస్ సంగ్రామ్ అలియాస్ రంగారం, తెలంగాణరాష్ట్ర కమి టీ కార్యదర్శి బడేచొక్కారావు అలియాస్ దామోదర్ అలియాస్ జగన్,రాష్ట్ర కమిటీ సభ్యుడు (ఎస్ సీఎం) నూనె నరసింహా రెడ్డిఅలియాస్ గంగన్నఅలి యాస్ర న్నాదాదాఉన్నారు. 40ఏళ్లకుపైగా అజ్ఞాతంలో పని చేసిన ఈ అగ్రనేతలు లొంగుబాటు నిర్ణయం తీసుకు న్నారు. దీంతోమావోయిస్టుతెలంగాణ రాష్ట్ర కమిటీని పూ ర్తిగానిర్వీర్యం చేసినట్లు పోలీసులు ప్రకటించారు. తెలంగాణప్రభుత్వపునరావాస పథకం ప్రకారం తిప్పి రి తిరుపతి అలియాస్ దేవ్‌జీపై రూ.25లక్షలు, మల్లా రాజి రెడ్డిపైరూ.25లక్షలు, చొప్పున నగదు రివార్డు మొత్తాన్ని వారికి అందజేస్తామని ప్రకటించారు.



## చిన్నారిని కట్టెల పొయ్యిలో వేసి కాల్చి చంపిన తల్లి..!

**హైదరాబాద్, ఫిబ్రవరి,24 :** హైదరాబాద్ పరిసర ప్రాంతమైన బౌరంపేట్ లో దారుణం చోటు చేసుకుంది. తల్లే తన రెండు నెలల చిన్నారిని అత్యంత క్రూరంగా హత్య చేసింది. ఏడుస్తున్నాడనే కారణంతో అమానుషంగా చిన్నారిని కట్టెల పొయ్యిలో వేసి కాల్చి చం పడం ఇప్పుడు టాప్ టాపిక్ గా మారింది. పోలీసుల వివరాల ప్రకారం.. మధ్యప్రదేశ్‌కు చెందిన రాజేంద్ర ఆదివాసీ (21), తన భార్య మమత అహిర్వార్ (20)తో కలిసి బౌరంపేట్‌లోని సనారెల్లి అపార్ట్మెంట్స్ నిర్మాణ ప్రదేశంలో కార్మికులుగా పని చేస్తున్నారు.

## తైవాన్‌లో భూకంపం



తైపీ: తైవాన్‌లో మంగళవారం స్వల్ప భూ కంపం చోటుచేసుకు ంది. తైవాన్ ఈశాన్య కౌంటీ యిలాన్ తీరంలో 5.6 తీవ్రతతో భూకంపం వచ్చినట్లు వాతావరణ విభాగం తెలిపింది. భూకంప కేంద్రం 66.8 కి.మీ (41.5 మైళ్లు) లోతులో, కౌంటీ ప్ర భుత్వ స్థానం నుండి 16.9 కి.మీ దూరంలో మరి యు తీరప్రాంత జలాల్లో ఉందని పేర్కొంది. భూక ంపం ధాటికి రాజధాని తైపీలో భవనాలు కొద్దిసేపు కంపించాయి. తైవాన్ రెండు టెక్టోనిక్ ప్లేట్ల జంక్షన్ సమీపంలో ఉందని మరియు భూకంపాలకు గురయ్యే అవకాశం ఉందని తెలిపింది.

## 'నవ కేరళ' సర్వేను నిలిపివేయాలన్న...

# హైకోర్టు తీర్పుపై సుప్రీం స్టే..



'నవ కేరళ సిటిజన్ రెస్పాన్స్ ప్రోగ్రామ్' ను నిలిపివేస్తూ రాష్ట్ర హైకోర్టు ఇచ్చిన తీర్పుపై సుప్రీంకోర్టు మంగళవారం స్టే విధించింది. ఈ కార్యక్రమం అభివృద్ధి మరియు సంక్షేమ చర్యల పై ప్రజల అభిప్రాయాలను తెలుసుకోవడానికి, ప్రజలను చేరుకోవడం మరియు అభివృద్ధిని తెలిపేచొరవగా అభివ ర్ణించింది. "తమ సంక్షే మ కార్యక్రమం క్షేత్రస్థా యిలో పనిచేసిందా లేదా అని ప్రభుత్వం విచారించడంలో తప్పులే దు" అని భారత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ జోమాల్య బాగ్చి లతో కూడిన ధర్మాసనం వ్యాఖ్యానించింది. ఈ కార్య క్రమానికి కేటాయించిన రూ.20కోట్ల ఖర్చుకు సంబంధించిన స్టేటస్ నివేదికను సమర్పిం చాల్సిందిగా ప్రభుత్వాన్ని ఆదేశించింది. పిటిష నర్ ముబాస్‌కు కోర్టు నోటీసు జారీ చేసింది. రాష్ట్ర కేబినెట్ ఆమోదించిన కార్యక్రమాన్ని నిలి పివేయడమే కాకుండా, తత్ఫలితంగా వచ్చే ఆ ర్థిక కేటాయింపులు, బడ్జెట్ చర్యలపై స్టే విధిం చడానికి హైకోర్టు ప్రభుత్వ వ్యవహా రాల్లోకి చొరబడిందని రాష్ట్ర ప్రభుత్వం దాఖలు చేసిన స్పెషల్ లీవ్ పిటిషన్‌లో పేర్కొంది.

## మారిన కేరళ రాష్ట్రం పేరు



న్యూఢిల్లీ : కేరళ పేరును 'కేరళం'గా మార్చే ందుకు కేబినెట్ ఆమోదిం చినట్లు కేంద్రమంత్రి అశ్వినీ వైష్ణవ్ మంగళవారం తెలిపారు. ఏప్రి ల్-మే నెలలో కేరళ ఎన్నికలు జరగడానికి ముందు ఈ పరిణా మం చోటు చేసుకుంది. 2024, జూన్ 24న కేరళ అసెంబ్లీ ఏకగ్రీవ ంగా రాష్ట్రాన్ని కేరళంగా పేరు మార్చాలని కేంద్ర ప్రభుత్వా న్ని కోరుతూ ఒక తీర్మానాన్ని ఆమోదించిన సంగతి తెలిసిందే. మొదటి తీర్మానాన్ని సమీక్షించిన హోంశాఖ కొన్ని సాంకేతక మార్పులను సూచించినందున కేరళ అసెంబ్లీ రెండవసారి తీర్మానాన్ని ఆమోదించింది. రాజ్యాంగంలోని 8వ షెడ్యూల్ ప్ర కారందక్షిణాది రాష్ట్రం పేరును కేరళంగా మార్చాలని డిమాండ్ చేస్తూ కేరళ ముఖ్యమంత్రి పినరయి విజయన్ తీర్మా నాన్ని ప్రవేశపెట్టారు. మలయాళంలో రాష్ట్రాన్ని కేరళం అని పిలుస్తా రని,స్వాతంత్ర్య పోరాట సమయం నుండి మలయా ళంమాట్లాడే కమ్యూనిటీల కోసం ఐక్య కేరళను ఏర్పాటు చేయాలనే డిమాండ్ బలంగా వినిపించిందని అన్నారు.

## ఆ వెయ్యి కోట్లు ఎక్కడ్నించి తెచ్చావు..?

# రేవంత్ రెడ్డిపై కేటీఆర్ ఫైర్

### ఆదిలాబాద్ జైలులో బాల్క సుమన్ ను పరామర్శించిన కేటీఆర్




**హైదరాబాద్, ఫిబ్రవరి,24:** బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వంపై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. రాష్ట్ర ంలో పాలనను పూర్తిగా గాలికొదిలేసి, దోపిడీయే లక్ష్యంగా కాంగ్రెస్ సర్కార్ పనిచేస్తోం దని, తెలంగా ణ ప్రజల సొమ్మును ఢిల్లీలోని గాంధీ కుటుంబానికి తరలిస్తున్నారని సంచలన ఆరోపణలు చేశారు. ఆదిలాబాద్ జైలులో ఉన్న చెన్నూరు మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్‌ను పరామర్శించిన అనంతరం కేటీఆర్ మీడియాతో మాట్లాడారు. ప్రస్తుతం రాష్ట్రంలో ప్రజా సమస్యలపై కాకుండా, రేవంత్ రెడ్డి గాంధీ కుటుంబానికి సమర్పించుకుంటున్న వేల కోట్ల రూపాయల గురించే చర్చ జరుగుతోందని కేటీఆర్ ఆరోపించారు.

## ఇరాన్‌లో కూలిన

# ఆర్మీ హెలికాప్టర్...



టెహ్రాన్ : ఇరాన్ ఆర్మీ హెలికాప్టర్ మంగళవారం కూలిపోయింది. ఈ ఘటనలో పైలెట్, కో పైలెట్ సహా నలుగురు మరణించినట్లు అధికారులు తెలి పారు. ఇరాన్ రాజధాని టెహ్రాన్‌కు దక్షిణంగా 3 30కి.మీ దూరంలో ఉన్న డోర్చే పట్టణంలో ఈ ప్రమాదం జరిగిందని ఇరాన్ ప్రభుత్వ మీడియా తెలిపింది. ఇస్ఫహాన్‌లో ఇరాన్ ప్రధాన వైమానిక స్థావరం, అణు కేంద్రం ఉన్నాయి. ఈ అణు కేంద్రంపై గతేడాది జూన్‌లో ఇజ్రాయిల్‌కు మద్దతుగా అమెరికా దాడి చేసిన సంగతి తెలిసిందే. ఈ హెలికాప్టర్‌ను శిక్షణ కోసం వినియోగిస్తున్నారని, శిక్షనిస్తుండగా కూరగాయల మార్కెట్‌పై కూలిపోయిందని ఇరాన్ అధికారులు తెలిపారు. ప్రమాదంలో సిబ్బం దిసహా మార్కెట్‌లోని ఇద్దరు వ్యక్తులు మరణించారని అన్నారు.

## అడవిపందులను విపత్తుగా ప్రకటించిన నేపాల్



నేపాల్ ప్రభుత్వం ఓ కీలక నిర్ణయం తీసు కుంది. దేశంలో పం టలను తీవ్రంగా నష్టం చేస్తున్న అడవి పందు ల విషయంలో రైతులకు పూర్తి స్వేచ్ఛనిచ్చింది. పొలాల్లోకి వచ్చినష్టంకలిగిస్తే వాటిని తరిమి కొట్టడం, బంధించడం లేదా చంపేయడానికి కూడా అనుమతి ఇస్తూ అధికారిక గెజిట్‌లో నో టిఫికేషన్ జారీ చేసింది. ఈ ఉత్తర్వులు ఏడాది పాటు అమ ల్లో ఉంటాయని స్పష్టం చేసింది. సుమారు రెండు వారాల క్రితం కోతుల విషయంలోనూ ఇలాంటి ప్రకటనే చేసిన నేపాల్ ప్రభుత్వం, ఇప్పుడు అడవి పందులను కూడా 'వ్యవసాయానికి నష్టం కలిగించే జంతువుల' జాబితాలో చేర్చింది.

# రైతులకు ఏదీ భరోసా?

## -- రైతు భరోసానిధులు రైతులకు వెంటనే ప్రభుత్వం అందజేయాలి -- మాజీ వైస్ ఎంపీపీ,బిఆర్ఎస్ నాయకురాలు జూకంటి శిరీష డిమాండ్





కాల్వశ్రీరాంపూర్,ఫిబ్రవరి 24(ప్రజాదర్బార్):ఎండనకా,వాననకా ఆరుగాలం పొలంలో కష్టపడే తెలంగాణ రైతన్న ఇవాళ ఎక్కడున్నాడు? యూరియా కోసం రోడ్లపై ఆధార్ కార్డు పట్టుకొని ఆగమాగమవుతున్నాడు.యూరియా కొరత వ్యవసాయరంగ సంక్షోభానికి కారణమవుతున్నది.యూరియా లేని పంట ఏమొస్తుంది? పంటలేని రైతు ఏమవుతాడు? అన్న ప్రశ్నలకు సమాధానం చెప్పాల్సిన ప్రభుత్వ యంత్రాంగం డైవర్షన్ పాలిటిక్స్ చేస్తూ కాలం గడుపుతున్నది.రైతుల జీవితాల్లో మార్పు తెస్తామని గద్దెనెక్కిన కాంగ్రెస్ పాలకులు తెచ్చిన మార్పు అందరినీ ఏమార్చడమే అని మాజీ ఎంపీపీ,బిఆర్ఎస్ నాయకురాలు జూకంటి శిరీష ఎద్దేవ చేశారు. ఈ సందర్భంగా వారు "ప్రజాదర్బార్" పాత్రికేయులతో మాట్లాడుతూ..ఖరీఫ్ సీజన్‌కు అనుకూలంగా విత్తనాలు వేయడమే కాదు,పంట ఎదుగుదల కీలక దశలో ఉంది.పత్తి పూత దశలోకి,వరి పొట్ట దశలోకి వచ్చింది.

ఈ సమయంలో యూరియా అందకపోవడం రైతులను తీవ్ర ఆందోళనలకు గురిచేస్తున్నది.యూరియా బస్తాల కోసం రైతులు క్యూలో నిలబడి చేతిలో ఆధార్, పాస్‌బుక్కులు పట్టుకొని ఎదురుచూస్తున్నారు.ఇన్ని రోజులు గడుస్తున్నా ఎక్కడా యూరియా బస్తా దొరకడం లేదు.అటు కేంద్ర ప్రభుత్వం,ఇటు రాష్ట్ర ప్రభుత్వం స్పందించడం లేదు.ఇదెక్కడి ప్రజా పాలన? రాష్ట్రంలో ఇటీవల జరిగిన అసెంబ్లీ సమావేశాల్లో బీఆర్ఎస్,ఇతర విపక్షాలు యూరియా కొరత,వరద ప్రభావం వంటి పలు ప్రజా సమస్యలపై చర్చకు ప్రయత్నించగా అధికార కాంగ్రెస్ ప్రభుత్వం వాటిని తిరస్కరించింది.ఈ చర్య రాష్ట్రంలోని రైతులందరినీ ఆవేదనలోకి నెట్టింది.బురద జల్లే రాజకీయాలు మినహా రైతుల సమస్యలను తీర్చాలన్న ఆసక్తి కాంగ్రెస్ పార్టీకి కానీ,ఈ ప్రభుత్వానికి కానీ లేదు.అసెంబ్లీలో చర్చకు అవకాశం ఇవ్వకపోవడం,రాష్ట్ర ప్రభుత్వాన్ని నిలదీయనివ్వకుండా సభను అర్ధాంతరంగా ముగించడం ప్రజాస్వామ్య విలువలకు విరుద్ధం.అటు యూరియా కోటాను విడుదల చేయడంలో కేంద్ర ప్రభుత్వం విఫలమైతే,రాష్ట్ర ప్రభుత్వం సరఫరా,పంపిణీ,మానిటరింగ్ వ్యవస్థను నిర్వీర్యం చేసింది.ఫలితంగా రైతుకు యూరియా బస్తా దొరకడం గగనమైపోయింది.డీలర్లు,దళారుల బేరసారాలకు హద్దుల్లేకుండా పోయాయి. తెలంగాణ ఉద్యమ సమయంలో సమైక్య కాంగ్రెస్ పాలనలో రైతులు క్యూలో చెప్పులు,పాస్‌బుక్కులు పెట్టి యూరియా కోసం రోజుల కొద్దీ వేచి చూసిన దుస్థితి మళ్లీ వచ్చింది. తెలంగాణలోని 17 మంది లోక్‌సభ సభ్యుల్లో 8 మంది పార్లమెంట్ సభ్యులు బీజేపీకి,8 మంది పార్లమెంట్ సభ్యులు కాంగ్రెస్‌కు ప్రాతినిధ్యం వహిస్తున్నారు.రైతులు ఇబ్బంది పడుతున్నా యూరియా సమస్యపై ఒక్క ఎంపీ కూడా పార్లమెంట్‌లో గళం విప్పలేదు.పామాయిల్‌పై కేంద్రం దిగుమతి సుంకం తగ్గించడం,పత్తిపై సుంకం ఎత్తివేయడం దేశీయ రైతులకు నష్టాలు కలిగిస్తున్నా,ఒక్క ఎంపీ కూడా స్పందించకపోవడం దురదృష్టకరం.రైతు డిక్లరేషన్,రుణమాఫీ,భరోసా,బోనస్ అన్న మాటలన్నీ ఇప్పుడు బోగస్‌గానే మిగిలిపోయాయి. రైతన్నకు ఇపుడు కావాల్సింది యూరియా,పండించిన పంటకు కనీస మద్దతు ధర,పంట నష్టపోతే పరిహారం.కానీ ఇవన్నీ మాటలకే పరిమితమవుతున్నాయి. రైతన్నకు ప్రభుత్వమే అండగా ఉండాలి.కానీ,ప్రస్తుతం ఆ పరిస్థితులు లేవు.రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యం, కేంద్ర ప్రభుత్వ మౌనం రెండూ కలిసి రైతన్నను కష్టాల కడలిలోకి నెట్టివేస్తున్నాయి.యూరియా కొరతను తీర్చే విషయంలో ప్రభుత్వం వెంటనే స్పందించకపోతే రైతన్న ఆగ్రహం ఉద్యమంలా మారక తప్పని పరిస్థితులు నెలకొన్నాయి.ఇప్పటికైనా కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు వెంటనే స్పందించి రైతులకు సరిపడా చేయడానికి చర్యలు తీసుకోవాలి.రైతు సమస్యలు, యూరియా కొరతపై అసెంబ్లీలో చర్చ నిర్వహించాలని. అంతేకాదు,రేవంత్ ప్రభుత్వం డైవర్షన్ రాజకీయా లకు ముగింపు పలికి రైతులను ఆదుకోవాల్సిన అవసరం ఉందని బిఆర్ఎస్ నాయకురా లు,మాజీ ఎంపీపీ జూకంటి శిరీష ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# పిల్లలకు విద్యతో పాటు ఆటలుఎంతో ముఖ్యం

## స్కేటింగ్ పోటీలను. ప్రారంభించిన మహేశ్వరం ఇన్చార్జి లక్ష్మారెడ్డి

ప్రజా దర్బార్ మహేశ్వరం ఫిబ్రవరి 24 రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం లో తుక్కుగూడ మున్సిపాలిటీలోని.కేఎల్ఆర్. వెంచర్ల విద్యార్థులుఆటల పోటీలను ప్రారంభించిన జవీ క్రీడా కప్ రాష్ట్ర స్థాయి స్కేటింగ్ పోటీలు ప్రారంబించారు. విద్యార్థులతో విద్యార్థులతో కలిసి.మాజీ లెక్చరర్ కిచ్చెన్న ఆటలు మనిసి మానసిక భాధ పోయి శరీర దృ ఢ త్వం పెంచుతుంది వ్యాయామా ల తో ఎంతో శక్తి సామర్థ్యం పెరుగుతుంది ఆటలు మంచి అలవాటు గా చెయ్యాలి విద్యార్థులకు మంచి చదువుతో పాటు ఆటలు ఎంతో ముఖ్యమని మాజీ లెక్చరర్, మాజీ ఎమ్మెల్యే కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి అన్నారు. తుక్కుగూడ వెంచర్ లో రాష్ట్ర స్థాయి స్కేటింగ్ పోటీలను ఆయన ప్రారంభిచాడు ఈ సందర్భంగా లక్ష్మారెడ్డి మాట్లాడుతూ పిల్లల మానసిక ఉల్లాసానికి ఆటలు ఎంతో దోహదపడతాయని ఆయన అన్నారు ఆరోగ్యంగా ఉండాలంటే ఏ వయసు వారైనా రోజు క్రమం తప్పకుండా వ్యాయామం చేయాలి వ్యాయామం శరీర మానసిక బాధలు తొలగి శరీర దృఢత్వం పెంచుతాయి అనో ధైర్యాన్ని స్ఫూర్తినిస్తాయి కనుక ఆటలు. మంచి అలవాటుగా విద్యార్థులు చేసుకోవాలని ఆయన



చెప్పారు. ఈ సందర్భంగా లక్ష్మారెడ్డి మాట్లాడుతూ రాష్ట్రస్థాయి అండర్ 14,17,19, స్కేటింగ్ పోటీల్లో నా 400 మంది చిన్నారులు పాల్గొన్నారు విద్యార్థిని ఆప్యాయంగా పలకరించి బాగా చదువుకొని ఉన్నత స్థాయికి రావాలని పిల్లలను ఆశీర్వదించారు రెడ్డి మాట్లాడుతూ ఈ కార్యక్రమంలోస్కేటింగ్. అసోసియేషన్ సభ్యులుతో సహ విద్యార్థుల తల్లిదండ్రులు కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు

# చినుకు పడితే చిత్తడే

## - బురదమయంగా మారిన నందివనపర్తి రోడ్డు- సంవత్సరాలుగా నరకం అనుభవిస్తున్న వాహనదారులు-దుమ్ము ధూళితో నిండుక పోతున్న వ్యాపార దుకాణాలు



ప్రజాదర్బార్, యాచారం, ఫిబ్రవరి 24: యాచారం మండల కేంద్రంలో నంది వనపర్తి వెళ్లే మార్గంలో రోడ్డు అధ్వానంగా ఉంది అంటే అక్కడ నివసించే ప్రజలు ఎన్ని ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు అని ఆలోచించడానికి కష్టంగా ఉంటుంది. ఆ రోడ్డు మొత్తం దుమ్ము ధూళి తో ప్రజల ఇళ్లల్లోకి చేరి వారు అనారోగ్య బారిన పడే పరిస్థితి ఏర్పడింది. ఈ మధ్య కాలంలో అండర్ డ్రైనేజీ పనులను చేపట్టారు. గత కొన్ని సంవత్సరాలుగా ఈ రోడ్డు పనులు అసంపూర్తిగా ఉండటంతో ప్రజలు, వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. అధికారుల నిర్లక్ష్యం వల్ల అసంపూర్తిగా రోడ్డు పనులు: అధికారుల నిర్లక్ష్యం వల్ల ఈ రోడ్డు పనులు అసంపూర్తిగా ఉన్నాయి అని బీఆర్ఎస్ పార్టీ యాచారం మండల యూత్ అధ్యక్షులు సయ్యద్ జానీ అధికారుల పనితీరుపై ఆయన మండిపడుతున్నారు. ఇక్కడ ఉన్నటువంటి అధికారులు ఏ మాత్రం చొరవ తీసుకోకుండా దాదాపు 5 సంవత్సరాలు కావస్తున్నా నేటికీ ఆ రోడ్డు పనులు ఎవరూ పట్టించుకోవడం లేదు అని అన్నారు. స్థానిక ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి చాలా సార్లు నంది వనపర్తి గ్రామానికి వెళ్లడం జరిగింది, అదే రోడ్డు మార్గాన వెళ్లినా కూడా ఆ రోడ్డుని సరైన రీతిలో చేసి వాడకలోకి తీసుకొద్దాం, ప్రజలకు ఇబ్బందులు లేకుండా చేద్దామనే ఆలోచన లేకుండా, దాన్ని అలానే వదిలిపెట్టడం సమంజసం కాదని అన్నారు. కావున ఇప్పటికైనా అధికారులు స్థానికంగా ఉన్నటువంటి ప్రజా ప్రతినిధులు దీన్ని పట్టించుకోని ఆ రోడ్డు పనులు త్వరగా పూర్తి చేయవలసిందిగా కోరుతున్నాము అని అన్నారు. లేని పక్షాన తీవ్ర స్థాయిలో పరిణామం ఉంటుందని కూడా హెచ్చరిస్తున్నాము అని అన్నారు. ఇక్కడ ఉన్నటువంటి దుకాణాల వ్యాపారులు చాలా ఇబ్బందులు పడుతున్నారు. ఆ దుమ్ము, ధూళి తో వాళ్ల వ్యాపారాలు సహజవుగా సాగడం లేదు కావున ఈ ప్రాంత ప్రజలు ఎవరు షాప్ లలోకి రావడానికి విముఖత చూపడం లేదు. అధికారులు తొందరగా ఈ పనులు చేపట్టాలని కోరుతున్నాము అని అన్నారు.

# అగ్రకుల దాడికి బలైన పసిపాప -- మౌనికకు న్యాయం కోసం కొవ్వొత్తుల జ్వాలలు

**- కుమ్మెరలో క్రూర ఘటనపై ఆగ్రహ జ్వాలలు -- బేబీ మౌనికకు శివన్నగూడలో నివాళులు- అమాయక శిశువు మృతి: సమాజాన్ని కదిలించిన కుమ్మెర ఘటనపై నిరసన ర్యాలీ- మౌనిక మృతి పై మండిపడ్డ ప్రజలు -- న్యాయం కోసం కొవ్వొత్తుల ప్రదర్శన- అగ్రకుల దురహంకారానికి బలి పసిపాప -- శివన్నగూడలో దీపాల నిరసన- కుమ్మెర దారుణంపై ఖండనల వెల్లువ**






మర్రిగూడ 24 ఫిబ్రవరి ప్రజాదర్బార్ నాగర్ కర్నూల్ జిల్లా, కుమ్మెర గ్రామంలో అగ్రకుల రెడ్ల దాడిలో చాకలి కులానికి చెందిన రెండు నెలల పసిపాప బేబీ మౌనిక మృతి చెందడం రాష్ట్రవ్యాప్తంగా తీవ్ర కలకలం రేపుతోంది. ఈ హృదయవిదారక ఘటనను తీవ్రంగా ఖండిస్తూ, మౌనిక ఆత్మకు శాంతి చేకూరాలని కోరుతూ బిసి ఎస్సి ఎస్టి --జేఏసీ ఛత్రపతి శివాజీ మహారాజ్ యూత్ శివన్నగూడ ఆధ్వర్యంలో కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. మర్రిగూడ మండలం శివన్నగూడ గ్రామంలో చత్రపతి శివాజీ మహారాజ్ గారి విగ్రహం వద్ద ప్రారంభమైన ఈ ర్యాలీ శాంతియుతంగా కొనసాగింది. ర్యాలీలో పాల్గొన్నవారు చేతుల్లో కొవ్వొత్తులు పట్టుకుని పసిపాప మౌనికకు నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో పాపచారి రాజశేఖర్, సురేష్, రాజేష్, శివ, వెంకటేష్, మల్లెం కిరణ్, కొంపల్లి కిరణ్ సాయికుమార్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ఒక నిర్దోషి పసిపాప అగ్రకుల దురహంకారానికి బలవడం అత్యంత దారుణమని ఆవేదన వ్యక్తం చేశారు.బాధ్యులైన వారిపై కఠిన చట్టపరమైన చర్యలు తీసుకోవాలని, బాధిత కుటుంబానికి న్యాయం చేయాలని, ఇలాంటి అమానవీయ ఘటనలు మళ్లీ జరగకుండా ప్రభుత్వం తక్షణ చర్యలు చేపట్టాలని వారు డిమాండ్ చేశారు. సమాజంలో మానవత్వం, సమానత్వం కాపాడాలంటే ప్రతి ఒక్కరూ ఇలాంటి అన్యాయాలకు వ్యతిరేకంగా నిలబడాలని పిలుపునిచ్చారు.

# ఆర్టీసీ విలీన ప్రక్రియ ప్రభుత్వ పరిశీలనలో ఉంది..! ఆర్టీసీ కార్మికుల సమస్యలను పరిష్కరిస్తాం.

## రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్



హుస్నాబాద్, ఫిబ్రవరి 24 ప్రజాదర్బార్ ఆర్టీసీ కార్మికులు నా కుటుంబ సభ్యులు ఈ ప్రభుత్వ భాగస్వామ్యులని, ఆర్టీసీ విలీనం ,కార్మిక సంఘాల గుర్తింపు అంశాలు ప్రభుత్వ పరిశీలనలో ఉన్నాయని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. మిగతా అన్ని అంశాలు ఆర్టీసీ ఆర్థిక పరిస్థితి దృశ్య ఒక్కొకటిగా నెరవేరుస్తున్నామని ఆర్టీసీ కుటుంబ సభ్యులకు విజ్ఞప్తి చేస్తున్న..నేను మీ మంత్రిగా ,మీ కుటుంబ సభ్యుడుగా ,తెలంగాణ ఉద్యమ భాగస్వామిగా ఏ సమస్య అయినా చర్చించి మాట్లాడుకుందాం. కాని ఆందోళనలు ,ప్రేరేపిత నిరసనలు జరగకుండా సంస్థను కాపాడుకుంటూ ప్రయాణికులకు సౌకర్యాలు కల్పిస్తూ సంస్థ పురోగతికి కార్మికుల సంక్షేమానికి కృషి చేద్దామని అని పిలుపునిచ్చారు నేను మీతో కలిసి ఉన్న విద్యార్థి నాయకుడిగా, కార్మికుల సమస్యలపట్ల అవగాహన కలిగిన వ్యక్తిగా మీకు విశ్వాసం ఇస్తున్నాననిమీ సమస్యలు చెప్పుకోవడానికి మీ కుటుంబ పెద్దగా మా డోర్స్ ఎల్లవేళల తెరిచి ఉంటాయని ముఖ్యమంత్రి నా మాటగా చెప్పమన్నారని,తెలంగాణ ప్రజా పాలన ప్రభుత్వం ఆర్టీసీ కార్మికుల సంక్షేమం సంస్థ పురోగతి ,ప్రయాణికుల సౌకర్యం మూడు ఎజెండాల మీద పని చేస్తుందనికార్మికులంతా సహకరించాలని కోరుతున్నానని మంత్రి పొన్నం అన్నారు.

# సీఎం రేవంత్ రెడ్డి చేపట్టే అభివృద్ధి, సంక్షేమం అందరికీ ఆదర్శం - మందుముల పరమేశ్వర్ రెడ్డి

నాచారం, ప్రజాదర్బార్, ఫిబ్రవరి 24: సామజిక కార్యకర్త కాంగ్రెస్ పార్టీలో సోమ భావన గౌడ్ చేరిక రాష్ట్రంలో సీఎం రేవంత్ రెడ్డి చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలు ఈరోజు ఇతర రాష్ట్రాలకు కూడా ఆదర్శంగా నిలుస్తున్నాయని ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డి అన్నారు.అభివృద్ధి, సంక్షేమమే లక్ష్యంగా రాష్ట్రంలో ప్రజా పాలన నడుస్తోందన్నారు. దీంతో అన్ని వర్గాల ప్రజలకు ప్రయోజనం చేకూరుతుందని తెలిపారు. నాచారం ప్రాంతానికి చెందిన సామాజిక కార్యకర్త సోమ భావన గౌడ్, తన అనుచరులు పెద్ద సంఖ్యలో పరమేశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా నాచారంలోని వైజయంతి థియేటర్ వద్ద ఏర్పాటు చేసిన కార్యక్రమానికి పరమేశ్వర్ రెడ్డి విచ్చేసి మాట్లాడారు. భావన గౌడ్, ఆమె అనుచరులను పరమేశ్వర్ రెడ్డి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కాంగ్రెస్ పార్టీలో చేరిన వారు భీమ్, మహేంద్ర, ఫిరోజ్ ఖాన్, శేషు కుమార్, గణేష్, వినయ్, రాహుల్,రమ్య, సురేష్, శ్రీధర్, మంజుల, మాలతి, శ్రీలత, సుశీల, స్వామి, శ్రీలేఖ, రవళి, రాజు, శోభ, శివ, కళ్యాణ్, సాయి, శ్రీనాథ్, వర్షిత, లక్ష్మి, లావణ్య, మేఘన, మమత, భవ్య, యాదమ్మ,, షబానా, విజయ, ఇందిరా, సంగీత, సౌజన్య, అనూష, సంధ్య, లక్ష్మీబాయి



తదితరులు ఉన్నారు. ఈ కార్యక్రమంలో నాచారం డివిజన్ అధ్యక్షులు ,బండారి శ్రీకాంత్ గౌడ్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు ప్రకాష్ రెడ్డి, కృష్ణారెడ్డి ,హెచ్ ఆర్ మోహన్ , రామ్ రెడ్డి ,అశ్వద్ధామ రెడ్డి, ,ఉప్పల్ బాగాయత్ వైస్ ప్రెసిడెంట్ వకంటి శ్రీనివాస్ , మహేష్ యాదవ్, నూతలపాటి రాజు , భద్రయ్య, సత్యనారాయణ యాదవ్, బండారి రఘు, మహమ్మద్ అజ్మత్, రమేష్ గౌడ్, రాజి రెడ్డి, సంతోష్ రెడ్డి,నెమలి సునీల్ రెడ్డి,వెంకటేష్, శ్రీనివాస్ రెడ్డి, ప్రేమ్ కుమార్ గౌడ్, మరియు నాచారం కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

# హైందవ ధర్మోద్ధారకుడు చత్రపతి శివాజీ

## హిందూ సామ్రాజ్యాన్ని స్థాపించిన మహావీరుడు చత్రపతి శివాజీ

### బట్టేల్ గుట్టపై చత్రపతి విగ్రహం పెడతాం: అందెల శ్రీరాములు.





ప్రజాదర్బార్, బాలాపూర్, ఫిబ్రవరి 24: మహేశ్వరం నియోజకవర్గం, జిహెచ్ఎంసి పరిధిలోని నాదర్గుల్ బిజెపి కార్యాలయంలో శివాజీ ఉత్సవ సమితి ఆధ్వర్యంలో ముఖ్య సమావేశం నిర్వహించారు. చత్రపతి శివాజీ 396వ జయంతి విజయోత్సవాలపై హర్షం వ్యక్తం చేశారు. హిందూ ధర్మ రక్షణ కోసం ప్రాణత్యాగం చేసిన సమరయోధుడు శ్రీ చత్రపతి వీర శివాజీ మహారాజ్ ర్యాలీ విజయం పై బిజెపి నేతలు హర్షం వ్యక్తం చేశారు. హిందు ర్యాలీకి పోలీసులు అడ్డంకులు సృష్టించినప్పటికీ పోలీసుల కేసులపై రుణం తీర్చుకుంటాం అని బిజెపి నాయకులు అందెల శ్రీరాములు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈరోజు నాదర్గుల్ బిజెపి కార్యాలయంలో శివాజీ ఉత్సవ సమితి అధ్యక్షులు పోరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, గౌరవాధ్యక్షులు నడికుడి యాదగిరి, ప్రధాన కార్యదర్శి నిమ్మల రవికాంత్ గౌడ్ ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో ముఖ్యఅతిథిగా శ్రీరాములు యాదవ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా శ్రీరాములు మాట్లాడుతూ పోలీసుల తీరుపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ర్యాలీకి అనుమతులు ఉన్న పోలీసుల అడ్డంకులు సృష్టించినప్పటికీ వీర శివాజీ వారసులు జయప్రదం చేశారని ఆనందం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం హిందువుల కార్యక్రమాలపై ఆంక్షలు విధించిన భవిష్యత్తులో బడంగ్పేట్ బట్టేల్ గుట్టపై చత్రపతి శివాజీ విగ్రహం పెట్టి తీరుతామని శివాజీ శక్తి ఉత్సవ కమిటీ సభ్యులు పోరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, రవికాంత్ గౌడ్ హామీ ఇచ్చారు.

## పిప్రి ఎత్తిపోతల పథకానికి

# రూ.77 కోట్ల నిధులు మంజూరు

### ...గత పాలకుల నిర్లక్ష్యం వల్లే రైతులకు నష్టం...జూన్ నుంచి ఐదు వేల ఎకరాలకు సాగునీరు అందిస్తాం...ఎమ్మెల్యే పవార్ రామరావ్ పటేల్ వెల్లడి

లోకేశ్వరం ఫిబ్రవరి 24 (ప్రజాదర్బార్)గత పాలకుల నిర్లక్ష్యం వల్లే లోకేశ్వరం మండలంలోని పిప్రి గ్రామ రైతులు నష్టపోయారని ముధోల్ ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్ అన్నారు. మండలంలోని పిప్రి ఎత్తిపోతల పథకం నిర్మాణం కోసం నిధుల మంజూరుకై పలుమార్లు అసెంబ్లీలో ప్రస్తావించడంతో అప్పటి ప్రభుత్వం 58 కోట్లు కేటాయిస్తే, ప్రస్తుత ప్రభుత్వం 77 కోట్లు నిధులు మంజూరు చేయడం జరిగిందన్నారు. ఈ ఎత్తిపోతల పథకం ద్వారా పిప్రి,నగర్,రాయపూర్ కాండ్లి, తో పాటు ఆయా గ్రామాల రైతులకు సాగునీరు అందుతుందన్నారు. తన విజ్ఞప్తి మేరకు రైతాంగ శ్రేయస్సు కోరి వెంటనే రూ. 77 కోట్ల నిధులు మంజూరు చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి మరియు నీటిపారుదల శాఖా మంత్రి ఉత్తంకుమార్ రెడ్డికి ఈ సందర్భంగా నియోజకవర్గ రైతుల తరపున ధన్యవాదాలు తెలిపారు.



గత పది సంవత్సరాలుగా ఇక్కడి పాలకుల నిర్లక్ష్య వైఖరి మూలంగానే రైతులకు అన్యాయం జరిగిందన్నారు. వచ్చే జూన్ మాసం కల్లా పిప్రి ఎత్తిపోతల పథకం ద్వారా సుమారు 5వేల ఎకరాలకు సాగునీరు అందేలా కృషి చేస్తానని ఎమ్మెల్యే పేర్కొన్నారు.

## కాంగ్రెస్ ప్రభుత్వం రాజకీయ దుర్మార్గానికి పాల్పడుతుంది..!

## రైతులను నమ్మించి మోసం చేసే ప్రయత్నం చేస్తుంది

### -గత బిఆర్ఎస్ ప్రభుత్వంలోనే గౌరవెల్లి ప్రాజెక్టు పనులు పూర్తి-గౌరవెల్లి ప్రాజెక్టు మీద రాజకీయ డ్రామాలు ఆపి పనులు పూర్తి చేయండి-బుర్ర శ్రీనివాస్ గౌడ్, బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు,రాష్ట్ర గౌడ సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్

హుస్నాబాద్, ఫిబ్రవరి24 ప్రజాదర్బార్:హుస్నాబాద్ నియోజకవర్గంలో రాష్ట్ర మంత్రి స్థానిక ఎమ్మెల్యే పొన్నం ప్రభాకర్ గౌరవెల్లి ప్రాజెక్టును అడ్డం పెట్టుకుని రాజకీయం చేస్తూ రైతులను నమ్మించి మోసం చేసే ప్రయత్నం చేస్తున్నాడని బి ఆర్ ఎస్ రాష్ట్ర నాయకులు,రాష్ట్ర గౌడ సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ బుర్ర శ్రీనివాస్ గౌడ్ ఆరోపించారు. హుస్నాబాద్ లో మంగళవారం ఆయన తన సహచరులతో విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడుతూ మున్సిపల్ ఎన్నికల్లో గౌరవెల్లి ప్రాజెక్టును అడ్డం పెట్టుకొని రాజకీయ దుర్మార్గానికి పాల్పడి రైతులను గ్రామీణ ప్రాంత ప్రజలను మోసం చేసే ప్రయత్నం చేస్తున్నాడని అన్నారు. గౌరవెల్లి ప్రాజెక్టును రాజకీయంగా వాడుకోవడం తప్ప ఎలాంటి అభివృద్ధి చేయలేదని, గత రెండున్నర సంవత్సరాల కాలంలో పొన్నం ప్రభాకర్ సాధించిం న అభివృద్ధి, చేసింది ఏమీ లేదని ఆయన అన్నారు గౌరవెల్లి ప్రాజెక్టును పూర్తిగా గత బిఆర్ఎస్ ప్రభుత్వమే 90 శాతం పనులను పూర్తి చేసిందని ప్రస్తుతం ప్రాజెక్టు కింద కాలవల పనులను భూసేకరణ చేయడానికి కూడా ప్రభుత్వం విఫలమైందని ఆయన ఆరోపించారు రాజకీయాన్ని అడ్డుపెట్టుకొని ఇష్టం వచ్చినట్లు మాట్లాడ డం తప్ప చేతల్లో చేసింది ఏమీ లేదని ఆయన విమర్శించారు హుస్నాబా



ద్ ప్రాంత ప్రజలు ప్రతి విషయాన్ని గమనిస్తున్నారని రైతు భరోసా మున్సిపల్ ఎన్నికలు కాగానే ఇస్తానన్న ప్రభుత్వం మాట తప్పిందని ఇలా అనేక సార్లు రైతులను మోసం చేసుడు తప్ప చేసిందేమీ లేదని ఇప్పటికైనా ఎంపీటీసీ జెడ్పిటిసి ఎన్నికలలో ప్రజలు కాంగ్రెస్ ప్రభుత్వానికి తగినగుణపాఠంచెప్పడం ఖాయమని ఆయన అన్నారు రైతులకు ఇచ్చిన ప్రతి హామీని అమలు చేయాలని లేని పక్షంలో ఆందోళన కార్యక్రమాలు చేపడతామనిప్రభుత్వానికి బుర్ర శ్రీనివాస్గౌడ్ హెచ్చరించారు. ఈ కార్యక్ర మంలో హుస్నాబాద్ నియోజకవర్గ అధికార ప్రతినిధి ఐలేని మల్లికార్జున్రెడ్డి ఇతర బిఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## హస్తం గూటికి చేరిన

# మూడు తండా సర్పంచ్, ఉప సర్పంచ్



నెక్కొండ ప్రజాదర్బార్ ఫిబ్రవరి24నెక్కొండ మండలంలోని మూడుతండా గ్రామ సర్పంచ్ బోడ బాలు నాయక్, ఉప సర్పంచ్ కేలోత్ మమత నరేష్, వార్డ్ మెంబర్లు బోడ మంగమ్మ రవి, బోడ వీరన్న, బోడ పవన్, మూడు రమేష్ తో పాటు వంద మంది బిఆర్ఎస్ కార్యకర్తలు నర్సంపేట శాసనసభ్యులు దొంతి మాధవ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. కాంగ్రెస్ పార్టీలో చేరిన వారికి నర్సంపేట శాసనసభ్యులు దంతి మాధవ రెడ్డి కాంగ్రెస్ పార్టీ కండువాలు కట్టి సాధారణంగా పార్టీలోకి ఆహ్వానించారు. పార్టీలో చేరిన ప్రతి ఒక్కరికి తగిన గుర్తింపు ఉంటుందని అన్నారు. వారితో పాటు టిపిసిసి సభ్యులు సొంటిరెడ్డి రంజిత్ రెడ్డి, మండల మార్కెట్ కమిటీ చైర్మన్ రావుల హరీష్ రెడ్డి, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు బక్కి అశోక్, మండల ప్రధాన కార్యదర్శి కుసుమ చెన్నకేశవులు, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ లవుడియా తిరుమల్, మాదటి శ్రీనివాస్, నర్సంపేట కోర్టు ఏజీపీ బండి శివ కుమార్, రామాలయ కమిటీ చైర్మన్ కొమ్మారెడ్డి సుధాకర్ రెడ్డి, ఉప సర్పంచ్ సింగం శ్రావణి ప్రశాంత్, మండల కోశాధికారి కేవీ సుబ్బారెడ్డి, మైనార్టీ నాయకులు షేక్ షబ్బీర్, కొనిజేటి బిక్షపతి, మాజీ సొసైటీ చైర్మన్ కొమ్మారెడ్డి రవీందర్ రెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ రావుల మహిపాల్ రెడ్డి, యూత్ కాంగ్రెస్ నాయకులు బక్కి నరేష్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు సింగం ప్రశాంత్, ఎండి అన్వర్, చల్ల పాపిరెడ్డి, మహిళా బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షురాలు రామవరపు శిరీష రాము, బంజరపల్లి, వాగ్య నాయక్ తండా సర్పంచులు రమేష్ నాయక్,, బుక్కే బాజు, మెట్టు నాయక్, చల్లా రగొత్తం రెడ్డి, చల్ల కిషన్ రెడ్డి, గరికపాటి క్రిష్ణ రావు, విజయ్, వార్డ్ సభ్యులు రావుల మధుకర్ రెడ్డి, ఎండి అమీర్, యాట వినిత్ తదితరుల కాంగ్రెస్ అభిమానులు ఉన్నారు.

## అక్కన్నపేట మండల సర్పంచ్ ల ఫోరం అధ్యక్షునిగా భూక్య కృష్ణ నాయక్ ఎన్నిక

హుస్నాబాద్ ఫిబ్రవరి 24 ప్రజా దర్బార్హుస్నాబాద్ నియోజకవర్గ పరిధిలోని అక్కన్నపేట మండల సర్పంచ్ల ఫోరం అధ్యక్షునిగా మంగళవారం అక్కన్నపేట మండల కేంద్రంలో భూక్య కృష్ణ నాయక్ మైసమ్మవాగు తండా గ్రామ సర్పంచును ఎన్నుకోవడం జరిగినది. గోవర్ధనగిరి సర్పంచ్ పెండ్యాల రమ ఉపాధ్యక్షురాలుగా ఎన్నుకోవడం జరిగినది. ప్రధాన కార్యదర్శిగా రేగొండ సర్పంచ్ ఓనష్ ని ఎన్నుకున్నారు.ఈ కార్యక్రమంలో అంతక పేట సర్పంచ్ సృజన్ కుమార్, కపూర్ నాయక్ తండ సర్పంచ్ మణమ్మ కనుక నాయక్, కట్కూరు సర్పంచి బాలరాజు,కేశనాయక్ తండా సర్పంచ్ సులోచన దేవన్ నాయక్, రేగొండ సర్పంచ్ ఒనష్, జనగామ సర్పంచ్ ఈశ్వర్, మల్చేరు తండ సర్పంచ్ మహేందర్ నాయక్, పాల్గొన్నారు. అయితే ఈ కార్యక్రమంలోకృష్ణా నాయక్ మాట్లాడుతూ సర్పంచ్ లందరికీ ఆరోగ్యం మరియు జీవిత బీమా సౌకర్యాలని కల్పించే విధంగా



సర్పంచుల సర్పంచ్ల హక్కులకై పోరాడుతానని ఏ సర్పంచ్ కి ఆపద వచ్చినా కష్టం వచ్చినా ముందుంటానని గ్రామాల అభివృద్ధికి ప్రభుత్వం కొట్లాడి నిధులను తెప్పిస్తానని ఆయన తెలిపారు.

## బీపీ బాధితులకు బిగ్ రిలీఫ్.

# ఇక రోజూ మాత్రలు అవసరం లేదు

### ఏడాదికి రెండు ఇంజెక్షన్లు చాలు

కొత్తూరు, ఫిబ్రవరి 24 (ప్రజా దర్బార్): అధిక రక్తపోటు ఇప్పుడు పెద్ద సమస్యగా మారుతోంది. అధిక రక్తపోటు కారణంగా గుండె పోట్లు, బ్రెయిన్ స్ట్రోక్ తో పాటుగా అనేక ప్రాణాంతక సమస్యలు ఎక్కువ అవుతున్నాయి.అధిక రక్త పోటు ఉన్నవారికి చికిత్స.. నిరంతరం మందులు అవసరం. వైద్యుల సూచన మేరకు మందులను క్రమం తప్పకుండా వినియోగించాల్సి ఉంటుంది. అయితే, జీవనశైలిలో కొన్ని మార్పులతోనూ బీపీ నియంత్రణలో ఉంచుకోవచ్చు. కాగా.. ఇప్పుడు మందు మందులు నిరంతరం వాడే వారి కోసం ఏడాదికి రెండు ఇంజెక్షన్లతో బీపీ నియంత్రించే అవకాశం అందుబాటులోకి వచ్చింది.అధిక రక్తపోటు ఉన్నవారికి నిరంతరం బీపీ చెక్ చేసుకోవటం అవసరం. బీపీ స్థాయిలకు గుర్తించి అందుకు అనుగుణంగా వైద్యులు వారికి మందులు సూచిస్తారు. అదే సమయంలో జీవనశైలిలో నూ మార్పులు అవసరం. క్రమం తప్పకుండా వ్యాయామం చేయడం, సమతుల ఆహారం తీసుకోవడం, మరియు ఒత్తిడిని తగ్గించుకోవడం వంటివి బీపీని కంట్రోల్ చేసుకోవడానికి సహక రిస్తుంది.పండ్లు, కూరగాయలు, తృణధాన్యాలు మరియు కొవ్వు తక్కువగా ఉండే ప్రోటీన్లు పుష్క లంగా ఉండే ఆహారాన్ని తీసుకోవాలి. బీపీ తగ్గాలంటే ఉప్పు వాడకం తగ్గించడం కూడా చాలా ముఖ్యం. ఎందుకంటే ఎక్కువ సోడియం వల్ల రక్తపోటు పెరిగే అవకాశం ఉ ంటుంది. అధిక రక్తపోటును కంట్రోల్లో ఉంచుకోవాలంటే ఒత్తిడిని కూడా తగ్గించు కోవాలి. ఒత్తిడిని తగ్గించుకోవడా నికి ధ్యానం, యోగా లేదా లోతైన శ్వాస వ్యాయామాలు చేయాలి. అదే సమయంలో వైద్యులు సూచించిన విధంగా నిరంతరం మందులు క్రమం తప్పకుండా వాడాలి.

లాన్సెట్ తాజా అధ్యయనాల మేరకు రక్తపోటు నియంత్రణకు ఇక రోజూ మాత్రలు



వేసుకోవాల్సిన అవసరం తప్పే అవకాశం కనిపిస్తోంది. రానున్న రోజుల్లో ఏడాదికి రెండు ఇంజెక్షన్లు చేయించుకుంటే చాలు. పూర్తిగా బీపీ నియంత్రణలోకి వస్తుందని తాజా పరిశోధనల్లో గుర్తించారు. ఈ దిశగా శాస్త్రవేత్తల పరిశోధనలు సత్ఫలితాలు ఇస్తున్నాయని ప్రముఖ మెడికల్ జర్నల్ 'లాన్సెట్' వెల్లడించింది.

లాన్సెట్ వెల్లడించిన వివరాల మేరకు అమెరికాకు చెందిన రోష్ అండ్ అల్నైలమ్ ఫార్మాస్యూటికల్స్.. ఆర్ఎన్ఏ టెక్నాలజీతో జిలెబెసిరన్ అనే ఇంజెక్షన్ను అభివృద్ధి చేసింది. ప్రస్తుతం మూడో దశ ట్రయల్స్లో ఉంది. ఇది బీపీకి ప్రధాన కారణమైన, కాలేయం నుంచి ఉత్పత్తి అయ్యే యాంజియోటెన్సినోజెన్ అనే ప్రొటీన్కు అడ్డుకట్ట వేస్తుంది. ఒక ఇంజెక్షన్ చేస్తే 6 నెలల పాటు సమర్థంగా పనిచేసినట్టు పరిశోధనల్లో గుర్తించారు. దీంతో.. త్వరలోనే రెండు ఇంజెక్షన్ల ద్వారా బీపీని నియంత్రణలోకి తీసుకొచ్చే వెసులుబాటు కలగనుంది.

## దళితులపై అగ్రకుల పెత్తందారుల దాడి – హేయ మైనా చర్య..!: సిపిఎం

అలంపూర్ నియోజకవర్గం ఫిబ్రవరి 25 ,ప్రజాదర్బార్ : మండల కేంద్రమైన రాజోలిలో సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో మంగళవారం మహాత్మా గాంధీ సర్కిల్ నందు.. ఇటీవల జరిగిన సంఘటన.. నాగర్ కర్నూలు జిల్లా, కుమ్మెర గ్రామం జాతరలో దళితులపై అగ్రకుల పెత్తందారులు దాడి చేయడం జరిగింది. ఇదిచాలా హేయమైన చర్య అని సిపిఎం పార్టీ పేర్కొంది. దళితులు ఆలయములో కొబ్బరికాయ కొట్టడానికి లోపలికి పోవుచున్నప్పుడు, అక్కడున్న అగ్రకుల పెత్తందారులు వారిని అడ్డుకొని ,మీరు తక్కువ జాతి కులస్తులు అంటూ దూషిస్తూ ..గుడి లోపలికి రానివ్వము అని అన్నారు. దళితులు కాలావేల్ల పడి మేము కొబ్బరికాయ కొడతాము అని అన్నారు. అయినా పెత్తందారులు వినకుండా వారిపై విచక్షణా రహితంగా దాడి చేసి, గాయపరచడం జరిగింది .ఈ దాడిలో రెండు నెలల పసి పాప చనిపోవడం జరిగింది. ఇటువంటి కుల దురహంకార హత్యలు జరగడం ఆటవిక చర్య అని సిపిఎం పార్టీ మండల కార్యదర్శి రేపల్లె విజయ్ కుమార్ ఆరోపించారు. దాడి జరిగి నేటికీ వారం రోజులు అవుతున్న పోలీసులు అగ్రకుల పెత్తందారుల పై కేసు నమోదు చేయ లేదు. పైగా దళితులపైనే అక్రమ కేసులు బనాయించడం జరిగింది. దళితులను విచక్షణారహితంగా కొట్టి గాయపరిచి కాలా వేళ్ళ పడి ప్రాధేయపడిన



కనికరం లేకుండా దాడి చేసి ,రెండు నెలల పసిపాపను హత్య చేసి నటువంటి అగ్రకుల పెత్తందారులను తక్షణమే అరెస్టు చేసి జైలుకు పంపించాలని, చనిపోయిన ఆ పాప తల్లిదండ్రులకు?: 50 లక్షలు ఎక్స్గ్రేషన్ ప్రకటించాలని, ఆ కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలని, మూడు ఎకరాల భూమి ఇవ్వాలని సిపిఎం పార్టీ మండల కార్యదర్శి రేపల్లె విజయ్ కుమార్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. దాడి జరిగిన దళితులకు న్యాయం జరిగేంతవరకు సిపిఎం పార్టీ అండగా ఉంటుందని ఆయన ఈ సందర్భంగా అన్నారు. ఈ కార్యక్రమంలో రైతులు ,ఆటో యూనియన్ నాయకులు, పాల్గొన్నారు.

## రత్నగిరి ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన కంటి వైద్య శిబిరం విజయవంతం

పెద్దకొత్తపల్లి..... కొల్లాపూర్:పెంట్లవెల్లి మండల పరిధిలోని కొండూరు గ్రామంలో రత్నగిరి ఫౌండేషన్ ఆధ్వర్యంలో సివిఆర్ ఈవైఈ హాస్పిటల్ మరియు కెవిఆర్ మెమోరియల్ ట్రస్ట్ వారి సహకారంతో నేడు ఉచిత కంటి వైద్య శిబిరాన్ని ఘనంగా నిర్వహించారు గ్రామ సర్పంచ్,రత్నగిరి ఫౌండేషన్ కన్వీనర్ కేతూరి ధర్మతేజ మరియు మాజీ సర్పంచ్ నల్లపోతుల గోపాల్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించారు ఈ శిబిరానికి ముఖ్య అతిథిగా తెలంగాణ రాష్ట్ర టూరిజం,ఎక్సైజ్ టూరిజం మరియు పురావస్తు శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు సోదరి ముఖ్యఅతిథిగా పుష్పమ్మ హాజరై రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు అనంతరం సీసీస్సార్ ఈవైఈ హాస్పిటల్ డైరెక్టర్ డాక్టర్ ఆల్ఫా అతుల్ పూరాబియా నేతృత్వంలో వచ్చిన వైద్య బృందం గ్రామంలో



దాదాపు 250 మందికి పైగా వచ్చిన బాధితులకు కంటి పరీక్షలు నిర్వహించి, అవసరమైన వారికి ఉచితంగా అద్దాలు మరి యుఐ డ్రాప్స్ పంపిణీ చేశారు ఉదయం 10 గంటలకు ప్రారంభమైన ఈ శిబిరం మధ్యాహ్నం 3.30 గంటల వరకు నిర్వహించారుఈ సందర్భంగా వారు మాట్లాడుతూ,గ్రామాల్లో చాలామంది కంటి సమస్యలతో బాధప డుతున్నారని వారికి అండగా రత్నగిరి ఫౌం డేషన్ నిర్వహిస్తున్న ఈ తరహా ఉచిత శిబిరాలు అభినందనీయమని తెలిపారు శస్త్రచికిత్స అవసరమయ్యే వారికి త్వరలోనే ఉన్నత వైద్యం అందించి వారి జీవితాల్లో వెలుగు నింపేందుకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు,మహిళా సంఘాల ప్రతినిధులు, యువకులు మరియు ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

## పుట్టిన గడ్డ అభివృద్ధికి

# ఎన్ఆర్ఐల భారీ విరాళం..

### - అమెరికా పర్యటనలో ఆనాడు ఎన్ఆర్ఐ లను కలిసిన ఎమ్మెల్యే నాయిని..- కేఎంసీ మౌలిక సదుపాయాల కోసం రూ.10 కోట్లు ప్రకటించిన ప్రవాస భారతీయులు..- క్యాంపు కార్యాలయంలో మీడియ ముఖంగా అభినందించిన ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి

హనుమకొండ ప్రజాదర్బార్ ఫిబ్రవరి 24: స్వదేశం పట్ల మమకారం, పుట్టిన గడ్డకు రుణం తీర్చుకోవాలనే సంకల్పంతో ఎన్ఆర్ఐల బృందం ముందుకు వచ్చింది. హనుమకొండ బాలసముద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మంగళవారం జరిగిన సమావేశంలో వరంగల్ పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి విరాళం అందించిన ఎన్నారై గురించి వెల్లడించారు. శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి గతంలో అమెరికాలో పర్యటించిన క్రమంలో అమెరికాలో స్థిరపడిన ఎన్ఆర్ఐ లను ప్రత్యేకంగా కలసి వరంగల్ వాసులుగా నగరానికి మీవంతు సహకారం అందించాలని కోరారు. ఈ మేరకు డాక్టర్ సుజీత్ కుమార్ నేతృత్వంలోని సుమారు 200 మంది ఎన్ఆర్ఐలు కలిసి కాకతీయ మెడికల్ కాలేజ్ (కేఎంసీ) మౌలిక సదుపాయాల అభివృద్ధికి రూ.10 కోట్ల విరాళం అందజేయనున్నట్లు వెల్లడించారు. ఆధునిక వైద్య పరికరాలు, అదనపు వార్డులు, రోగుల కోసం అవసరమైన సౌకర్యాలు, విద్యార్థులకు శిక్షణ వనరులు వంటి అంశాలపై ఈ నిధులు వినియోగించనున్నట్లు తెలిపారు. వరంగల్ పశ్చిమ నియోజకవర్గ పరిధిలో వేలాది మంది ప్రజలు కేఎంసీ మరియు ఎంజీఎం ఆసుపత్రులపై ఆధారపడుతున్నారు. ముఖ్యంగా పేద, మధ్యతరగతి కుటుంబాలకు ఇవే ప్రధాన వైద్య కేంద్రాలు. ఈ విరాళం ద్వారా అత్యాధునిక సీటీ స్కాన్, ఎంఆర్ఐ వంటి పరికరాల ఏర్పాటు, అత్యవసర వైద్య విభాగాల బలోపేతం, శస్త్రచికిత్స సదుపాయాల విస్తరణకు దోహదం కానుందనీ అన్నారు. ఇటీవలి కాలంలో



నియోజకవర్గంలో రోడ్లు, డ్రైనేజ్, తాగునీటి సదుపాయాలు, విద్యాసంస్థల అభివృద్ధి వంటి కార్యక్రమాలు వేగంగా కొనసాగుతున్నాయని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఆరోగ్య రంగంలోనూ అదే దిశగా పురోగతి సాధించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉ ందని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాయిని మాట్లాడుతూ, "విదేశాల్లో స్థిరపడినా స్వగ్రామ అభివృద్ధి కోసం ఇంత పెద్ద మొత్తాన్ని ప్రకటించడం గర్వకారణం. ఇది కేవలం విరాళం కాదు, వరంగల్ పశ్చిమ ప్రజల ఆరోగ్య భద్రతకు పెట్టుబడి" అని అన్నారు. ఎన్ఆర్ఐల సేవాభావం ఇతరులకు స్ఫూర్తిగా నిలుస్తుందని తెలిపారు.మన వరంగల్ నుంచి విద్యను అభ్యసించే విదేశాల్లో స్థిరపడిన అందరూ వీరిని ఆదర్శంగా తీసుకుని ముందుకు రావాలని పిలుపునిచ్చారు.

**THE COSMOS CO-OP. BANK LTD.**
(Multistate Scheduled Bank)
*Enriching Life!*

రిజిస్టర్డ్ ఆఫీస్: 'కాస్మోస్ టవర్', ప్లాట్ నం. 6, ఐసిఎస్ కాలనీ, యూనివర్సిటీ రోడ్, గణేష్ఖిండ్, శివాజీనగర్, పూణే – 411 007.
ఫోన్: 020-6708 6708

**పబ్లిక్ నోటీసు**

ది కాస్మోస్ కో-ఆప్. బ్యాంక్ లిమిటెడ్ శాఖలలో సేఫ్ డిపాజిట్ లాకర్ను కలిగి ఉన్నారని కింది లాకర్ హోల్డర్లకు ఇందుమూలంగా తెలియజేయబడుతోంది. రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా సర్క్యులర్ మరియు బ్యాంక్ పాలసీ ప్రకారం, మీరు గత 7 సంవత్సరాలుగా లాకర్లను నిర్వహించలేదు లేదా సంబంధిత 3 సంవత్సరాలుగా మీరు లాకర్ అద్దె చెల్లించలేదు.

| సీ.నంబర్. | శాఖ పేరు | లాకర్ హోల్డర్ పేరు | లాకర్ హోల్డర్ చిరునామా |
|---|---|---|---|
| 1. | ఎంజి రోడ్, శాఖ సికింద్రాబాద్ | మిస్టర్ కమతల శ్రీనివాస్<br>శ్రీమతి కమతల సరోజ | హెచ్. నెం. 9-1-69/2/4, కోరమండల్ కాలనీ, హస్మత్పేట్, ఓల్డ్ బోవెన్పల్లి, సికింద్రాబాద్. |
| 2. | ఎంజి రోడ్, శాఖ సికింద్రాబాద్ | మిస్టర్ జిల్లా గోవింద్ శివ కుమార్<br>శ్రీమతి జిల్లా గోవింద్ శైలజ | హెచ్. నెం. 3-6-143/1, హిమాయత్ నగర్, హైదరాబాద్. |
| 3. | ఎంజి రోడ్, శాఖ సికింద్రాబాద్ | మిస్టర్ ఉదయన్ బక్షి | ఎఫ్. నెం. 204, బ్లాక్ ఎ, సుమిత్ర అపార్ట్మెంట్స్, తిరుమల్ఘేరీ, సికింద్రాబాద్. |

లాకర్ నిర్వహణ/అద్దె చెల్లింపు కోసం బ్యాంక్ మీకు ఫోన్/లేఖ/నోటీసు ద్వారా చాలా ఫాలోఅప్ చేపట్టింది, కానీ మీరు లాకర్ అద్దెను నిర్వహించలేదు. అందువల్ల రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా సర్క్యులర్ మరియు బ్యాంక్ పాలసీ ప్రకారం, 12/03/2026న లేదా అంతకు ముందు జరిమానాతో లాకర్ / పి పెండింగ్ అద్దె మొత్తాన్ని ఆపరేట్ చేయాలని మీకు ఇందుమూలంగా తెలియజేయబడింది, లేకపోతే లాకర్ను విచ్ఛిన్నం చేసినందుకు భారత రిజర్వ్ బ్యాంక్ మరియు బ్యాంక్ పాలసీ ప్రకారం చర్యలు తీసుకుంటారు. లాకర్ను పగలగొట్టడం మరియు వార్తాపత్రికలో నోటీసు ప్రచురించడం కోసం అయ్యే ఖర్చులను మీ నుండి తిరిగి పొందే హక్కు బ్యాంకుకు ఉందని దయచేసి గమనించండి.

తేదీ: 25/02/2026
స్థలం: పూణే

అధీకృత అధికారి,
కాస్మోస్ కో-ఆప్. బ్యాంక్ లిమిటెడ్.

## అలంఖానిపేటలో నూతన సంత (అంగడి) ప్రారంభం





నెక్కొండ ప్రజాదర్బార్ ఫిబ్రవరి24 నెక్కొండ మండలంలోని అలంఖానిపేట గ్రామంలో రామాలయగుడి ప్రాంగణం లో అంగడి (సంతను) ప్రారంభించిన గ్రామ సర్పంచ్ రాంపెల్లి నిరోషా శ్రావణ్ కుమార్. ఈ సందర్బంగా సర్పంచ్ మాట్లాడుతూ గ్రామ ప్రజల సౌకర్యార్థం కోసం సంతను ఏర్పాటు చేశామని, ఈ అవకాశాన్ని గ్రామ ప్రజలు ఉపయోగించుకోవాలని అన్నారు. గ్రామ కార్యదర్శి మధు, వార్డు సభ్యులు చీకటి వెంకన్న, ఆకుల ఉప్పలయ్య, కోలా రజిత, మాజీ సర్పంచ్ లు ఎడ్ల కృష్ణయ్య, ఇడంపాక ప్రకాశం, బిసి సెల్ అధ్యక్షులు కోలా నరేష్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు కొమ్ము దయాకర్, యూత్ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ ఇడంపాక అన్వేష్, సీనియర్ నాయకులు ఎడ్ల సురేందర్, గుంటుక కుమార్, చీకటి సాంబయ్య, సముద్రాల అశోక్, తాత సుధాకర్, అంగోతు రాజ్ కుమార్, మేడి బిక్షపతి, వర్తక వ్యాపారు లు, గ్రామ ప్రజలు, గ్రామ పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కుర్తిరావులచెరువు గ్రామంలో చిరుత పులి సంచారం..?- గ్రామస్తులు భయాందోళన



మల్దకల్ ఫిబ్రవరి 24 (ప్రజాదర్బార్ ): జోగులాంబ గద్వాల జిల్లా మల్ద కల్ మండలం కుర్తి రావుల చెరువు గ్రామంలో చిరుత పులి సంచరిస్తు న్నదని గ్రామస్తులు ఆందోళన వ్యక్తం చేశారు. పటేల్ జనార్దన్ రెడ్డి అనే రైతు నిమ్మ, జామ తోట లలో చిరుత పులి సంచరించిన అడుగుజాడలు కనిపించాయని తాము ఉదయం వెళ్లి చూసినట్లు తెలిపారు. గ్రామం సమీపంలోనే వ్యవసాయ పొలాలు ఉండడంతో గ్రామస్తులు పొలంలోకి వెళ్లాలంటే బై ఆందోళనకు గురవుతున్నారు. గత మూడు నాలుగు రోజులుగా మండలంలో ఆయా గ్రామాలలో సంచరిస్తున్నదని గ్రామస్తులు ఆందోళన చెందుతున్నారు. అటవీశాఖ అధికారులు స్పందించి గ్రామంలో పర్యటించి పులిజాడ తెలుసుకొని పులి నుండి ప్రాణాలు కాపాడాలని కోరుతున్నారు.

## వర్షం దాటికి మొక్కజొన్న పంట నష్టం



చంద్రుగొండ ఫిబ్రవరి 24 ప్రజా దర్బార్ చంద్రుగొండ మండలంలోని రావికంపాడు గ్రామంలో నిన్న రాత్రి కురిసిన వర్షం కారణంగా గ్రామంలోని మొక్కజొన్న పంట రైతులకు తీవ్ర నష్టం కలిగించింది. చేతికి వచ్చిన పంట నష్టం వాటిల్లడంతో రైతు దిగులు చెందుతున్నాడు. రైతులు మాట్లాడుతూ సుమారు ఎకరానికి 50వేల రూపాయలు పెట్టుబడి పెట్టాము. లాభాలు గడించకపోయినా కౌలు పెట్టుబడి అయినా వస్తుంది అనుకుంటే ఈ అకాల వర్షం వచ్చి నెత్తిన గుడిబండ లాగా పడింది. మేము ఏమి చేయాలో దిక్కు తోచని స్థితిలో ఉన్నామని మమ్మల్ని ప్రభుత్వం ఆదుకోవాలని వేడుకుంటున్నామని అన్నారు.



# ఇమామ్ నగర్ గ్రామ ప్రజల సమస్యలు పరిష్కరించండి

### - ఎంపీ రఘునందన్ రావుకు వినతిపత్రం
### - జిన్నారం మండల భాజపా అధ్యక్షులు జగన్ రెడ్డి

జిన్నారం, ఫిబ్రవరి 24 (ప్రజాదర్బార్):జిన్నారం మున్సిపాలిటీ పరిధిలోని ఇమామ్ నగర్ గ్రామ ప్రజలు ఎదుర్కొంటున్న ప్రాథమిక సమస్యలను పరిష్కరించాలని కోరుతూ మెదక్ పార్లమెంట్ సభ్యులు రఘునందన్ రావుకి జిన్నారం మండల బీజేపీ అధ్యక్షులు కొత్తకాపు జగన్ రెడ్డి ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు. గ్రామ ప్రజల తరఫున పలువురు నాయకులు ఈ సందర్భంగా ఎంపీని కలిసి తమ సమస్యలను వివరించారు.ఇమామ్ నగర్ గ్రామంలోనే రేషన్ బియ్యం పంపిణీ కేంద్రం, అంగన్వాడి కేంద్రం మరియు వృద్ధాప్య, వికలాంగుల పెన్షన్ పంపిణీ వ్యవస్థ ఏర్పాటు చేయాలని వినతిపత్రంలో కోరారు. ప్రస్తుతం ఈ సేవలు సోలక్‌పల్లి గ్రామంలో కొనసాగుతున్నందున ఇమామ్ నగర్ ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని నాయకులు తెలిపారు. ముఖ్యంగా వృద్ధులు, వికలాంగులు, గర్భిణీ స్త్రీలు మరియు చిన్నపిల్లలతో ఉన్న మహిళలు ప్రతి నెలా సోలక్‌పల్లి వెళ్లాల్సి రావడం వల్ల శారీరకంగా, ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్నారని వివరించారు.గ్రామానికి సరైన రవాణా సౌకర్యాలు కూడా లేకపోవడం వల్ల ప్రజలు గంటల తరబడి ప్రయాణం చేయాల్సి వస్తోందని, కొంతమంది లబ్ధిదారులు ఈ ఇబ్బందుల కారణంగా ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రయోజనాలను పూర్తిగా పొందలేకపోతున్నారని పేర్కొన్నారు. గత ప్రభుత్వాల సమయంలో ఈ సమస్యను పలుమార్లు ప్రస్తావించినప్పటికీ పరిష్కారం కాలేదని, మాటలకే పరిమితమైందని నాయకులు విమర్శించారు.ఇమామ్ నగర్ గ్రామ ప్రజల అవసరాలను



దృష్టిలో పెట్టుకుని గ్రామంలోనే రేషన్ షాప్, అంగన్వాడి కేంద్రం మరియు పెన్షన్ పంపిణీ కేంద్రం ఏర్పాటు చేయడానికి సంబంధిత అధికారులతో మాట్లాడి చర్యలు తీసుకోవాలని ఎంపీని కోరారు. సమస్యలను శ్రద్ధగా విన్న ఎంపీ రఘునందన్ రావు గ్రామ ప్రజల ఇబ్బందులను గుర్తించి సానుకూలంగా స్పందిస్తూ, వీలైనంత త్వరగా పరిష్కారం కోసం కృషి చేస్తామని హామీ ఇచ్చినట్లు నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు నీరుడి బిక్షపతి, వర్ధం శివ గౌడ్, వరుపుల శివశంకర్ రెడ్డి, గాదె పోగుల సద్గురు తదితరులు పాల్గొన్నారు. గ్రామ ప్రజల సమస్యల పరిష్కారానికి ప్రజాప్రతినిధులు ముందుకు రావడం పట్ల స్థానికులు హర్షం వ్యక్తం చేశారు.

## రాజ్యసభకు ఆదివాసీలను ఎంపిక చేయాలి

### - డాక్టర్ సాగబోయిన పాపారావు ఆదివాసి విద్యార్థి సంఘం కార్యనిర్వాహక అధ్యక్షులు

నాచారం, ప్రజాదర్బార్, ఫిబ్రవరి 24: తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి ప్రజా పాలన- ఇందిరమ్మ రాజ్యం కొనసాగిస్తున్న సందర్భంలో త్వరలో జరగబోయే రాజ్యసభ ఎంపికలలో ముఖ్యంగా ఏజెన్సీ నుండి తరతరాలుగా కాంగ్రెస్ పార్టీ వినయ విధేయుడుగా, నమ్ముకున్న సిద్ధాంతం కోసం కోట్లకి కక్కుర్తి పడకుండా ఆనాటి ముఖ్యమంత్రి కెసిఆర్ ఎన్ని ప్రలోభాలు పెట్టిన లొంగకుంట నీతి, నిజాయితీగా ప్రాణం ఉన్నంతకాలం కాంగ్రెస్ పార్టీ జెండానే ఊపిరిగా మోస్తున్న ఆదర్శ నేత సీనియర్ ఆదివాసి మాజీ భద్రాచలం ఎమ్మెల్యే, ప్రస్తుత అటవీ అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ పోదెం వీరయ్య మొదటి ప్రాధాన్యతగా గుర్తించాలని, అలాగే ఆదివాసీ యుద్ధ వీరుడు కొమురం భీం జల్, జంగల్, జమీన్ నినాదాన్ని నిత్యం ప్రజల్లో చైతన్యం రగిలిస్తున్న జంగుబాయి వారసురాలు, ఉద్యమకారిణి ఆసిఫాబాద్ డిసిసి అధ్యక్షురాలు ఆదివాసి ఆడబిడ్డ ఆత్రం సుగుణక్క పేర్లను తెలంగాణ ముఖ్యమంత్రి ఆదివాసుల పక్షపాతి ఎనుముల రేవంత్ రెడ్డి , పీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ , కాంగ్రెస్ పార్టీ అధిష్టానం పరిశీలన చేసి రాజ్యసభకు ఈసారి ఆదివాసులకు అవకాశం కల్పించాలని ఆదివాసీ విద్యార్థి సంఘం (రూఖ) రాష్ట్ర కార్యనిర్వహక అధ్యక్షులు డాక్టర్ సాగబోయిన పాపారావు ప్రభుత్వ పెద్దలకు విజ్ఞప్తి చేశారు. దేశానికి స్వాతంత్రం వచ్చి 79 ఏళ్లు గడుస్తున్న నేటికీ ఆదివాసి తెగల



నుండి పెద్దల సభకు ఆదివాసులను పంపించిన దాఖలా లు లేవు, ఈసారి రాజ్యసభకు ఆదివాసులను పంపించి కాంగ్రెస్ పార్టీ చరిత్ర సృష్టించాలని ఆదివాసి ప్రజలు కోరుతున్నారు. షెడ్యూల్డ్ ఏరియా ఆదివాసి ప్రజలు కాంగ్రెస్ పార్టీనీ గెలిపించు టలో కీలక భూమిక పోషిస్తున్నారు. ఆదివాసి ప్రజల విశ్వసనీయతకు అనుగుణంగా నమ్ముకున్న సిద్ధాంతం కోసం గెలిచినా, ఓడిన కాంగ్రెస్ పార్టీ నాయకులుగా ఆదివాసీ ప్రజలకు ఆదర్శవంతంగా తమ జీవితాలను కొనసాగిస్తున్న పొదెం వీరయ్య, ఆత్రం సుగుణక్కకు రాజ్య సభ సభ్యులుగా అవకాశం కల్పించాలని ఆయన ఒక ప్రకటనలో ప్రభుత్వాన్ని కోరారు.

## సీఎం రేవంత్ రెడ్డిని కలిసిన మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్లు





జగిత్యాల ప్రతినిధి ఫిబ్రవరి 24 (ప్రజా దర్బార్) తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డిని సోమవారం సాయంత్రం మెట్ పల్లి మున్సిపల్ చైర్మన్ మైలారపు లింబాద్రి, వైస్ ఛైర్మన్ ఓంకారి నవీన్ కుమార్ లు మర్యాదపూర్వకంగా కలిశారు. ఇటీవల జరిగిన మున్సిపల్ సాధారణ ఎన్నికల్లో మెట్ పల్లి మున్సిపల్ చైర్మన్ గా మైలారపు లింబాద్రి, వైస్ ఛైర్మన్ గా ఓంకారి నవీన్ కుమార్ గెలుపొందగా మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్, కాంగ్రెస్ పార్టీ కోరుట్ల నియోజకవర్గ ఇంచార్జీ జువ్వాడి నర్సింగరావులతో కలిసి మర్యాదపూర్వకంగా సీఎం రేవంత్ రెడ్డిని కలిశారు. ఈ సందర్భంగా పుష్పగుచ్ఛం అందజేశారు. నూతనంగా మెట్ పల్లి మున్సిపల్ చైర్మన్ మైలారపు లింబాద్రి, వైస్ ఛైర్మన్ ఓంకారి నవీన్ కుమార్లు గెలుపొందిన సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి వారికి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం మెట్ పల్లి మున్సిపల్ ను అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడానికి అవసరమైన ప్రణాళిక అంశాలను సీఎం రేవంత్ రెడ్డితో ఈ సందర్భంగా వారు చర్చించారు. మెట్ పల్లిని ఆదర్శవంతమైన మున్సిపల్ గా తీర్చిదిద్దడానికి ముందుండి పనిచేస్తామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో మెట్ పల్లికి చెందిన పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఫోటోగ్రాఫర్లపై దాడి అమానుషం



మునుగోడు ఫిబ్రవరి 24 (ప్రజా దర్బార్) తిరుమలగిరి మండలం లో శుభకార్యానికి ఫోటోలు తీయడానికి వెళ్లిన ఫోటోగ్రాఫర్ పై మద్యం మత్తులో కొందరు వ్యక్తులు దాడి చేసి కెమెరాలను ధ్వంసం చేయడం అమానుష చర్య అని మునుగోడు మండల ఫోటోగ్రాఫర్ అసోసియేషన్ అధ్యక్షుడు మాధగోని సైదులు గౌడ్ తీవ్రంగా ఖండించారు. దాడి చేసిన వారిపై తక్షణమే కేసు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. మంగళవారం మునుగోడు మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో ఫోటోగ్రాఫర్ల ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా సైదులు గౌడ్ మాట్లాడుతూ సమాజంలో జరిగే శుభ, అశుభ కార్యక్రమాలకు నిత్యం సేవలు అందిస్తూ వృత్తిపరంగా నిబద్ధతతో పనిచేస్తున్న ఫోటోగ్రాఫర్లపై దాడులు జరగడం ఆందోళనకరమని అన్నారు. దాడి చేసిన వ్యక్తులను వెంటనే అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని, లేనిపక్షంలో ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఫోటోగ్రాఫర్ల భద్రతకు పోలీసులు తగులు చర్యలు తీసుకోవాలని కోరారు. అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి కాటం వెంకన్న, ఉపాధ్యక్షుడు నిమ్మల నాగార్జున, కోశాధికారి నూకల లింగస్వామి, కుటుంబ భరోసా ఇన్చార్జి సద్దల శ్రీశైలం, కమిటీ సభ్యులు పాంపాటి విజయ్ కుమార్, తవిటి సురేష్, పున్న శంకర్, రావుల స్వామి, సిరగమల రమేష్, తదితరులు పాల్గొన్నారు.

## రైతు భరోసా రాక అన్నదాతలు ఆకలి కేకలు



నారాయణపేట జిల్లా మద్దూర్ మండల్ ఫిబ్రవరి 24 ( ప్రజా దర్బార్)మద్దూరు: మండల వ్యవసాయ అ ధికారి కార్యాలయం ముందు తెలంగాణ రైతు సంఘం ఆధ్వర్యంలో రైతులకు రబీ రైతు భరోసా నిధులు విడుదలలో జాప్యాన్ని నిరసిస్తు మంగళవారం రోజు ప్లే కార్డ్స్ పట్టుకొని నిరసన తెలిపారు .తెలంగాణ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు అశోక్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం రబి రైతు భరోసా పెట్టుబడి సాయం సాగుకాలం గడుస్తున్న సాయం అందకపోతే రైతు ఎలా బతకాలి అన్నదాత ఆకలి కేకలు వినబడడం లేదా రాష్ట్ర ప్రభుత్వం రైతులకు ఇచ్చినటువంటి హామీలు అమలు చేయడంలో చాలా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తా ఉంది తక్షణమే రబీ రైతు భరోసా నిధులు వెంటనే విడుదల చేయాలని మాట్లాడడం జరిగింది కార్యక్రమంలో భరత్, హన్మంతు రైతులూ పాల్గొన్నారు.

## తొలి ఏఐ సిటీని నిర్మించనున్న భారత్-1 ఏఐ

Bharat 1.ai
Humanity Centric AI City

హైదరాబాద్, ఫిబ్రవరి 24 (ప్రజా దర్బార్) : ఇండియా ఏఐ ఇంపాక్ట్ సమ్మిట్ వేదికగా భారత్-1 ఏఐ బెంగళూరులో మానవతా దృష్టితో ప్రపంచంలోనే తొలి ఏఐ సిటీ నిర్మించనున్నట్లు భారత్-1 ఏఐ సహ వ్యవస్థాపకుడు, సీఈఓ ఉమాకాంత్ సోని మంగళవారం నగరంలో విడుదల చేసిన ఒక ప్రకటనలో పేర్కొన్నారు. అకెల్ వ్యవస్థాపక భాగస్వామి ప్రశాంత్ ప్రకాశ్ తో కలసి అయన మాట్లాడుతూ ప్రయోగశాలల దశ నుంచి వాస్తవ ప్రపంచ అమలులోకి ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ అడుగుపెడుతున్న నేపథ్యంలో భద్రత, విశ్వసనీయత, మానవ విలువలతో అనుసంధానం కీలక అంశాలుగా మారాయని అన్నారు. ఎయిరావత్ రీసెర్చ్ ఫౌండేషన్(ఐఐటీ కాన్పూర్), ఎస్పార్క్-ఐఐఎస్సీ, వాధ్వాని స్కూల్ ఆఫ్ ఏఐ అండ్ ఇంటెలిజెంట్ సిస్టమ్స్, బిట్స్ పిలానీ, ఐస్పిర్ట్ ఫౌండేషన్, ఐఐటీ రోపర్ లాంటి ప్రముఖ భారతీయ సంస్థలు ప్రారంభ పరిశోధన భాగస్వాములుగా చేరుతున్నాయని తెలిపారు. ఇది సేఫ్ యూనివర్సల్ బేసిక్ ఇంటెలిజెన్స్ పురోగతికి 'మూన్ షాట్ ఫర్ హ్యూమానిటీ'కి వేదిక అన్నారు.

## భూమి పూజలో దోమ సర్పంచ్ మాలి శివకుమార్ రెడ్డి



దోమ,ప్రజా దర్బార్, (ఫిబ్రవరి 24)దోమ మండల కేంద్రంలో పలు నిర్మాణాలకు దోమ సర్పంచ్ మాలి శివకుమార్ రెడ్డి శంకుస్థాపన కార్యక్రమం నిర్వహించారు. పరిగి ఎమ్మెల్యే టి.రాం మోహన్ రెడ్డి సహకారంతో 10 లక్షల రూపాయల మహిళా డ్రాక్రా వర్కు షెడ్, 10 లక్షల రూపాయల నిధులతో గ్రామ మహిళా పొదుపు ఖాతా సంఘ భవన నిర్మాణాలకు స్థానిక కాంగ్రెస్ నాయకులతో కలిసి భూమి పూజ చేశారు.అనంతరం గ్రామ సర్పంచ్ శివకుమార్ రెడ్డి ఆధ్వర్యంలో డాక్టర్ వివేక్ మహబూబ్ నగర్ వారు గ్రామ పంచాయతీ ఆవరణలో ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరానికి రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు.అనంతరం సర్పంచ్ మాట్లాడుతూ ఉచిత వైద్య శిబిరాన్ని గ్రామస్థులు సద్వినియోగం చేసుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ దప్పు జంగయ్య, జాకటివెంకటయ్య,డాక్టర్ బాలయ్య, వార్డు మెంబర్లు,బోయిని బిచ్చయ్య,ఈజీఎస్ సిబ్బంది, కాంగ్రెస్ నాయకులు, గ్రామస్థులు, మహిళా సంఘ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రతిభకు పేదరికం అడ్డుకాదు

### బుసని అలవేలు అయినాపూర్

దోమ, ప్రజా దర్బార్, (ఫిబ్రవరి 24)దోమ మండల పరిధిలోని అయినాపూర్ గ్రామానికి చెందిన బుసని అలవేలు వరుసగా ఆరు ప్రభుత్వ ఉద్యోగాలు సాధించి ప్రతిభకు పేదరికం అడ్డుకాదని నిరూపించింది. జిల్లా పరిషత్ పాఠశాల అయినాపూర్లో పదవతరగతిలో మెరిట్ మార్కులు సంపాదించి అప్పటి పాలనాధికారి దానకిషోర్ సాయంతో నారాయణ కళాశాలలో ఉచిత అడ్మిషన్ పొంది యంసెట్ లో మంచి మార్కులు పొంది జేఎన్టియు లో బిటెక్ కంప్లీట్ చేసింది. అనంతరం అలవేలు ఐడిబిఐ పిఓ, క్లర్క్ గా 2019లో, డిసిసిబి అసిస్టెంట్ మేనేజర్ గా 2019లో,ఫుడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా గ్రేడ్ 3గా 2021లో, కర్ణాటక గ్రామీణ బ్యాంక్ మేనేజర్ గా 2022లో, తెలంగాణ గ్రామీణ బ్యాంక్ మేనేజర్ గా 2026లో ఉద్యోగాలు పొంది అయినాపూర్ గ్రామానికి వన్నె తెచ్చిన తరుణంలో గ్రామస్తులు సంతోషం వ్యక్తం చేశారు.

# ఇంటర్ పరీక్షలకు పకడ్బందీ ఏర్పాట్లు

**- 16 కేంద్రాల్లో పరీక్షలు- హాజరుకానున్న 8,106 మంది ఫస్ట్, సెకండియర్ విద్యార్థులు- సెల్ ఫోన్లు, ఎలక్ట్రానిక్ వస్తువులు నిషేధం:గరిమ అగ్రవాల్, ఇంచార్జి కలెక్టర్**

రాజన్న సిరిసిల్ల, ఫిబ్రవరి 23:ఈ నెల 25 వ తేదీ నుంచి వచ్చే నెల 16వ తేదీ వరకు ఇంటర్మీడియట్ పరీక్షలకు అధికారులు ఏర్పాట్లు పకడ్బందీగా చేశారు. జిల్లాలోని 16 పరీక్షా కేంద్రాల్లో సర్వం సిద్ధం చేశారు. పరీక్ష సమయానికంటే విద్యార్థులు గంట ముందే చేరుకోవాలి. సెల్ ఫోన్లు, ఎలక్ట్రానిక్ వస్తువులు నిషేధం. ఈ ఏడాది పరీక్ష కేంద్రాల్లోకి నిమిషం ఆలస్యమైన అనుమతించకపోవడం నిబంధనను ప్రభుత్వం ఎత్తివేసింది. నిర్ణీత సమయం 09.00 గంటల తరువాత ఐదు నిముషాల లోపు చేరుకోవాలి. జిల్లాలోని ప్రభుత్వ, ప్రైవేటు కళాశాలలకు చెందిన ఇంటర్ ఫస్ట్ ఇయర్ విద్యార్థులు 4046, సెకండ్ ఇయర్ విద్యార్థులు 4060 పరీక్షకు హాజరు కానున్నారు. ఇంటర్మీడియట్ పరీక్షలు ఈ నెల 25వ తేదీ నుంచి వచ్చే నెల (మార్చి 16వ తేదీ) దాకా నిర్వహించనున్నారు. పరీక్షలు ఉదయం 9 గంటలకు మొదలై మధ్యాహ్నం 12 గంటల వరకు చేపట్టనున్నారు. జిల్లాలో మొత్తం 16 పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేశారు. గవర్నమెంట్ జూనియర్ కాలేజీ బాయ్స్ సిరిసిల్ల, గవర్నమెంట్ జూనియర్ కాలేజీ గర్ల్స్ సిరిసిల్ల, సహస్ర జూనియర్ కాలేజీ సిరిసిల్ల, సాయిశ్రీ జూనియర్ కాలేజీ సిరిసిల్ల, టీజీఎస్ డబ్ల్యూఆర్జేసీ బద్దెనపల్లి, గవర్నమెంట్ జూనియర్ కాలేజీ బాయ్స్ వేములవాడ, వివేకానంద జూనియర్ కాలేజీ వేములవాడ, సుమిత్ర శ్రీ ఒకేషనల్ జూనియర్ కాలేజీ వేములవాడ, గవర్నమెంట్ జూనియర్ కాలేజీ కోనరావుపేట, గవర్నమెంట్ జూనియర్ కాలేజీ ఇల్లంతకుంట, గవర్నమెంట్ జూనియర్ కాలేజీ చందుర్తి, గవర్నమెంట్ జూనియర్ కాలేజీ రుద్రంగి, గవర్నమెంట్ జూనియర్ కాలేజీ గంభీరావుపేట, గవర్నమెంట్ జూనియర్ కాలేజీ ముస్తాబాద్, గవర్నమెంట్ జూనియర్ కాలేజీ ఎల్లారెడ్డిపేట్, రాచర్ల జూనియర్ కాలేజీ గొల్లపల్లిలో పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేశారు. అన్ని పరీక్ష కేంద్రాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేశారు. వాటిని రాష్ట్ర ఇంటర్మీడియట్ బోర్డు కమాండ్



కంట్రోల్ సెంటర్ కు అనుసంధానం చేశారు. మూడు సెట్ల ప్రశ్నాపత్రాలు పోలీస్ స్టేషన్లకు చేర వేశారు. కంట్రోల్ రూమ్ నెంబర్ 8333916289 అందుబాటులో ఉంటుంది. ఇంటర్ పరీక్ష కేంద్రాల వద్ద 100 మీటర్ల వరకు 144 సెక్షన్ అమలు చేయనున్నారు. అలాగే పరీక్ష కేంద్రాల సమీపంలో ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు జిరాక్స్ దుకాణాలు మూసివేయాలని, పరీక్షా కేంద్రాల్లోకి సెల్ ఫోన్లు, ఎలక్ట్రానిక్ వస్తువులు తీసుకురావద్దని అధికారులు సూచించారు. హాల్ టికెట్లు ౹+దీ×జు వెబ్ సైట్ నుంచి డౌన్ లోడ్ చేసుకోవాలి. విద్యార్థులు తప్పనిసరిగా హాల్ టికెట్లు వెంట తీసుకురావాలని తెలిపారు. పరీక్షల పర్యవేక్షణకు వివిధ శాఖల అధికారులతో బృందాలు ఏర్పాటు చేశారు. ఫ్లయింగ్ స్క్వాడ్, సిట్టింగ్ స్క్వాడ్ బృందాలను నియమించారు. 350 నుంచి400 మంది ఇన్విజిలెటర్లను నియమించారు. పరీక్షలు రాసే విద్యార్థులు కేంద్రాలకు గంట ముందే అనుమతిస్తారు. అన్ని పరీక్ష కేంద్రాల్లో ఏర్పాట్లు పూర్తి చేశాం. విద్యార్థులు ఒత్తిడిలోనుకాకుండా ప్రశాంతంగా పరీక్షలు రాయాలి.

# పరీక్షల కాలం షురూ..
# నేటి నుంచి ఇంటర్ పరీక్షలు

**- మార్చి 13 నుంచి పదవతరగతి పరీక్షలు- పుస్తకాలతో కుస్తీ పడుతున్న విద్యార్థులు.- కేంద్రాల వద్ద పరీక్ష 144 సెక్షన్ అమలు-ఏర్పాటు చేసిన విద్యా శాఖ అధికారులు.**

కొత్తూరు, ఫిబ్రవరి 24(ప్రజా దర్బార్): పరీక్షల సమయం వచ్చేసింది.... విద్యార్థులకె కాదు... చదువు చెప్పిన ఉపాధ్యాయులకు కూడా ఒత్తిడి ఎదురుకానుంది... ఎలాగైనా తమ పిల్లలు అందరికంటే మెరుగైన ఫలితాలు సాధించాలని ఇటు విద్యాసంస్థల యాజమాన్యాలు, అటు అధ్యాపకులు మాత్రమే కాదు తల్లిదండ్రులు కూడా ఆశిస్తుంటారు. చదువుల విషయంలో ఇంట్లో తల్లిదండ్రుల నుంచి కాలేజీలు అధ్యాపకుల నుంచి ఒత్తిడి పెరుగుతూ ఉండడంతో విద్యార్థులు మానసికంగా, శారీరకంగా ఒత్తిడికి లోనవుతుంటారు. ఒకవైపు ఆందోళన మరోవైపు అనారోగ్యం పదవ, ఇంటర్మీడియట్ పరీక్షలు నిర్వహించేందుకు అధికారులు ఏర్పాటు చేస్తున్నారు. నేటినుంచి ఏప్రిల్ 16 వరకు పరీక్షల సీజన్ కొనసాగుతుంది. ఇంటర్మీడియట్ పరీక్షలు నేటి నుంచి మార్చి 18 వరకు జరగనున్నాయి. ఉదయం 9 గం ల నుంచి మధ్యాహ్నం 12 గం ల వరకు జరుగుతాయి. పదవతరగతి పరీక్షలు మార్చి 14 నుంచి ఏప్రిల్ 16 వరకు జరగనున్నాయి. విద్యార్థులు ఎండలు ఆడటం ద్వారా వడదెబ్బకు గురవుతుంటారు. కీలకమైన పరీక్షల సమయంలో పిల్లలు అస్వస్థతకు గురవుతుండడం అనారోగ్యం కారణంగా చదవలేక పోవడం చదివిన అంశాలు గుర్తుండకపోవడం వంటివి జరుగుతుంటాయి. పరీక్షలు ఫెయిల్ అయితే తల్లిదండ్రులతో పాటు బంధువులు ఇరుగుపొరుగువారు చులకనగా చూస్తారని భయంతో విద్యార్థులు ఒత్తిళ్లకు లోనవుతుంటారు. పదవ తరగతితో పాటు ఇంటర్ ఫలితాలు జిల్లాలో ఉత్తమంగా నిలపాలని అధికారులు ప్రత్యేక కార్యాచరణతో ముందుకెళుతున్నారు. ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలలో మెరుగైన ఫలితాల కోసం ప్రత్యేక తరగతులు నిర్వహించారు. విద్యార్థులకు అల్పాహారం అందిస్తూ చదువులో వెనుకబడిన వారికి ప్రత్యేక విద్యా దీపికలను అందించారు. పరీక్షల సమయంలో తేలికగా జీర్ణమయ్యే ఆహారం తీసుకోవాలి. తాజా ఆహారం, కూరగాయలు, ఆకుకూరలు, మజ్జిగ వంటివి ఎక్కువగా తీసుకోవాలి. మసాలాలు, వేపుళ్లకు దూరంగా ఉండాలి. డిహైడ్రేషన్ కు గురికాకుండా ఎక్కువగా నీళ్లు తాగాలి, సరిపడా నిద్రపోవాలి. పాఠ్యాంశాలను అర్థం చేసుకుంటూ విశ్లేషణాత్మకంగా చదవాలి. టీవీ, సెల్ ఫోన్ లకు దూరంగా ఉంటూ సందేహాలను నివృత్తి చేసుకోవాలి. రెసిడెన్షియల్ హాస్టల్లో ఉన్న పిల్లలు పరిస్థితి ఒకలా ఉంటే ఇంటి నుంచి స్కూలు కాలేజీకి వెళ్తున్న డే స్కాలర్ విద్యార్థుల పరిస్థితి మరోలా ఉంది. చాలామంది పిల్లల ఆరోగ్యాన్ని పట్టించుకోవడం లేదు. ఉద్యోగం, వ్యాపారం ఇతర పనుల్లో



తండ్రి బిజీగా ఉంటే ఇంట్లో ఉన్న తల్లులు టీవీలు సెల్ఫోన్లకు అతుక్కుపోయి కూర్చుంటున్నారు. మరి కొంతమంది అయితే ఏకంగా ఇంట్లో పిల్లల సమక్షంలోనే సర్వత్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.వెళకి నిద్రపోతున్నారా..? ఏమి చేస్తున్నారా? ఏం తింటున్నారు? ఏం చూస్తున్నారు? ఏం ఆలోచిస్తున్నారు? కూడా పట్టించుకోవడం లేదు. తల్లిదండ్రుల ప్రవర్తన కూడా పరోక్షంగా విద్యార్థుల ఏకాగ్రతపై దెబ్బతీస్తుంది. పరీక్షల నిర్వహణ సమయంలో 144 సెక్షన్ అమల్లో ఉంటుంది. పరీక్ష కేంద్రాల పరిసర ప్రాంతాలలో జిరాక్స్ సెంటర్లు మూసివేయించనున్నారు. ఫ్లయింగ్ స్కాడ్, సెట్టింగ్ స్కాడ్,పరీక్ష కేంద్రాలలో ఆకస్మికంగా సందర్శిస్తూ పరీక్షల నిర్వహణ సక్రమంగా నిర్వహించేలా చర్యలు తీసుకోనున్నారు. పరీక్షా కేంద్రాలలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేశారు. ప్రశ్నాపత్రాల కవరు సీలు తీయడం జవాబు పత్రాలను కవర్లో ఉంచి సీలు వేయటం సీసీ కెమెరాలు పర్యవేక్షణలో జరుగుతుంది. పరీక్షా కేంద్రాల్లోకి ఎవరికి కూడా మొబైల్ ఫోన్లను అనుమతి లేదు. ఇంటర్మీడియట్, పదవ తరగతి వార్షిక పరీక్షలకు అన్ని రకాల ఏర్పాట్లను అధికారులు పూర్తి చేశారు. సమయంలో విద్యార్థులు ఎలాంటి ఒత్తిడి లకు గురికావద్దు. విద్యార్థులు ప్రశాంతంగా పరీక్షలు రాయాలి. వార్షిక పరీక్షలు సంబంధిత అధికారులు కేటాయించిన విధులను అత్యంత జాగ్రత్తతో అప్రమత్తంగా నిర్వహించేందుకు సన్నాహాలు చేశారు. ప్రశ్నపత్రాల తరలింపులో అత్యంత భద్రతతో పాటు చీఫ్ సూపరిండెంట్, సిట్టింగ్ స్కాడ్,డిపార్ట్మెంట్ అధికారులు ఎలాంటి తప్పిదాలకు తావులే ఇవ్వకుండా జాగ్రత్తలు చేపట్టారు. పరీక్షలలో హాజరైన విద్యార్థులు ఉత్తమ ర్యాంకులు సాదించాలని కోరుకుందాం.

# గిరిజనుల ఆరాధ్య దైవం సంత్ సేవాలాల్ మహారాజ్ విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవం

**- మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్ రెడ్డి కి ఆహ్వానం- కాంగ్రెస్ సీనియర్ నాయకుడు కాశీనాథ్ రెడ్డి కి ఆహ్వానం- మాజీ ఎమ్మెల్సీ బంజారా జాతీయ నాయకుడు రాములు నాయక్ కు ఆహ్వానం -ఆహ్వాన పత్రికలు అందించిన కాంగ్రెస్ నాయకుడు, కమిటీ సభ్యుడు మంగులాల్ నాయక్, రఘు నాయక్ తదితరులు**







రంగారెడ్డి 24 ఫిబ్రవరి (ప్రజాదర్బార్):– హిందూ ధర్మం యొక్క గొప్ప తనాన్ని గిరిజనులతో పాటు ప్రపంచానికి తెలియచేసి, అహింసా సిద్ధాంతానికి పునాది వేసి ఆచరించి, తన బోధనల ద్వారా గిరిజన జాతిని సన్మార్గంలో నడిపి, గిరిజనులు అత్యంత భక్తి భావంతో, సేవా భావంతో కొలిచే గిరిజనుల ఆరాధ్య దైవం శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ విగ్రహ ప్రతిష్టాపన మరియు పరివార దేవతల విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమం ఈనెల 28వ తేదీన షాద్ నగర్ పట్టణంలోని టీచర్స్ కాలనీలో ఘనంగా నిర్వహించనున్నట్లు కమిటీ వర్గాలు తెలిపాయి. శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ దగ్గర ప్రతిష్టాపనకు సంబంధించిన ఆహ్వాన కరపత్రాలను లంబాడి హక్కుల పోరాట సమితి నాయకుడు, ఆలయ కమిటీ సభ్యుడు మంగూలాల్ నాయక్, కాంగ్రెస్ నాయకుడు రఘునాయక్, నెహ్రూ నాయక్, బాలు నాయక్, నారాయణ నాయక్, రాజు నాయక్ లు మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాపరెడ్డికి, కాంగ్రెస్ సీనియర్ నాయకుడు తాండ్ర కాశీనాథ్ రెడ్డికి, మాజీ ఎమ్మెల్సీ, బంజారా సంఘం జాతీయ నాయకుడు రాములు నాయక్ కు అందజేసి కార్యక్రమానికి హాజరయ్యి సంత్ సేవాలాల్ మహారాజ్ సేవలో తరించాలని కోరారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సేవాలాల్ మహారాజ్ ఉత్సవాలను పురస్కరించుకుని పెద్ద ఎత్తున కార్యక్రమాలు చేపడుతున్నట్లు, శ్రీ భోజ్ మహారాజ్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాలు నిర్వహించబడతాయని వెల్లడించారు. ప్రతి ఒక్కరూ హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈనెల 26వ తేదీ గురువారం ఉదయం 8 గంటలకు గణపతి వాస్తు పూజతో కార్యక్రమాలు మొదలయ్యి, అనంతరం యాగశాల ప్రవేశం, పుణ్యాహవాచనం, మండపారాధనలు,అగ్ని ప్రతిష్ట,గణపతి పంచనూక్త హోమాలు,జలాధివాసము,హారతి, తీర్థ ప్రసాద కార్యక్రమాలు కొనసాగుతాయని రాత్రి 9 గంటలకు హరినామ సంకీర్తన కార్యక్రమం ఉంటుందని, మరుసటి రోజు 27వ తేదీ శుక్రవారం ఉదయం 8 గంటలకు ప్రాతఃకాల పూజలు, మూల మంత్ర హోమాలు, చండీ సప్తపది హోమం, ధ్యానాధివాసం, పుష్పాదివాసం, శయ్యాదివాసం, హారతి, రాత్రి 9 గంటలకు హరినామ సంకీర్తన, చివరి రోజైన 28వ తేదీన ఉదయం 8 గంటలకు ప్రాతః కాల పూజలతో ప్రారంభమై మహాస్నపనము ఉదయం 10 :05 కు పునర్వసు నక్షత్రయుక్త మేష లగ్నంలో యంత్ర ప్రతిష్ట, విగ్రహ ప్రతిష్ట, ప్రాణ ప్రతిష్ట, హోమాలు, అష్టదిగ్బలి, పూర్ణకుంభ నివేదన, పూర్ణాహుతి, హారతి, వేద ఆశీర్వచనము, తీర్థ ప్రసాద వితరణ మొదలైన కార్యక్రమాలు జరగనున్నాయి కావున భక్తులు పెద్ద ఎత్తున హాజరై ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని, శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ ఆశీర్వాదం పొందాలని దేవాలయ కమిటీ నిర్వాహకులు కోరారు.

# పట్టణ ప్రజలకు పాపి శెట్టి రాము ఐదోవాడు ప్రజలకు పట్టణ ప్రజలకు కృతజ్ఞతలు తెలిపిన ప్రజా బంధు

ఆమనగల్ ప్రతినిధి 24 ఫిబ్రవరి ప్రజా దర్బార్.ఇటీవల మున్సిపల్ ఎన్నికల్లో నాయందు ప్రేమ ఉంచి ఎనిమిది కౌన్సిలర్ను గెలిపించినందుకు ఆమనగల్లు పట్టణ ప్రజలకు టిఆర్ఎస్ పార్టీ నాయకులకు కార్యకర్తలకు శ్రేయోభిలాషులకు కృతజ్ఞతలు తెలిపారు కార్యక్రమంలో పార్టీలకు అతీతంగా గత 20 సంవత్సరాల నుంచి తనదైన శైలిలో స్వచ్ఛంద సేవా కార్యక్రమాలకు ఎలాంటి అపేక్ష లేకుండా సేవ చేసినటువంటి నాయకునికి విలువ విజయకేతన్ ఎగురవేసిన అటువంటి టిఆర్ఎస్ నాయకులకు కెసిఆర్ తలపెట్టినటువంటి సంక్షేమాలకుఅనుకూలంగాఆడపడుచులకు కళ్యాణ లక్ష్మి మరియు షాదీ మరియు రైతులకు రైతుబంధువు రైతు భరోసా నీటిని అందించడం స్వచ్ఛమైనటువంటి భద్రత మిషన్ ద్వారా నీళ్లు సప్లై చేయడం అనేక కార్యక్రమాలు చేసిన నేపథ్యంలో టీఎస్ టిఆర్ఎస్ ప్రభుత్వానికి జైకొట్టినటువంటి ప్రజలకుకృతజ్ఞతలుతెలియజేస్తున్నానని ఆ మనగల్ పట్టణంలో ఉన్నటువంటి సమస్యను పరిష్కరించడానికి కృత నిశ్చయంతో ఉన్నటువంటి మా కౌన్సిలర్లు రాజకీయ నాయకులకు ఒత్తిడికి లోను కాకుండా కాకుండా నా టిఆర్ఎస్ నాయకులు అండదండలతో సమస్యలు పరిష్కరించడానికి కృషి చేస్తామని బిజెపి కాంగ్రెస్ పార్టీ అభివృద్ధికి చేయూతనిచ్చే ఇంతవరకు అభివృద్ధి పనులు చేయించేంతవరకు వారి నుండి పనులు చేయించడానికి కృనిశ్చయంతో వారు తెలియజేశారు నిశ్చయంతో ఉంటానని తెలియజేశారు పెండింగ్ లో ఉన్నటువంటి చిరు వ్యాపరస్తులకు షాపింగ్ కాంప్లెక్స్ కాలేజీ పనులు పూర్తి చేయించడానికిరాజకీయచేస్తున్నటువంటి బిజెపి వారి కార్యకర్తలతో కేసులు వేయించి కాలయాపన చేస్తున్నదని అటువంటి బీద విద్యార్థుల



భవిష్యత్తు కొరకు చిత్తశుద్ధి ఉంటే కాలేజీ నిర్మించాలని వచ్చే జూన్ నాటికి వివిధ విద్యార్థులు కాలేజీలో విద్యా నభ్యసించడానికి కాంగ్రెస్ ప్రభుత్వం బిజెపి నాయకులు తగు చర్య తీసుకుని పనులు చేయాలని వారికి హాల్టిమేట్ ఇస్తున్నారు మాటల వరకే కాకుండా చేతల వరకు కూడా ఆ నాయకులు పనులు చేయాలని వారు డిమాండ్ చేస్తున్నారు పట్టణాన్ని సుర సముద్రంలో ఆగిపోయినటువంటి మినీ పార్క్ ను పని పూర్తి చేయించి ప్రజలకు సాయంత్రం వాకింగ్కు ఆరోగ్యాన్ని పరిరక్షించడానికి బిజెపి కాంగ్రెస్ నాయకులు చిత్తశుద్ధితో పూర్తి చేయాలని వారు డిమాండ్ చేశారు రాజకీయం పదవుల కొరకే కాకుండా అభివృద్ధి కొరకు పాటుపడాలని పదవులు శాశ్వతం కాదని పదవుల కొరకే రాజకీయం చేయరాదని బిజెపి కాంగ్రెస్ నాయకులకు చిత్తశుద్ధి ఉంటే పనులు పూర్తి చేసి చూపించాలని టిఆర్ఎస్ నాయకులు అల్టిమేట్ ఇచ్చారు

# మీ ఆలోచనే మీకు పెట్టుబడి – గీతంలో వజ్ర ఆటోమేషన్ పూర్వ

సీఈవో పటాన్, ఫిబ్రవరి 24, (ప్రజాదర్బార్): ఒక మంచి ఆవిష్కరణ లేదా ఆలోచననే నేడు పెట్టుబడిగా, లేదా మేధో మూలధనంగా పరిగణిస్తున్నారని వజ్ర ఆటోమేషన్ పూర్వ కార్యనిర్వహణాధికారి (సీఈవో) జె. శ్రీనివాసరావు చెప్పారు. గీతం స్కూల్ ఆఫ్ కోర్ ఇంజనీరింగ్ లోని ఈఈసీఈ విభాగం ఆధ్వర్యంలో 'ఎలక్ట్రానిక్స్ ప్యాకేజింగ్ లో అధునాతన ధోరణులు' అనే అంశంపై ఆయన మంగళవారం విద్యార్థులతో ముఖాముఖి నిర్వహించారు. వర్ధమాన ఇంజనీర్లను ఆలోచింపజేసే, అంతర్దృష్టితో కూడిన ప్రసంగంతో ఆకట్టుకున్నారు. ఆరెంజ్ ఎకానమీ అనే భావనను వివరిస్తూ, దీనిని సృజనాత్మకత, ఆలోచనలు ఆర్థిక విలువను ఉత్పత్తి చేసే ఒక పర్యావరణ వ్యవస్థగా శ్రీనివాసరావు అభివర్ణించారు. వయస్సు, అనుభవంపై ఆవిష్కరణ ఆధారపడి ఉండదని, ఆలోచనలను ఫలితాలుగా మార్చగల సామర్థ్యంపై ఆధారపడి ఉంటుందన్నారు. ఆశాజనకమైన ఆలోచనలకు నిధులు సమకూర్చడానికి నేడు పెట్టుబడిదారులు సిద్ధంగా ఉన్నారని, విద్యార్థులు ఆయా సాధనాలను సమర్థవంతంగా ఉపయోగించుకోవాలని, వారి భావనలను మెరుగుపరచడానికి అర్థవంతంగా సంభాషించాలని సూచించారు. దాదాపు సగం కంటే ఎక్కువ స్టార్టప్ లు విద్యా ప్రాంగణాల నుంచే ఉద్భవిస్తున్నాయని శ్రీనివాసరావు వెల్లడించారు. విద్యార్థి క్లబ్ లను ఏర్పాటు చేయడం, సహచరులతో సహకరించడం, జట్టు కృషిని స్వీకరించడం మంచిదన్నారు. నేటి ప్రపంచంలో ఒక దశాబ్దం కూడా చాలా ఎక్కువన్నారు. పరిశ్రమ అవసరాలకు అనుగుణంగా రాణించడం కోసం ఎన్పీటెల్వంటి వేదికలను ఉపయోగించుకోవాలని ఆయన విద్యార్థులను ప్రోత్సహించారు. మానవ మెదడుకు పరిమితి ఉందంటూ, ఇది తరచుగా సృజనాత్మకత ఆలోచనను పరిమితం చేస్తుందని శ్రీనివాసరావు వ్యాఖ్యానించారు. పలు వీడియో క్లిప్ లు, మన చుట్టూ నిత్యం జరిగే ఉదాహణలతో కూడిన ఫోటోలను చూపుతూ, విద్యార్థులు స్వతంత్రంగా



ఆలోచించాలని, వారు గమనించిన దాని వెనుక ఉన్న ఆలోచనలను వ్యక్తపర చమంటూ ప్రోత్సహించారు. విస్తృతంగా చదవడం యొక్క ప్రాముఖ్యతను ఆయన నొక్కి చెప్పారు. సహకార వాతావరణంలో మెదడు మరింత సమర్థవంతంగా పనిచేస్తుందన్నారు. సాంకేతిక మార్పును అందిపుచ్చుకోవడంలో విఫలమైతే, ఎందుకూ కొరగాకుండా పోతామని హెచ్చరించారు. మానవ మనుగడ, పురోగతి ఎలక్ట్రానిక్స్ పై ఎక్కువగా ఆధారపడి ఉందని, భవిష్యత్తు సాంకేతిక ఆవిష్కరణ నుంచి విడదీయరాదని శ్రీనివాసరావు స్పష్టీకరించారు. ఈఈసీఈ విభాగాధిపతి ప్రొఫెసర్ టి. మాధవి నాయకత్వంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి, ప్రొఫెసర్ సీహెచ్. సుమంత్ కుమార్, డాక్టర్ ఎన్. శ్యామ్ సుందర్ సాగర్ కన్వీనర్లుగా వ్యవహరించారు. ఈఈసీఈ విద్యార్థులు పాల్గొని, అభివృద్ధి చెందుతున్న సాంకేతిక ధోరణులపై ప్రశ్నలడిగి, వివరాలు తెలుసుకున్నారు.

# పరీక్షలను సమర్థవంతంగా నిర్వహించేందుకు చర్యలు

**-పదో తరగతి, ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షలను ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా సమర్థవంతంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు: -జిల్లా కలెక్టర్ బి. ఎం. సంతోష్**

జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 24 (ప్రజా దర్బార్):పదో తరగతి, ఇంటర్ పరీక్షల నిర్వహణపై మంగ ళవారం హైదరాబాద్ నుంచి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు సంబంధిత శాఖల ఉన్న తాధికారులతో కలిసి అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ సందర్భంగా రామ కృష్ణారావు మాట్లాడుతూ అన్ని జిల్లాల కలె క్టర్లు పరీక్ష లను ఎలాంటి పొరపా ట్లకు ఆస్కారం లేకుండా సంబం ధిత శాఖల అధికారులను సమ న్వయం చేసుకుంటూ పకడ్బందీగా నిర్వహించేందుకు చర్యలు తీసు కోవాల న్నారు. ప్రశ్నాపత్రాలు పరీక్ష కేంద్రాలకు చేరే వరకు ఎలాంటి అ వాంఛనీయ సంఘటనలు జరగ కుండా పటిష్ట పోలీస్ బందోబస్తు ఉంచాలన్నారు. పరీక్షా కేంద్రాల్లో ఫర్నిచర్ కొరత లేకుండా చూసు కోవాలని, ఇతర మౌలిక వసతుల న్నీ కల్పించాలని ఆదేశించారు. ఐడిఓసి వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి సంబంధిత జిల్లా అధికారు లతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ బి. ఎం. సంతోష్ పాల్గొ న్నారు. వీసి అనంతరం కలెక్టర్ జిల్లా అధికారులతో మాట్లాడుతూ పరీక్షలు జరిగే ఆయా కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలు చేయా లన్నారు. విద్యా ర్థులతోపాటు పరీక్షల విధులు నిర్వ ర్తించే ఇన్విజిలేటర్లు, ఇతర అధికారులు ఎట్టి పరిస్థి తుల్లో ఎలక్ట్రానిక్స్ వస్తువులు, సెల్ ఫోన్స్ పరీక్ష కేంద్రాలకు తీసుకు రాకూడ




దన్నారు. పరీక్షలు జరగ డానికి గంట ముందే ఆయా కేంద్రాల్లోని హాల్స్ ను, పరిసరాలను పరిశు భ్రంగా ఉంచాలని పేర్కొన్నారు. విద్యార్థులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా ప్రాథమిక చికిత్స, తాగు నీరు, టాయిలెట్స్, తదితర మౌలిక సదుపాయాలు కల్పించాలన్నారు. రెవెన్యూ , తపాలా, రవాణా, ఆర్టీసీ, ట్రెజరీ, విద్యుత్, పోలీస్ శాఖల అధి కారులు కూడా తమకు కేటాయించిన విధులను సమర్ధ వంతంగా నిర్వహించి జిల్లాలో పరీక్షలను విజయ వం తం చేయా లని ఈ సందర్భంగా కలెక్టర్ పిలుపుని చ్చారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ నర్సింగరావు, డీఈవో విజయలక్ష్మి, డిఐఈఓ హృదయ రాజు, డిటిఓ వెంకటేశ్వ రరావు, డిపిఓ శ్రీకాంత్, ఇతర శాఖల అధికా రులు, తదితరులు పాల్గొన్నారు.

## పెంట్లం గ్రామంలో ఉచిత కంటి వైద్య శిబిరం



అన్నపురెడ్డిపల్లి, ఫిబ్రవరి 24 (ప్రజాదర్బార్) అన్నపురెడ్డిపల్లి మండల పరిధిలోని పెంట్లం గ్రామ పంచాయతీలో సర్పంచ్ కారం శివ సమక్షంలో కల్లూరు పట్టణానికి చెందిన శ్రీ భవానీ కంటి హాస్పటల్ వైద్య సిబ్బంది ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా గ్రామంలో గల పలువురుకు వైద్య పరీక్షలు చేసి వారికి కావలసిన మెందులు పంపిణీ చేశారు. కంటి చూపు కంటి నొప్పులు వున్న వారిని గుర్తించి కళ్ళ అద్దాలు కావలసిన వారికి కంటి ఆపరేషన్ అవసరమైన వారికి తదుపరి వైద్యం కోసం వారికి తగిన సలహాలు సూచనలు ఇచ్చారు. గ్రామం కోసం గ్రామ ప్రజలు కోసం కల్లూరు పట్టణానికి చెందిన శ్రీ భవానీ కంటి హాస్పటల్ వైద్య సిబ్బందికి పంచాయితీ తరుపున సర్పంచ్ కారం శివ,పంచాయితీ పాలక వర్గం ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

## నేడు ఇంటర్ పరీక్షలకు పకడ్బందీ ఏర్పాట్లు



కాల్వశ్రీరాంపూర్,ఫిబ్రవరి 24(ప్రజాదర్బార్):నేడు 25 బుధవారం నుండి ప్రారంభం కానున్న ఇంటర్ పరీక్షల నిర్వహణకు పకడ్బందీ ఏర్పాట్లు చేసినట్లు చీఫ్ సూపరింటెండెంట్ అమరేందర్ ఒక ప్రకటన లో తెలిపారు. కాల్వ శ్రీరాంపూర్ జూనియర్ కాలేజీ,కేజీబివి,మల్యాల ఆదర్శ పాఠశాల విద్యార్థులు కాల్వ శ్రీరాంపూర్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్ ప్రథమ,ద్వితీయ సంవత్సరం పరీక్షలు రాయనున్నారు. బుధవారం ఉదయం 9 గంటల నుండి 12 గంటల వరకు నిర్వహించే,ఈ పరీక్షలకు విద్యార్థులు సకాలంలో హాజరు కావాలని ఒత్తిడికి గురి కావద్దని తెలిపారు. తల్లిదండ్రులు తమ పిల్లలను సకాలంలో పరీక్షా కేంద్రానికి చేరుకునే విధంగా ఏర్పాట్లు చూడాలన్నారు. ఎలాంటి మాస్ కాపీయింగ్ కు అవకాశం లేకుండా సిట్టింగ్ స్క్వాడ్,అబ్జర్వర్,మొబైల్ స్క్వాడ్,వేయింగ్ స్క్వాడ్ పర్యవేక్షణ,పోలీసు పర్యవేక్షణ ఉంటుందన్నారు. పరీక్షలు రాసే విద్యార్థులకు తాగునీటి సౌకర్యంతో పాటు పరీక్ష హాల్ ఫ్యాన్స్,మరు గుదొడ్లు,అత్యవసర చికిత్స కోసం ఏర్పాట్లు చేసామన్నారు.

## కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్న అక్కన్నపేట సర్పంచ్..!



హుస్నాబాద్, ఫిబ్రవరి 24 ప్రజాదర్బార్ హుస్నాబాద్ నియోజకవర్గ పరిధిలో గల అక్కన పేట గ్రామ సర్పంచ్ జన్నారపు సంపత్ మరియు ఉపసర్పంచ్ లంబ శ్రీలేఖ తమ అనుచరులతో స్థానిక ఎమ్మెల్యే రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. వీరిని రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ అక్కన్నపేట గ్రామాభివృద్ధికి అండగా ఉంటానని అభివృద్ధికి అందరూ ఐక్యంగా పనిచేయవలసిన అవసరం ఉందని అన్నారు విభేదాలు పక్కన పెట్టి గ్రామ అభివృద్ధికి తోడ్పాటు అందించాలని సూచించారు. అక్కనపేట మండలానికి కావలసిన నిధులను అందించడానికి మరియు అభివృద్ధిని సాధించడానికి ఎల్లవేళలా సహకరిస్తారని మంత్రి వారికి హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలో హుస్నాబాద్ డివిజన్ ఆత్మ కమిటీ చైర్మన్ జంగపల్లి ఐలయ్య మరియు వివిధ గ్రామాల సర్పంచులు కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## కస్తూర్బా బాలికల పాఠశాల ఆకస్మిక తనిఖీ

వెల్దండ ఫిబ్రవరి 24 ( ప్రజాదర్బార్ )మండల కేంద్రంలోని కేజీబీవీ పాఠశాలను మంగళవారం వెల్దండ గ్రామ సర్పంచ్ మట్ట యాదమ్మ వెంకటయ్య గౌడ్ ఆకస్మికంగా సందర్శించి విద్యార్థినులతో కలసి భోజనం చేసి పరిశీలించారు. ఈ సందర్భంగా వెంకటయ్య గౌడ్ మాట్లాడుతూ రానున్న పబ్లిక్ పరీక్షలను దృష్టిలో ఉంచుకుని సెలబస్,కోసం ప్రత్యేక శిక్షణ, తరగతుల నిర్వహణ, ప్రశ్న, జవాబు పత్రాల నమూనాలపై అవగాహన కల్పించాలన్నారు,మధ్యాహ్న భోజనం, స్నాక్స్, తదితర విషయాలపై విద్యార్థులను ఆరాతీశారు. వంద శాతం ఫలితాలు వచ్చేలా ప్రత్యేక శ్రద్ధ వహించాలని పాఠశాల బోధన సిబ్బందికి సూచించారు. విద్యార్థులకు నాణ్యమైన ఆహారం అందించాలని కోరారు ఈ కార్యక్రమంలో కేజీవీబీ ప్రిన్సిపాల్ స్రవంతి, కార్యదర్శి గిరి, ముదిగొండ రమేష్, ఉపాధ్యాయులు, విద్యార్థులు సిబ్బంది తదితరులు ఉన్నారు.

# ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా పనిచేయాలి: శ్రీధర్ బాబు



చేవెళ్ల, ఫిబ్రవరి (ప్రజాదర్బార్): డివిజన్‌లోని మూడు మున్సిపాలిటీల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారిస్తామని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు వెల్లడించారు. శుక్రవారం చేవెళ్ల పట్టణ కేంద్రంలోని కేజీఆర్ గార్డెన్‌లో నిర్వహించిన మున్సిపల్ నూతన పాలకవర్గం సన్మాన మహోత్సవంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. మున్సిపల్ చైర్‌పర్సన్ దేవర సమతా వెంకట్‌రెడ్డి, వైస్ చైర్మన్ కాసుల రాములు గౌడ్, కాంగ్రెస్ కౌన్సిలర్లకు ఎమ్మెల్యే కాలే యాదయ్య అధ్యక్షతన ఘన సన్మానం జరిగింది. కార్యక్రమానికి శాసన మండలిలో ప్రభుత్వ చీఫ్ విప్ డాక్టర్ పట్నం మహేందర్ రెడ్డి హాజరై అభినందనలు తెలిపారు. మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా పనిచేసి పట్టణాభివృద్ధికి కృషి చేయాలని సూచించారు. స్థానిక సంస్థలకు తగిన నిధులు సమకూర్చి మౌలిక వసతులు, ప్రజా సేవలను మెరుగుపరచాలని అన్నారు. ఎన్నికల్లో గెలుపు మరింత బాధ్యతను పెంచుతుందని, ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకోవాలని పేర్కొన్నారు. మాజీ ఎంపీ గడ్డం రంజిత్ రెడ్డి మాట్లాడుతూ ప్రజల విశ్వాసానికి అనుగుణంగా ప్రజాప్రతినిధులు పనిచేయాలని కోరారు. అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల అమలులో ఐక్యతతో ముందుకు సాగాలని సూచించారు. మాజీ మేయర్ బొంతు రామ్మోహన్ మాట్లాడుతూ డీవీఆర్--ఆగిరెడ్డి నాయకత్వం సమన్వయంతో పనిచేస్తే పట్టణం అభివృద్ధి దిశగా దూసుకెళ్తుందని వ్యాఖ్యానించారు. ఎమ్మెల్యే కాలే యాదయ్య మాట్లాడుతూ డివిజన్ పరిధిలోని మూడు మున్సిపాలిటీల సమగ్రాభివృద్ధికి రూ. 100 కోట్లు కేటాయించాలని ప్రభుత్వాన్ని కోరారు. రానున్న ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికల్లోనూ పార్టీ విజయాన్ని కొనసాగిస్తామని ధీమా వ్యక్తం చేశారు. చైర్‌పర్సన్ దేవర సమతా వెంకట్‌రెడ్డి మాట్లాడుతూ చేవెళ్ల ప్రజలకు ఎల్లప్పుడూ రుణపడి ఉంటానని, పట్టణాభివృద్ధి కోసం అంకితభావంతో పనిచేస్తానని తెలిపారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ యాదవరెడ్డి, డీసీసీ అధ్యక్షుడు నర్సింహారెడ్డి, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఎల్లట్టి మధుసూదన్ రెడ్డి, మాజీ జెడ్పీటీసీ మంగలి బాల్‌రాజ్ తదితరులు పాల్గొన్నారు.

## పోడు సమస్యపై ఐటీడీఏ పీవో కు వినతి పత్రం అందజేసిన మాజీ ఎమ్మెల్యే గుమ్మడి



టేకులపల్లి, ఫిబ్రవరి 24( ప్రజాదర్బార్ ): ఆదివాసి గిరిజన పోడు వ్యవసాయ రైతుల కు పోడు పట్టాల సమస్యను పరిష్కరించాలని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఐటీడీఏ పీవో రాహుల్ కు మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నరసయ్య అందజేశారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నరసయ్య మాట్లాడుతూ టేకులపల్లి మండలం సిద్ధారం గ్రామంలో గత కొన్ని దశాబ్దాలుగా పోడు భూమి సాగుచేసుకుని జీవనం కొనసాగిస్తున్న గిరిజనులకు ప్రభుత్వం కొంతమందికి మాత్రమే పట్టాలు అందజేశారని మిగత వారికీ పట్టాలు అందజేయడం లేదని. ఎంతో కాలం నుండి పంటలు వేసుకొని జీవనం కొనసాగిస్తున్న గిరిజనులను ఫారెస్ట్ అధికారులు దౌర్జన్యంగా పండిన పంటను తొలగించి ఇబ్బందులకు గురి చేస్తున్నారని లక్షలాది రూపాయలు ఖర్చుపెట్టి పంటలు పండిస్తే ఫారెస్ట్ అధికారుల దౌర్జన్యాల కారణంగా గిరిజన రైతులు తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని సత్వరమే ఐటీడీఏ పీవో జోక్యం చేసుకొని ఈ సమస్యను పరిష్కరించి రైతులకు పంటలు తీసుకునే అవకాశం కల్పించాలని కోరారు. అధికారులు సమగ్ర సర్వే జరిపి గిరిజన రైతులకు అటవీ హక్కుల పట్టాలు ఇవ్వాలని కోరారు. గ్రామంలో గిరిజన రైతుల మధ్య కొంతమందికి పట్టాలు ఇచ్చి కొంతమందికి ఇవ్వకుండా ఇబ్బందులు గురి చేయటం కారణంగా అనేక సమస్యలు ఉత్పన్నమవుతున్నాయని. గిరిజనుల మధ్య వైశ్యామ్యాలు పెరిగే అవకాశం ఉందని మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నరసయ్య ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా తక్షణమే ఈ సమస్యను పరిష్కరించకపోతే గిరిజనులను కదిలించి పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమం చేపడతామని హెచ్చరించారు. టేకులపల్లి మండలంలో కొండంగలబోడు గ్రామంలో అటవీ హక్కుల పట్టా కలిగిన గిరిజన రైతు జరపల సుందర్ తన పొలంలో వ్యవసాయ నిమిత్తం తుప్పలు తొలగించి వ్యవసాయానికి సిద్ధం చేస్తున్న అతనిపై స్థానిక ఫారెస్ట్ అధికారులు దౌర్జన్యంగా అక్రమ కేసు బనాయించి ఇబ్బందులకు గురి చేశారని అన్నారు. ఫారెస్ట్ అధికారులు ఈ దౌర్జన్యాలకు పాల్పడితే గిరిజనుల వైపు నుండి ప్రతిఘటన తప్పదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు జాటోత్ కృష్ణ, డివిజన్ నాయకులు ఆజాద్, సుందర్, రైతులు కంగాల నాగేశ్వరరావు, కొరస మల్లయ్య,దొడ్డ అంజయ్య, కొమరం దినేష్, పాయం వెంకటేశ్వర్లు,మలకం ఆదినారాయణ, జోగా శ్రీను, కొరస శ్రీకాంత్, పాయం లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## ఎల్ఎంసీ కాలువల పూర్తి కోసం అధికారులను కోరిన ప్రజాప్రతినిధులు



తంగళ్ళపల్లి, ఫిబ్రవరి 24(ప్రజా దర్బార్): తంగళ్ళపల్లి మండల పరిధిలోని కాళేశ్వరం లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్ట్ ఎల్ఎంసీ 11/6, 11/5, 11/4 కాలువల పెండింగ్ పనులను వెంటనే పూర్తి చేయాలని కోరుతూ జిల్లా కలెక్టర్ గారికి వినతి పత్రం సమర్పించారు. సాగునీటి సమస్యలతో ఇబ్బందులు పడుతున్న రైతుల ప్రయోజనార్థం పనులు వేగవంతం చేయాలని ప్రజాప్రతినిధులు విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా తంగళ్ళపల్లి మండల సర్పంచుల ఫోరం అధ్యక్షుడు, బస్వాపూర్ సర్పంచ్ పుర్మాని రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ కాలువల పనులు పూర్తైతే మండలంలోని పలు గ్రామాలకు సాగునీరు సమృద్ధిగా అందుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో రామన్నపల్లి సర్పంచ్ ఆత్మకూరు జ్యోతి అనిల్, అంకుషాపూర్ సర్పంచ్ అంచ శ్రీనివాస్ రెడ్డి, లక్ష్మీపూర్ సర్పంచ్ నాయిని సాయికృష్ణ గౌడ్, పాపాయిపల్లి సర్పంచ్ చిన్నవేణి పరశు రాములు, రామన్నపల్లి ఉప సర్పంచ్ గణపురం శ్రీనివాస్, రామన్నపల్లె యాదవ సంఘం ప్రధాన కార్యదర్శి మందాటి తిరుపతి తదితరులు పాల్గొన్నారు. కాలువల నిర్మాణ పనులు పూర్తయితే రైతులకు ఎంతో ఉపశమనం కలుగుతుందని వారు పేర్కొన్నారు.

## ఆత్మీయ మిత్రుడా... శతకోటి వందనాలు...

### రాంబాబు కుటుంబానికి ఆర్థిక సహాయాన్నందించిన పూర్వ విద్యార్థులు

ప్రజా దర్బార్ గరిడేపల్లి మండలం పొనుగోడు గ్రామానికి చెందిన మిట్టపల్లి రాంబాబు అకాల మృత్యుహరణం తీవ్ర భయానకమని తన తోటి చిన్ననాటి స్నేహితులు తీవ్ర మనోవేదనను వ్యక్తం చేశారు. జన్మనిచ్చిన వృద్ధ తల్లిదండ్రులకు, ఎదిగిన తన ఇద్దరు పిల్లలకు బాసటగా నిలవాల్సిన ఈ ఆపన్న సమయంలో ఏమీ తెలియని తన అర్ధాంగిపై బాధ్యతలు పెట్టి తిరిగిరాని లోకాలకు వెళ్లిన ప్రియ నేస్తం కుటుంబానికి చేదోడు వాదోడుగా ఉంటామని తెలుపుతూ వారి కుటుంబానికి 50వేల రూపాయలు ఆర్థిక సహాయం అందించిన్నట్లు తెలియజేశారు. రాంబాబు కుటుంబానికి భగవంతుడు మనోధైర్యాన్ని కల్పించాలని కోరుతూ ముందుగా రాంబాబు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సినర్జీ ఫెస్టిసైడ్స్ అధినేత సుందరి వీరభాస్కర్, ఏడిఇ తాటికొండ కిరణ్, డాశ్రీశ్రీ బోలిశెట్టి రమేష్, మంచి మనసున్న గొపగాని శ్రీధర్, క్రియేటర్ జల్లా శ్రీనివాస్, ఈ కార్యక్రమ ఆర్గనైజర్, ఆర్టీసీ కండక్టర్ కటారు భాగ్య రావు, మాజీ సర్పంచ్ నందిపాటి సైదులు, మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ పోకల వెంకటేశ్వర్లు, ఫెస్టిసైడ్స్ డీలర్ మచ్చ కృష్ణ, ఆదర్శ రైతు చందా గోపిరెడ్డి, విద్యా సంస్థల అధినేతలు బాల్తూ అజయ్, నేలపట్ల శ్రీనివాస్ లు, ధాన్యం వ్యాపారి కుక్కడపు నరసింహారావు, ఆపద్బాంధవుడు( 108 ) నక్క శ్రీనివాస్, మేము సైతం అంటూ..ప్రతి కార్యక్రమంలో అందరికంటే ముందు ఉంటుందా మన సోదరీమణులు తిపిరిశెట్టి శోభ, పి.పద్మ, సులోచన, ఉమావతి, జె. పద్మ, ఎన్ శోభ, కాంపౌండర్ రాములు, బొలిశెట్టి నాగేంద్రబాబు, పత్తిపాక శోభన్ బాబు, కానుగు వెంకన్న, పోట్ల రంగారావు, మామిడి వెంకన్న తదితరులున్నారు.లి



## రాష్ట్రస్థాయిలో సీఎం కప్ బాక్సింగ్ పోటీల్లో సత్తా చాటిన విద్యార్థులు




కొండపాక (ప్రజాదర్బార్) ఫిబ్రవరి 24:ఈనెల 20 నుంచి 23 ఫిబ్రవరి వరకు మహబూబ్ నగర్ స్టేడియంలో జరిగిన సీఎం కప్ రాష్ట్రస్థాయి బాక్సింగ్ పోటీల్లో జడ్పిహెచ్ఎస్ కొండపాక బాయ్స్ కు చెందిన ముగ్గురు విద్యార్థులు రాథోడ్ పవన్, వంక మురళీకృష్ణ,శివరాత్రి రాకేష్ బాక్సింగ్ పోటీల్లో హోరాహోరీగా పోరాడి బ్రాంజ్ మెడల్ సాధించారు. పోటీలో గెలిచిన విద్యార్థులకు ప్రభుత్వం ప్రోత్సాహకంగా రూ. 10,000/- రూపాయలు ఒక్కొక్కరికి వారి బ్యాంకు ఖాతాల్లో జమచేయబడతాయని పాఠశాల బృందం తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులను ఈ పోటీలకి కృషిచేసిన పాఠశాల ప్రధానోపాధ్యాయులు సముద్రాల శ్రీనివాస్,ఫిజికల్ డైరెక్టర్ నర్రా భాస్కర్ రెడ్డి పాఠశాల ఉపాధ్యాయులను జిల్లా విద్యాశాఖ అధికారి శ్రీనివాస్ రెడ్డి, గ్రామ సర్పంచ్ మాంచాల నవీన శ్రీనివాస్ అభినందించారు.

## శివనగర్‌లో వైభవంగా శివపార్వతుల శాంతి కల్యాణం



వరంగల్(ప్రజాదర్బార్)24ఫిబ్రవరి: తూర్పు పరిధిలోని 34వ డివిజన్ శివనగర్ శివభక్త మార్కండేయ దేవాలయ ద్వితీయ వార్షికోత్సవం పురస్కరించుకుని మంగళవారం శివపార్వతుల శాంతి కల్యాణ వేడుక కన్నుల పండుగగా సాగింది. వేద పండితులు ధనుష్ శర్మ, అభిషేక్ శర్మ, ముక్కు కృష్ణ శర్మ మంత్రోచ్చారణల మధ్య శాస్త్రోక్తంగా జరిగిన ఈ క్రతువులో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం నిర్వహించిన పూర్ణాహుతి కార్యక్రమంలో ఆలయ కమిటీ ప్రతినిధులు వడ్నాల మల్లయ్య, వడ్నాల సదానందం, బూదారపు భాస్కర్, పాశికంటి రవికుమార్, శామంతుల బిక్షపతి, పాశికంటి రాజేశ్వరరావు, ఊరుగొండ సారంగపాణి, తౌటం మధు, బైరి శ్యాంసుందర్, కూచన రాజేశ్వరరావు, రాపెల్లి చంద్రమౌళి, చిదురాల రాజలింగం, వైట్ల కుమారస్వామి, దాసి సురేందర్, పిట్ట భాస్కర్, మిట్టపల్లి కోటేశ్వర్, బత్తుల సత్యం, కోడం సుధాకర్ తదితరులు పాల్గొన్నారు. ఈ వేడుకకు ప్రత్యేక ఆహ్వానితులుగా దశరథం, రవీందర్, మంచాల కృష్ణమూర్తి, శ్రీరామ్ రాజేష్, పగడాల సతీష్, బత్తుల నవీన్, బైరి వేణు, కస్తూరి శ్రీనివాస్, రాగుల శ్యాంసుందర్, పులిపాటి భాస్కర్ హాజరుకాగా, భక్తులకు భారీగా అన్నప్రసాద వితరణ చేపట్టారు.

## మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేసిన మర్పల్లి మండల బి.ఆర్.ఎస్ పార్టీ అధ్యక్షుడు శ్రీకాంత్ రెడ్డి

మర్పల్లి ఫిబ్రవరి 24. ప్రజా దర్బార్. వికారాబాద్ జిల్లా మర్పల్లి మండలం నమస్తే తెలంగాణ పత్రిక విలేఖరి పి. జి. నర్సింలు తమ్ముడు పెద్ద గొల్ల. పాండు అనే వ్యక్తి అనారోగ్యంతో బాధపడుతూ మంగళవారం నాడు ఆకాశగంగా మృతి చెందాడు. ఇట్టి విషయం పంచలింగాల గ్రామ బి ఆర్ ఎస్ పార్టీ నాయకుల ద్వారా తెలుసుకున్న మర్పల్లి మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, రావులపల్లి గ్రామ సర్పంచ్ అయిన నాద్రిగ. శ్రీకాంత్ రెడ్డి మృతుని కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపి అంత్యక్రియల నిమిత్తం ఐదువేల రూపాయలు ఆర్థిక సహాయంగా పంపగా పంచలింగాల గ్రామ సర్పంచ్ మహేందర్, బల్వంతు రెడ్డిలు కుటుంబ సభ్యులను పరామర్శించి శ్రీకాంత్ రెడ్డి పంపించిన 5000 రూపాయలు అందజేశారు. ఈ కార్యక్రమంలో సుభాష్ యాదవ్, ఈ. పుండరీకం, విజయ్, వినోద్, పాషా, నారాయణ, వెంకటేశం, పాపన్న, శ్రీనివాస్, రంగయ్య తదితరులు పాల్గొన్నారు.

## తెలుగు ఉపాధ్యాయుల కాంప్లెక్స్ సమావేశం.

దండేపల్లి, ఫిబ్రవరి 24(ప్రజా దర్బార్) : దండేపల్లి మండలం తాళ్ళపేట ఉన్నత పాఠశాలలో తెలుగు ఉపాధ్యాయుల పాఠశాల సముదాయ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో విద్యా ప్రమాణాల పెంపు, బోధనా విధానాల మెరుగుదల వంటి పలు అంశాలపై చర్చించారు. ఈ సందర్భంగా ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సిరంగి సుదర్శన్ ఏప్రిల్‌లో పదవీ విరమణ పొందనున్న నేపథ్యంలో సన్మానించారు. సమావేశానికి హాజరైన తెలుగు ఉపాధ్యాయులు ఆయన విద్యా సేవలను ప్రశంసిస్తూ ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హజరైన జిల్లా క్వాలిటీ కోఆర్డినేటర్ సత్యనారాయణ మూర్తి ప్రధానోపాధ్యాయులు సుదర్శన్ సేవలను కొనియాడుతూ అభినందనలు తెలిపారు. ఈ సమావేశంలో డిఆర్పిలు శ్రీ కొండు జనార్ధన్, కర్నే నరేందర్, ముత్తునేని రమేష్, వెన్న సుభాష్ ,బి స్వామి,సి ఆర్ పి రాజ్ మహ్మద్ పాల్గొన్నారు. ఫోటో రైటప్ :ప్రధానోపాధ్యాయున్ని సన్మానిస్తున్న ఉపాధ్యాయులు.



# ప్రమాద బీమా తో కుటుంబ సభ్యులకు ధీమా



మర్పల్లి ఫిబ్రవరి 24. ప్రజా దర్బార్. ప్రతి ఒక్కరూ ప్రమాద బీమా చేయించుకుంటే వారి కుటుంబ సభ్యులకు ఆర్థికంగా ధీమాగా ఉంటుందని మర్పల్లి గ్రామ సర్పంచ్ మదుగు. రమేష్, మర్పల్లి స్టేట్ బ్యాంక్ మేనేజర్ బాబులు అన్నారు. మర్పల్లి గ్రామానికి చెందిన కర్నే. అంజయ్య, పొట్టి. ప్రభాకర్లు గతంలో ప్రధానమంత్రి సురక్ష బీమా యోజన పథకం కింద సంవత్సరానికి ?20 చెల్లించి ప్రమాద బీమా చేయించుకున్నారని, వీరిద్దరూ ఇటీవల ప్రమాదవశాత్తు మృతి చెందడంతో వీరి కుటుంబ సభ్యులకు రెండు లక్షల రూపాయల చొప్పున ప్రమాద బీమా చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రధానమంత్రి సురక్ష బీమా యోజన పథకం కింద సంవత్సరానికి ?20 చెల్లించి ప్రమాద బీమా చేయించుకుంటే పాలసీ పొందిన వారు మృతి చెందిన సమయంలో కుటుంబ సభ్యులకు ఆర్థికంగా ఆసరాగా ఉంటుందని వారన్నారు. ఈ కార్యక్రమంలో స్టేట్ బ్యాంక్ ఫీల్డ్ ఆఫీసర్, రాహుల్, మర్పల్లి ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్ పడమటి. లక్ష్మయ్య, పి. ఎఫ్, ఎల్ కౌన్సిలర్ మల్లేష్, మహేష్, శ్రీకాంత్, మర్పల్లి గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# హసీల్దార్ కు వినతిపత్రం

దండేపల్లి, ఫిబ్రవరి 24( ప్రజా దర్బార్) : దండేపల్లి నల్లకుంట చెరువు ముంపు భూమిలో మట్టి పోసి చెరువుకు అటంకం కల్పిస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని కోరుతూ మత్స్య పారిశ్రామిక సంఘం అధ్వర్యంలో తహసీల్దార్ రోహిత్ దేశ్ పాండేకు మంగళవారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా మత్స్య పారిశ్రామిక సంఘం అధ్యక్షుడు మెంగు లింగన్న మాట్లాడుతూ మెయిన్ రోడ్డు ప్రక్కన ఉన్న చెరువు సంబంధించిన ముంపు భూమిలో ఎత్తుగా మట్టిని పోసి చెరువుకు,చెరువు కింద ఆయకట్టుకు తీవ్ర నష్టం కలుగజేస్తున్నారని పలు మార్లు జిల్లా కలెక్టర్, తహసీల్దార్ లకు వినతిపత్రాలు అందజేసిన వారిపై ఏలాంటి చర్యలు తీసుకోవడం లేదని వాపోయ్యారు.వెంటనే మట్టి పోసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని లేని యెడల ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమం లో మత్స్య పారిశ్రామిక సంఘం సభ్యులు నక్క అషన్న, వేడవేని సత్యనారాయణ,గరిగే మురళి, లచ్చన్న,నారాయణ పాల్గొన్నారు.

# శ్రీ చెన్నకేశవ స్వామి బ్రహ్మోత్సవాలు ఆలయ విశిష్టత నిర్మాణము

చింతకాని ఫిబ్రవరి 24 ప్రజా దర్బార్ ప్రతినిధి శ్రీ చెన్నకేశవ స్వామి ఆలయ చరిత్ర మరియు మూలంచింతకాని గ్రామంలో ఉన్న శ్రీ చెన్నకేశవ స్వామి బ్రహ్మోత్సవాలు ఈనెల 26 నుండి మార్చ్ 4 వరకు బ్రహ్మండంగా జరుగుతాయి ఈ బ్రహ్మోత్సవాలు సందర్భంగా చెన్నకేశవ స్వామి దేవస్థానం ఈవో మరియు పూజారి ఆలయ నిర్మాణ విశిష్టత మరియు చరిత్ర వారి మాటల్లో తెలుసుకుందాం....చింతకాని ఒక పురాతన గ్రామం. ఈ గ్రామంలో నిజాం కాలం నుండి రైల్వే స్టేషన్ ఉంది. ఇది ఖమ్మం పట్టణం నుండి 16 కి.మీ దూరంలో ఉంది.శ్రీ చెన్నకేశవ స్వామి ఆలయం చింతకాని గ్రామం వెలుపల పొలాలలో ఉంది. ఇది చాలా పురాతనమైన ఆలయం. శ్రీ చెన్నకేశవ స్వామి ఆలయంలో నీలాదేవి మరియు భూదేవిలతో ప్రతిష్టించబడ్డాడు. ఆయన వైకుంఠం నుండి దిగి వచ్చిన శ్రీమన్నారాయణుడిలా కనిపిస్తాడు, కుడిచేతిలో శంఖం, ఎడమచేతిలో చక్రం పట్టుకుని ఉంటాడు. గర్భగుడిలో స్వామి వెనుక ఎప్పుడూ ఒక పెద్ద శేష సర్పం ఉండేదని పెద్దలు చెప్పేవారు. ఆలయం చుట్టూ పొలాలు, తాటి తోటలు ఉన్నాయి. పాలు పితికే వాళ్ళు, ఆవులు, దూడలతో, ఇది రెండవ బృందావనంలా కనిపిస్తుంది. ఆ ఆలయ ప్రాంతంలో, ఒకప్పుడు శివాలయం, భైరవ, శేష, గ్రామ దేవతల విగ్రహాలు, అందమైన శిల్పాల సమాహారం ఉండేవి. నేటికీ, ఆ కాలపు అవశేషంగా 'అందమైన' 'నంది'ని చూడవచ్చు. ఆలయానికి ఒక అద్భుతమైన గత చరిత్ర ఉంది. ఆ రోజుల్లో దేవస్థానం ఉన్న ప్రదేశాన్ని కేశవపురం అని పిలిచేవారు. ఆలయ భూముల వివరాలను తెలిపే తాసిల్దార్ కార్యాలయ రికార్డులలో దీనిని కేశవపురం అని పిలుస్తారు కేశవాపురం గ్రామంలో చెన్నకేశవస్వామి ఆలయం ఉంది. ఆలయ నిర్వహణ కోసం నిజాం కాలంలో 242ఎకరాల భూమిని ఇనాంగా ఇచ్చినట్లు రికార్డులు చెబుతున్నాయి. క్రీ.శ. 15వ శతాబ్దంలో శ్రీకృష్ణదేవరాయలు ఖమ్మంమెట్టును స్వాధీనం చేసుకున్నట్లు చరిత్ర చెబుతోంది. ఆలయం సమీపంలో ఒక మట్టికోట ('గడి') మరియు నాలుగు బురుజులు ఉన్నట్లు పేర్కొనబడింది. ఆలయంలోని శాసనంలో ఆలయ భూములు మరియు అగ్రహారాన్ని 'బహలు'గా ఇచ్చినట్లు వ్రాయబడింది. కాలక్రమేణా, ఆలయ నిర్వాహకులుగా ఉన్న అగ్రహారులు ఆలయ భూములను స్వయంగా సాగు చేసుకోలేకపోయారు మరియు వాటిని సమీపంలోని బొర్రాయనిగూడెం అనే గ్రామంలోని రైతులకు నామమాత్రపు లీజుకు ఇచ్చారు, ప్రతి సంవత్సరం క్రమం తప్పకుండా లీజు చెల్లించకపోతే, వారి నుండి భూముల 'తొలగించబడినట్లు' పరిగణించాలనే షరతుపై రైతులు ఆలయ భూములను సాగు కోసం లీజు రికార్డులు వెల్లడిస్తున్నాయి. ఈ విధంగా, ఆలయానికి లీజుకు వచ్చే ఆదాయంతో, నిర్వాహకులు స్వామికి రోజువారీ కర్మలు చేయడంలో మరియు వారి కుటుంబాలను పోషించడంలో గడిపారు.

ఆలయ భూములను సాగు చేసుకుంటున్న రైతులు ఈ హక్కు తమకు కూడా వర్తిస్తుందని భావించి, క్రమంగా వారు చెల్లించాల్సిన కౌలు మొత్తాన్ని తగ్గించి, చివరకు కౌలు చెల్లించడం పూర్తిగా నిలిపివేశారు. ఆలయ భూములకు లీజు మొత్తం రాకపోవడంతో, దానిపై ఆధారపడిన అర్చక కుటుంబాలు ఇతర మార్గాలను వెతకాల్సి వచ్చింది. ఆలయ నిర్వహణ కుప్పకూలింది. క్రమంగా ఆలయం 20 సంవత్సరాలు మూసివేయబడే పరిస్థితికి రావడం చాలా బాధాకరం, రోజువారీ దీప నైవేద్యం కూడా పొందలేకపోయింది. యువజన సంఘం సహాయంతో చింతకాని యువజన సంఘం సహాయంతో మేము ఆలయ ప్రాంగణాన్ని శుభ్రం చేసి, ఆలయ పునరుద్ధరణ కార్యక్రమాన్ని ప్రారంభించాము. చింతకాని గ్రామ నాయకులు, రైతులు మరియు అధికారులు ఆలయ పరిస్థితిని అర్థం చేసుకున్నారు మరియు రోజువారీ పూజలు, ధూపం మరియు దీప నైవేద్యాలు మరియు భగవంతుని ఇతర కార్యకలాపాలకు ఆర్థిక మరియు భౌతిక సహాయాన్ని




విస్తృతంగా అందించారు. స్వామివారికి పండుగలు, వేడుకలు, కళ్యాణం వంటి సేవలు ప్రారంభమయ్యాయి.ఆలయ పరిస్థితి గురించి మేము ఖమ్మం జిల్లా ఎండోమెంట్ విభాగానికి తెలియజేసాము. 1992 లో, ఆలయ ధర్మకర్తల మండలి స్థాపించబడింది.అధ్యక్షతన పాలకమండలి రైతులు ఆధ్వర్యంలో సంప్రదించి స్వామివారి ధూప, దీప నైవేద్యాల కోసం ఎకరానికి కనీసం వంద రూపాయలు చెల్లించాలని చాలాసార్లు అభ్యర్థించారు. 1992 నుండి 1995 వరకు, ఆలయ భూములకు సంబంధించి దేవాదాయ శాఖ రైతులకు నోటీసులు జారీ చేసింది. విచారణ కోసం, డిప్యూటీ కమిషనర్ చింతకాని వచ్చి, రైతులను పిలిపించి, విచారణ నిర్వహించారు. ఆ తర్వాత, ఖమ్మం జిల్లా అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ ఎండోమెంట్స్ కార్యాలయంలో కూడా విచారణ జరిగింది. రైతులు అద్దె ధృవీకరణ పత్రాలు మరియు భూమి పన్ను రసీదులను సమర్పించి, ఆ భూములు తమవేనని వాదించారు. అధికారులు వాటిని పరిశీలించి, ఆలయ భూములకు కౌలు చట్టం వర్తించదని, కౌలు హక్కులు వారికి రావని, ఆలయ భూములపై ??రైతులకు ఎటువంటి హక్కులు లేవని తీర్పు ఇచ్చారు. 2-8-1995 తేదీన జారీ చేయబడిన ఆర్డర్ నెం. 29 ద్వారా, వారు రైతులకు వెంటనే భూములను ఖాళీ చేయమని ఆదేశాలు జారీ చేశారు. ధ్వజస్తంభాన్ని చెక్కించి జూన్ 4, 1995న చింతకానికి తీసుకువచ్చాము. ఈ సమయంలో, ఆలయ ధర్మకర్తల మండలి ఛైర్మన్‌గా నియమించారు. వారు ఎంతో ఉత్సాహంగా ధ్వజస్తంభ ప్రతిష్టాపనను చేపట్టడం ఆలయ చరిత్రలో మరపురాని సంఘటన. జెండా స్తంభం ఏర్పాటుకు గ్రామస్తులు, రైతులు మరియు అధికారులు తమ సామర్థ్యం మేరకు ఆర్థిక సహాయం అందించారు. 10,000 మంది భక్తులు వీక్షిస్తుండగా, చెన్నకేశవ విజయోత్సాహాల మధ్య ధ్వజస్తంభ ప్రతిష్టాపన జరిగినది. ఆలయ పునరుద్ధరణ: ఈ వచనం ఫిబ్రవరి 21, 1996న జరిగిన ఆలయ విజయవంతమైన పునరుద్ధరణ 20 సంవత్సరాల విరామం తర్వాత దేవతకు పునరుద్ధరించబడిన రోజువారీ సమర్పణలను హైలైట్ చేస్తుంది. ఆలయ భూములను కబ్జాదారుల నుండి తిరిగి పొందేందుకు చేసిన ప్రయత్నాలను ఇది వివరిస్తుంది, చట్టపరమైన చర్యలు తీసుకోవడంలో గ్రామ నాయకులు మరియు అధికారుల సహకారాన్ని గుర్తిస్తుంది. ప్రభుత్వ జోక్యం: భూములను స్వాధీనం చేసుకున్న తర్వాత, ఈ భూములను లీజుకు ఇవ్వడాన్ని పర్యవేక్షించడానికి 1997లో ఎండోమెంట్ విభాగం ఒక ప్రభుత్వ అధికారిని నియమించింది. చక్రం, ధ్వజస్తంభం, ఆంజనేయుడు మొదలైన విగ్రహ ప్రతిష్ట 21-2-1996న ఆలయంలో ఘనంగా జరిగింది. స్వామికి నిత్య నైవేద్యం (నైవేద్యం) తిరిగి ప్రారంభించడం చూడటం ఆనందంగా ఉంది. 20 సంవత్సరాలుగా నిత్య నైవేద్యాలు లేనప్పటికీ, చెన్నకేశవ విగ్రహం యొక్క తేజస్సు ఏమాత్రం తగ్గలేదు. ఆ రోజు వేద పండితులు స్వామి శక్తి గొప్పదని కొని ఆడారు. ప్రభుత్వ ఆదేశాలు అందిన తర్వాత భూములను ఖాళీ చేయాలని ఎగ్జిక్యూటివ్ అధికారి కోరినప్పటికీ రైతులు మొండిగా కౌలు చెల్లించడానికి నిరాకరించారు మరియు నిర్లక్ష్యంగా ఉన్నారు. చెన్నకేశవ దండు మరియు ప్రభుత్వ, రెవెన్యూ మరియు ఎండోమెంట్




శాఖ అధికారుల సహాయంతో స్వామివారి భూములు మరియు పొలాలను స్వాధీనం చేసుకోవడానికి చర్య తీసుకున్నారు. ఆలయ భూములను స్వాధీనం చేసుకోవడానికి, జెండాలు నాటడానికి మరియు అన్ని అడ్డంకులను అధిగమించి విజయం సాధించడానికి పూనుకున్న వారిని అభినందించాలి. ఆలయ భూములను కబ్జాదారుల నుండి తిరిగి స్వాధీనం చేసుకున్న సంఘటనలు చాలా అరుదు. రైతులు ఆందోళనలు, సమ్మెలు, నిరసనలు, సత్యాగ్రహాలు నిర్వహించినప్పటికీ, చివరికి విజయం శ్రీ చెన్నకేశవుడిదే. 1997 నుండి ఆలయ భూముల లీజును ఏర్పాటు చేయడానికి ఎండోమెంట్ విభాగం ఒక అధికారిని నియమించింది. 1997 మరియు 2001 మధ్య, ఆలయం అధిక ఆదాయాన్ని పొందింది, దీని వలన గొప్ప ఉత్సవాలు మరియు సందర్శకుల సంఖ్య పెరిగింది, ఆలయ ప్రాంగణంలో సంగీతం, సాహిత్యం, నాటకం మరియు క్రీడా పోటీలు గతంలో ఎన్నడూ లేని విధంగా జరిగాయి, ఇది చింతకాని ఆలయ చరిత్రలో ఒక ముఖ్యమైన సంఘటన. ఈ విధంగా, 1998 నుండి ప్రతి రోజువారీ నైవేద్యాలు (బాలభోగం, మధ్యాహ్న భోగం, సాయంకాల భోగం) క్రమం తప్పకుండా నిర్వహించబడ్డాయి, వారపు శుక్రవారాల్లో అభిషేకాలు జరిగాయి, దీని ఫలితంగా ఆలయ సందర్శకుల సంఖ్య క్రమంగా పెరిగింది. స్వామి అద్భుతాలు మండలంలో వ్యాపించాయి మరియు ఆలయం ప్రసిద్ధి చెందింది. ఫణిహారం శ్రీనివాసాచార్యులు పూజారి పైన పేర్కొన్న కార్యకలాపాలను నియమాలకు కట్టుబడి నిర్వహిస్తున్నారు. ఆలయ పైకప్పు చాలా పాతది, వర్షాకాలంలో వర్షపు నీరు గర్భగుడిలోకి కారుతుంది. గణనీయమైన ఆస్తి ఉన్నప్పటికీ, ఆలయం పేలవమైన స్థితిలో ఉంది. ఆధ్యాత్మిక సందర్శన: భీష్మ ఏకాదశి పవిత్ర దినం 4-1-04న, శ్రీ శ్రీ శ్రీ త్రిదండి చిన్న జీయర్ స్వామీజీ ఆలయాన్ని సందర్శించి, భగవంతుడిని హృదయపూర్వకంగా దర్శిస్తూ, చెన్నకేశవ ఆలయాన్ని రక్షించాలని నొక్కి చెప్పారు. ఆలయ అభివృద్ధి కోసం సంబంధిత అధికారులు అత్యంత శ్రద్ధ వహించాలని ఆయన తన ప్రసంగంలో ఆలయ ప్రాముఖ్యత గురించి వివరించారు. 1998 నుండి 2026 వరకు దేవాలయ కమిటీ వాళ్ళ కృషితో దేవాలయం పున నిర్మాణ పనులను చేపట్టి దేవాలయం చుట్టూ ప్రహరీ గోడ, వంటశాల, సిమెంట్ రోడ్లు మరియు ఈవో ఆఫీసు మొదలైన వాని దేవాలయ కమిటీ మరియు గ్రామ పెద్దల సహకారంతో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టారు.

# పసిపాప మృతి ఘటనపై కఠిన చర్యలు తీసుకోవాలి
## నిందితులపై హత్య కేసు నమోదు చేయాలి: సున్నపు ప్రవీణ్

చేవెళ్ల, ఫిబ్రవరి 23(ప్రజాదర్బార్ ): నాగర్‌కర్నూల్ జిల్లా కుమ్మెర జాతరలో చోటుచేసుకున్న పసిపాప మృతి ఘటనపై సమగ్ర విచారణ జరిపించి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని చేవెళ్ల అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షుడు సున్నపు ప్రవీణ్ డిమాండ్ చేశారు. మంగళ వారం విలేకరులతో మాట్లాడుతూ జాతర సందర్భంగా రజక కుటుంబాలను అడ్డుకోవడం దురదృష్టకరమన్నారు. రజక కులానికి చెందిన చంద్రకళ కుటుంబం మల్లన్న స్వామి దర్శనానికి వెళ్తుండగా కొందరు దర్శనం టిక్కెట్ విషయంపై వివాదానికి దిగారని తెలిపారు. ఈ క్రమంలో జరిగిన తోపులాటలో రెండు నెలల పసికందు మృతి చెందిం దని ఆరోపణలు ఉన్నాయని చెప్పారు.పసిపాప మృతిపై పూర్తిస్థా యి దర్యాప్తు జరిపించి బాధ్యులపై హత్య కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. కులం పేరుతో వివక్ష చూపుతూ ఆలయ ప్రవేశాన్ని అడ్డుకోవడం విరుద్ధమని పేర్కొన్నారు.బాధిత కుటుంబానికి ప్రభుత్వం అన్ని విధాల ఆదుకుని న్యాయం చేయాలని కోరారు.



# ముఖ్యమంత్రి సహాయనిధి పేదల పాలిట వరం
## సర్పంచ్ మట్ట యాదమ్మ వెంకటయ్య గౌడ్

వెల్దండ: ఫిబ్రవరి 24 (ప్రజాదర్బార్ ) సీఎం సహాయనిధి పేదల పాలిట వరమని వెల్దండ సర్పంచ్ మట్ట యాదమ్మ వెంకటయ్య గౌడ్ అన్నారు.మంగ ళవారం ఎమ్మెల్యే సహకారంతో మంజూరు అ యిన టీ స్వరణ్ సింగ్ కి రూ.13 వేల రూపా యల ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కునువెల్దండ గ్రామ సర్పంచ్ మట్ట యాదమ్మ వెంక టయ్య గౌడ్ అందజేశారు.ఈ సందర్భంగా సర్పం చ్ మాట్లాడాతూ పేదల వైద్యానికి ప్రభుత్వం పెద్దఎత్తున నిధులు మంజూరు చేస్తూ అండగా నిలుస్తోందన్నారు.పేదలకు వైద్య ఖర్చుల కోసం ముఖ్య మంత్రి సహాయ నిధి తోడ్పాటు అంది స్తుందని అన్నారు.ఈ కార్యక్రమంలో ముదిరాజ్ సంఘం యూత్ మండల అధ్యక్షుడు బొక్కల శ్రీను, యూత్ కాంగ్రెస్



మండల అధ్యక్షుడు మట్ట భరత్ గౌడ్,రమేష్ ,శివ రాజ్,ఎరుకలి మహేష్ శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సంఘాల ఆధ్వర్యంలో చైర్పర్సన్ కు సన్మానం

తాండూర్ ఫిబ్రవరి 24( ప్రజాదర్బార్ )తాండూర్ మున్సిపల్ చైర్మన్ నీరజ బాల్ రెడ్డి, వైస్ చైర్మన్ అబ్దుల్ రజాక్ లను ప్రజాసంఘాల ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. మంగళవారం తాండూరు పట్టణంలో మున్సిపల్ చైర్మన్ నీరాజ బాల్ రెడ్డి వైస్ చైర్మన్ అబ్దుల్ రజాక్ కు ప్రజా సంఘాలు సిఐటియు,తెలంగాణ మైనార్టీ హక్కుల పోరాట సమితి, ఎమ్మార్పీఎస్, కెవిపిఎస్, కురువ సంఘము, ఎస్సీ,ఎస్టీ,బీసీ, మైనారిటీ హక్కుల పోరాట సమితి వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో సన్మానించారు. తాండూరు పట్టణంలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని ప్రతి వార్డు లో త్రాగునీరు, విద్యుత్ దీపాలు, డ్రైనేజీ వ్యవస్థను మెరుగుపరచాలని అదేవిధంగా మున్సిపల్ పార్కులకు కబ్జాలకు గురైతున్నాయని పార్కులను కాపాడాలని కరోనా సమయంలో ప్రాణాలకు తెగించి పట్టణ పరిశు భ్రత కోసం పనిచేస్తున్న మున్సిపల్ కార్మికులకు జీవో 60 ప్రకారం కనీస వేతనం అమలు చేయాలని జనాభా కనుగుణంగా మున్సిపల్ కార్మికులకు పని భారాన్ని తగ్గించి కొత్తవారిని తీసుకోవాలని మున్సిపల్ కార్మికుల చనిపోయిన వారి కుటుంబంలో కొత్తవారిని తీసుకోవాలని చైర్పర్సన్ ను కోరారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా కార్యదర్శి కే శ్రీనివాస్, తెలంగాణ మైనార్టీ హక్కుల పోరాట సమితి తాండూర్ నియోజకవర్గ ఇన్చార్జి ఎండి సాదిక్, ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ హక్కుల పోరాట సమితి అధ్యక్షులు కే చంద్రయ్య,కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి ఉప్పల్ మల్కయ్య, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు బుగ్గప్ప, ఎమ్మార్పీఎస్ తాండూర్ పట్టణ అధ్యక్ష బలరాం, సిహెచ్ రవికుమార్, మండల నాయకులు ఎండి మగ్దుమ్, వాసే ఎండీ సమీద్దీన్, సిఐటియు తాండూరు మండల కన్వీనర్ జైపాల్, మున్సిపల్ కార్మికుల వర్కింగ్ ప్రెసిడెంట్ నరేష్, శ్రీకాంత్వై, రాములు,రఘుపతి, ప్రకాష్, తానేష్ఎం, ఎల్లప్ప, రాజు, కురువ సంఘం అధ్యక్షులు జై బాలప్ప పాల్గొన్నారు.



# నూతనంగా గెలుపొందిన కౌన్సిలర్ ని సన్మానించిన గల్ఫ్ గంగపుత్ర ఐక్యత సంక్షేమ సంఘం




జగిత్యాల, ఫిబ్రవరి 24,(ప్రజాధర్బార్)జగిత్యాల మున్సిపల్ ఎన్నికల్లో 27వ వార్డ్ కౌన్సిలర్ గెలిచిన జుంబర్తి గంగాలక్ష్మి రాజ్ కుమార్ లను గల్ఫ్ గంగపుత్ర ఐక్యత సంక్షేమ సంఘం సహయ నిధి ఫౌండేషన్ జగిత్యాల వాణినగర్ ఆఫీసులో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా గంగపుత్ర ఐక్యత సంక్షేమ సంఘం సహాయ నిధి ఫౌండేషన్ వ్యవస్థాపకులు సముద్రాల తిరుపతి శాలువా కప్పి పుష్పగుచ్ఛం అందజేసి అభినందనలు తెలిపారు. ఈ మున్సిపాలిటీ ఎన్నికల్లో మన గంగపుత్రులు విజయం సాధించడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ, ప్రజలు మీ మీద ఉంచిన విశ్వాసాన్ని నిలబెట్టుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో గల్ఫ్ గంగపుత్ర ఐక్యత సంక్షేమ సంఘం సహాయనిధి ఫౌండేషన్ ఆరేపల్లి అధ్యక్షులు బింగి నరసయ్య, తెలంగాణ గంగపుత్ర ఐక్యత సంక్షేమ సంఘం జగిత్యాల జిల్లా అధ్యక్షులు ఆర్మూల ఉమేందర్ చైర్మన్ కల్లెడ నరసింహరాజు తెలంగాణ గంగపుత్ర ఐక్యత యువజన సంక్షేమ సంఘం మంచిర్యాల జిల్లా అధ్యక్షులు పల్లికొండ తిరుపతి లు సన్మానించారు.

# శ్రీ అభయాంజనేయ స్వామి జాతరలో పాల్గొన్న నాగజ్యోతి

మంగపేట, ఫిబ్రవరి 24 ( ప్రజాదర్బార్):ములుగు జిల్లా కన్నాయిగూడెం మండలం భూపతిపూర్ లో వెలిసియున్న శ్రీ అభయాంజనేయ స్వామి జాతర సందర్భంగా మంగళవారం ఆలయ కమిటీ ఆహ్వానం మేరకు జాతరకు హాజరై న ములుగు జిల్లా మాజీ చైర్మన్, బిఆర్ఎస్ ములుగు నియోజకవర్గ ఇన్చార్జి బడే నాగజ్యోతి హాజరై మొక్కులు చెల్లించుకున్నారు.ఈ సందర్భంగా నాగజ్యోతి మాట్లాడుతూ అభయాంజనేయ స్వామి దీవెనలు ములుగు నియోజకవర్గ ప్రజలందరిపై ఉండాలని ఆ దేవున్ని కోరుకున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచులు కావిరి చిన్నికృష్ణ, చెర్ప కమల, ఆలం రాంబాబు, మాజీ ఎంపీటీసీ మాదారి రామయ్య, జిల్లా నాయకులు మాచర్ల నాగేశ్వరరావు, బెడిక రమేష్, బట్ట నాగేందర్, యూత్ అధ్యక్షుడు నరెడ్ల అశోక్, నాయకులు సునారికాని సుధాకర్, జనగాం రవీందర్, పీర్ల బిక్షపతి, కేశవరావు తదితరులు పాల్గొన్నారు.



# ప్రజా తీర్పును తట్టుకోలేక మాపై ఆరోపణలు

**- 45 రోజుల్లోనే మా ఎమ్మెల్యే ను తాండూర్ ప్రజలు గెలిపించారు - మచ్చలేని నాయకుడు మా ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి - మాజీ ఎమ్మెల్యే ఫ్రస్టేషన్ లో మాపై బురద జల్లే ప్రయత్నం చేస్తున్నారు -మున్సిపల్ చైర్ పర్సన్ నీరజ బాల్ రెడ్డి**




తాండూర్ ఫిబ్రవరి 24 (ప్రజా దర్బార్) మున్సిపల్ ఎన్నికల్లో తాండూరు ప్రజల ఇచ్చిన తీర్పును జీర్ణించుకోలేక మాజీ ఎమ్మెల్యే తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని మున్సిపల్ చైర్పర్సన్ నీరజ బాల్ రెడ్డి అన్నారు. మాజీ ఎమ్మెల్యే రోహిత్ రెడ్డి ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి పై చేసిన వ్యాఖ్యలను ఖండించారు. తాండూర్ ప్రజలు ఎమ్మెల్యే, ఎంపీ, సర్పంచ్ మున్సిపల్ ఎన్నికల్లో టిఆర్ఎస్ పార్టీకి బుద్ధి చెప్పారని అన్నారు. కాంగ్రెస్ పార్టీకి ప్రజలు ఊహించని మెజార్టీతో కాంగ్రెస్ కు విజయనందించారని గత పాలకులు కేవలం మున్సిపల్ లో ఆరోపణలతోనే సరిపెట్టారని కౌన్సిల్ సమావేశాన్ని సైతం నిర్వహించని చరిత్ర మీదని ఎద్దేవా చేశారు. గత మున్సిపల్ హయంలో పాలన పడకేసిందని గుర్తు చేశారు. మా ఎమ్మెల్యే అలా కాకుండా మూడుసార్లు హ్యాట్రిక్ విజయాన్ని సాధించిన అనుభవం గల అభ్యర్థులను మున్సిపల్ చైర్ పర్సన్, వైస్ చైర్మన్ లాగా ఎన్నుకున్నారని అన్నారు. అన్న మనోహర్ రెడ్డి ఆశీర్వాదంతో తాండూర్ని అభివృద్ధి పథంలో నిలుపుతామన్నారు. మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ 41% ఓట్లు సాధించగా బీఆర్ఎస్ 21 శాతం తోటే సరిపెట్టుకుందని బిజెపి గల్లంతయిందని అన్నారు. తాండూరు ప్రజలు 45 రోజుల్లోనే మనోహర్ అన్నను మిమ్మల్ని కాదని ఎమ్మెల్యేగా గెలిపించారని అన్నారు. రెండేళ్ల కాలంలో మా ఎమ్మెల్యే అనేక అభివృద్ధి పనులు చేపట్టి ప్రజల గుండెల్లో నిలుచారని అన్నారు. స్వలాభం కోసం పార్టీలు మారే మిమ్మల్ని ప్రజలు తిరస్కరించారని మచ్చలేని నాయకుడు మా మనోహర్ అన్న అని అన్నారు. కౌంటింగ్ హాల్ దగ్గర పోలీసు అధికారులపై చేయి చేసుకోవడంతోనే పోలీస్ అధికారులు కేసులు నమోదు చేశారని దాంతో మా ఎమ్మెల్యేకు ఏం సంబంధం అంటూ ప్రశ్నించారు. ఇప్పటికైనా ప్రజాతీర్పును గౌరవించి అభివృద్ధికి సహకరించాలని కోరారు. అనంతరం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు అబ్దుల్ రావు ఫ్, బాల్ రెడ్డి, సర్దార్ ఖాన్, ప్రభాకర్ గౌడ్, జుబేర్ లాలలు మాట్లాడుతూ పోలీస్ స్టేషన్ కు బెయిల్ కోసం రోహిత్ రెడ్డి మంది మార్బలంతో వెళ్లడం ఏంటని ప్రశ్నించారు. ఓడిపోయిన ఫ్రస్టేషన్లో రోహిత్ రెడ్డి మా ఎమ్మెల్యే పై ఆరోపణలు చేస్తున్నారని ఎద్దేవా చేశారు. తప్పు మీరు చేసి మాపై ఆరోపణలు చేయడం విడ్డూరంగా ఉందని అన్నారు. కాంగ్రెస్ పార్టీ పై గెలిచి బీఆర్ఎస్ వెళ్లిన చరిత్ర మాజీ ఎమ్మెల్యేదని 1600 వందల కోట్లతో అభివృద్ధి చేశానని చెప్పుకుంటున్నారని ఆభివృద్ధి కేవలం జీవోలకే పరిమితమైందని పేర్కొన్నారు. మా ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి హయంలోనే తాండూరు అభివృద్ధి పథంలో కొనసాగుతున్నదని స్పష్టం చేశారు. ప్రజలకు పూర్తి అవగాహన ఉందని ఎవరిని గెలిపించాలో వారికి తెలుసని ప్రజలు కాంగ్రెస్ పార్టీకే పట్టం కట్టారని అన్నారు. పార్టీలకతీతంగా తాండూర్ ని అభివృద్ధి చేయడమే మా ఎమ్మెల్యే లక్ష్యమని దౌర్జన్యాలు, పోట్లాటలు, అరాచకాలు చేసే సంస్కృతి మా ఎమ్మెల్యే ది కాదని ఈ సంస్కృతి మాజీ ఎమ్మెల్యే దేనిని తాండూరు ప్రజలందరికీ ఇది తెలుసని అన్నారు. . ముఖ్యంగా మైనార్టీలు మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని అక్కున చేర్చుకొని విజయాన్ని అందించారని ప్రజలు కాంగ్రెస్ పార్టీ వైపు ఉన్నారని తాండూరు గడ్డ కాంగ్రెస్ పార్టీ అడ్డా అని పేర్కొన్నారు. ప్రజలు గత రెండు సంవత్సరాలుగా మా ఎమ్మెల్యే పాలనను గమనిస్తున్నారని మా ఎమ్మెల్యే పనితీరు, దర్శనికత, ముందుచూపు, అభివృద్ధికే ప్రజలు జై కొట్టారని ఇప్పటికైనా ఆరోపణలు మాని అభివృద్ధికి సహకరించాలని కోరారు.

# రాజన్న సిరిసిల్ల జిల్లాలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల పనితీరుపై సమీక్ష సమావేశం



రాజన్న సిరిసిల్ల, ఫిబ్రవరి 24, ప్రజాదర్బార్ ప్రతినిధి :జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ రజిత సిరిసిల్ల గారి ఆధ్వర్యంలో మంగళవారం జిల్లా కార్యాలయంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్యాధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించబడింది. ఈ సందర్భంగా జిల్లా వైద్యాధికారి మాట్లాడుతూ ప్రమాదకర లక్షణాలు గల గర్భిణీ స్త్రీలను ముందుగానే గుర్తించి, వారికి అవసరమైన పరీక్షలు నిర్వహించి తగిన అవగాహన కల్పించాలన్నారు. గర్భిణీలకు వైద్యుల పర్యవేక్షణలో నిరంతర చెకప్‌లు చేయడంతో పాటు ఐరన్--ఫోలిక్ యాసిడ్ మాత్రలను అందజేయాలని సూచించారు. అలాగే సాధారణ ప్రసవాలు ప్రభుత్వ ఆసుపత్రుల్లోనే జరిగేలా ప్రజలను ప్రోత్సహించాలని వైద్యాధికారులకు దిశానిర్దేశం చేశారు. అదేవిధంగా, ఆరోగ్య కేంద్రాల ద్వారా అమలవుతున్న వివిధ పథకాల నిర్దేశిత లక్ష్యాలను సమయానికి పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ సమావేశంలో మాతా శిశు సంరక్షణ కార్యక్రమం అధికారి డాక్టర్ నాగేంద్రబాబు, డాక్టర్ సంపత్, డాక్టర్ రామకృష్ణ మరియు జిల్లాలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్యాధికారులు పాల్గొన్నారు.

# ఇంటర్ పరీక్షలకు సర్వం సిద్ధం

**- జిన్నారం కళాశాల ప్రిన్సిపల్ కళింగ కృష్ణ కుమార్**



జిన్నారం, ఫిబ్రవరి 24 (ప్రజాదర్బార్):సంగారెడ్డి జిల్లా జిన్నారం మున్సిపల్ కేంద్రంలోని జిన్నారం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో నేటి నుండి ప్రారంభం కానున్న ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షలకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు కళాశాల ప్రిన్సిపల్ కళింగ కృష్ణకుమార్ తెలిపారు. పరీక్షలు సజావుగా, ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకున్నామని ఆయన పేర్కొన్నారు. మంగళవారం కళాశాలలో ఏర్పాట్లను పరిశీలించిన అనంతరం ఆయన మాట్లాడుతూ, ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సరం మరియు ద్వితీయ సంవత్సరం పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులకు ప్రత్యేకంగా సౌకర్యాలు కల్పించినట్లు తెలిపారు. పరీక్ష కేంద్రంలో తాగునీరు, విద్యుత్ సరఫరా, సరిపడా బెంచీలు, ఫ్యాన్లు, పరిశుభ్రమైన తరగతి గదులు వంటి మౌలిక వసతులను అందుబాటులో ఉంచామని చెప్పారు. ఈ పరీక్ష కేంద్రంలో 228 ముందు విద్యార్థులు పరీక్షలకు హాజరవుతారని ఆయన అన్నారు. విద్యార్థులు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ప్రశాంతంగా పరీక్షలు రాసేలా ప్రత్యేక దృష్టి పెట్టినట్లు వివరించారు. అదే విధంగా పరీక్షల నిర్వహణలో భాగంగా సీసీ కెమెరాల పర్యవేక్షణ, ఇన్విజిలేటర్ల నియామకం, భద్రతా చర్యలు చేపట్టామని తెలిపారు. పరీక్షా కేంద్రానికి సమయాని కంటే 30 నిమిషాల ముందు చేరుకోవాలని, హాల్ టికెట్ మరియు అవసరమైన పత్రాలు తప్పనిసరిగా తీసుకురావాలని విద్యార్థులకు సూచించారు. నిబంధనలు పాటిస్తూ క్రమశిక్షణతో పరీక్షలు రాయాలని కోరారు. ఇంటర్మీడియట్ పరీక్షలు విద్యార్థుల భవిష్యత్తుకు కీలకమని పేర్కొంటూ, ఒత్తిడికి లోనుకాకుండా ఆత్మవిశ్వాసంతో పరీక్షలు రాయాలని ఆయన సూచించారు. ఇప్పటివరకు చేసిన చదువుపై నమ్మకం ఉంచుకుని ప్రశాంతంగా పరీక్షలను ఎదుర్కోవాలని విద్యార్థులకు శుభాకాంక్షలు తెలియజేశారు. పరీక్షల నిర్వహణలో అధ్యాపకులు, సిబ్బంది సమన్వయంతో పనిచేస్తున్నారని, పరీక్షలు విజయవంతంగా నిర్వహించేందుకు అన్ని చర్యలు తీసుకున్నామని వారు తెలిపారు.

# రాజన్న సిరిసిల్ల జిల్లాలో సి.పి.ఆర్ పై శిక్షణా కార్యక్రమం నిర్వహణ




సిరిసిల్ల టౌన్ , ఫిబ్రవరి 24, ప్రజాదర్బార్ : జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ రజిత సిరిసిల్ల గారి ఆధ్వర్యంలో మంగళవారం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయంలో రాష్ట్రీయ బాల స్వస్థ ఆరోగ్య కార్యక్రమం (ఆర్‌బిఎస్‌కే) వైద్యాధికారులు, ఆరోగ్య కార్యకర్తలు స్టాఫ్ నర్స్‌లకు సి.పి.ఆర్ (కార్డియాక్ పల్మనరీ రీసస్టిటేషన్) పై శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి మాట్లాడుతూ అత్యవసర పరిస్థితుల్లో సి.పి.ఆర్ ఎంతో కీలకమని తెలిపారు. గుండె ఆగినప్పుడు లేదా శ్వాసక్రియ నిలిచిపోయినప్పుడు వెంటనే స్పందించి సి.పి.ఆర్ చేయడం ద్వారా ప్రాణాలను కాపాడవచ్చని పేర్కొన్నారు. బాధితుడిని నేలపై సూటిగా పడుకోబెట్టి, ఛాతి మధ్యభాగంలో నిమిషానికి 100 నుంచి 120 సార్లు ఒత్తిడి ఇవ్వాలని, అనంతరం రెండు సార్లు నోటి ద్వారా శ్వాస అందించాలని సూచించారు. ఈ ప్రక్రియ ద్వారా మెదడు మరియు గుండెకు రక్త ప్రసరణ కొనసాగి వ్యక్తి ప్రాణాలను రక్షించవచ్చని వివరించారు. ఈ కార్యక్రమంలో ప్రోగ్రామ్ అధికారులు డాక్టర్ రామకృష్ణ, డాక్టర్ అనిత, డాక్టర్ వేణుమాధవ్,

# శ్రీ మహాలక్ష్మి ఆలయంలో పూర్ణాహుతి శాంతి కళ్యాణం



అల్వాల్, ఫిబ్రవరి 24 (ప్రజాదర్బార్) : అల్వాల్ సర్కిల్ భారతి నగర్‌లోని శ్రీ మహాలక్ష్మి దేవాలయంలో 6వ వార్షికోత్సవ బ్రహ్మోత్సవాలు నేటితో ఘనంగా ముగిశాయి. మంగళవారం ఉదయం సుప్రభాత సేవ, అనంతరం విశేష శ్రీలక్ష్మి మూల మంత్ర యాగం, పూర్ణాహుతి, శాంతి కల్యాణం నిర్వహించారు. తదుపరి తీర్థప్రసాద వితరణ చేపట్టి, మహా అన్నప్రసాద వితరణ కార్యక్రమాన్ని భక్తులకు నిర్వహించారు. ఆలయ కమిటీ సభ్యులు మాట్లాడుతూ భక్తుల సహకారం, కమిటీ సభ్యుల కృషితో మహాలక్ష్మి ఆలయం దినదినాభివృద్ధి చెందుతున్నదని తెలిపారు. ఈ బ్రహ్మోత్సవాల్లో భక్తులు అధిక సంఖ్యలో హాజరై అమ్మవారిని దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు సుధాకర్ రావు, రఘునాథ్ రెడ్డి, రవికుమార్, సుబ్రహ్మణ్యం, సూర్య ప్రకాష్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## సీఎం సహాయనిధి నిరుపేదలకు గొప్పవరం



ప్రజాదర్బార్, కుత్బుల్లాపూర్, ఫిబ్రవరి,24, కుత్బుల్లాపూర్ నియోజ కవర్గంలోని బాచుపల్లి కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో 280 డివిజన్ జగద్గిరిగుట్ట వాసులు రామోజు లక్ష్మి గత కొన్నిరోజులుగా అనారోగ్యంతో బాధపడుతు నిమ్స్ హాస్పిటల్ చికిత్స పొందుతున్నది చికిత్సకి సరిపడ్డ డబ్బులు లేక కుత్బుల్లాపూర్ నియోజక వర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి ని సంప్రదిం చగా వెంటనే స్పందించి రాష్ట్ర మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ద్వారా బాధితురాలికి శస్త్ర చికిత్స నిమిత్తం రూ. 2,00,000/- ల సీఎం సహాయనిధి - ఎల్వోసీ ని మంజూరి చేయించారు. రూ 2,00,000/- (రెండు లక్షల రూపాయలు సీఎంఆర్ఎఫ్ - ఎల్ఓసి మంజూరి పత్రాలను అనంత్ చారి కి కుత్బుల్లాపూర్ నియోజ కవర్గ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి అందజేశారు. డివిజన్ అధ్యక్షులు గణేష్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు నరేందర్ రెడ్డి, ఎల్లయ్య మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఆర్థిక ఇబ్బందులు తాళలేక మహిళ ఆత్మహత్య?

ప్రజా దర్బార్,మల్యాల/చొప్పదండి ఆర్థిక ఇబ్బందులు, అప్పుల ఒత్తిడి ఓ నిండు ప్రాణాన్ని బలితీసుకున్నాయి. తీసుకున్న అప్పు తీర్చలేక, ఎదురైన అవమానాన్ని భరించలేక ఓ మహిళ ఎస్సారెస్పీ కాలువలో దూకి ఆత్మహత్యకు పాల్పడిన ఘటన జగిత్యాల జిల్లాలో కలకలం రేపింది. కనగాలా అనూష (40). అనే మహిళ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి చెందిన అనూష కుటుంబం బతుకుదెరువు కోసం కొన్నేళ్ల క్రితం తెలంగాణకు వలస వచ్చింది. ప్రస్తుతం వీరు జగిత్యాల జిల్లా మల్యాల మండలం నూకపెల్లి అర్బన్ కాలనీలో నివాసం ఉ ంటున్నారు. గత కొంతకాలంగా సదరు కుటుంబం ఆర్థిక ఇబ్బందులతో సతమతమవుతోంది. ఈ క్రమంలో చేసిన అప్పులు తీర్చలేక ఒత్తిడికి లోనైనట్లు సమాచారం.

# ప్రజారోగ్యం గాలికి వదిలిన రేవంత్ సర్కార్..

**రేవంత్ రెడ్డికి ఫ్యూచర్ సిటీ పై ఉన్న ధ్యాస.. పేదలకు ప్రాణం పోసే హెల్త్ సిటీ పై లేదు.. - మాజీ మంత్రి హరీష్ రావు**



వరంగల్ ప్రజాదర్బార్ ఫిబ్రవరి 24, 2026 కమీషన్లు తెచ్చే రియల్ ఎస్టేట్ ఫ్యూచర్ సిటీ పైన ఉన్న ప్రేమ పేదల ప్రాణాలను నిలబెట్టే హెల్త్ సిటీ పైన తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి లేదని మాజీ మంత్రి బిఆర్ఎస్ వరంగల్‌లో నిర్మిస్తున్న సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి నిర్మాణ పనులను మాజీ మంత్రి, బీఆర్ఎస్ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ తన్నీరు హరీష్ రావు విమర్శించారు. వరంగల్ సెంట్రల్ జైలు ప్రాంతంలో నిర్మిస్తున్న సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి నిర్మాణ పనులను బిఆర్ఎస్ నాయకులతో కలిసి మంగళవారం పరిశీలించారు. అనంతరం ఆసుపత్రి నిర్మాణ పనుల్లో జరుగుతున్న ఆలస్యం పై అక్కడ ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ప్రజారోగ్యం పట్ల కాంగ్రెస్ ప్రభుత్వం అనుసరిస్తున్న తీరు పై ధ్వజమెత్తారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేద ప్రజల ఆరోగ్యం పట్ల కాంగ్రెస్ ప్రభుత్వానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి చిత్తశుద్ధి లేదని కావాలనే సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి పనులను జాప్యం చేస్తున్నారని దుయ్యబట్టారు. వెంటనే సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి పనులు పూర్తి చేసి ప్రారంభించకపోతే.. బీఆర్ఎస్ పక్షాన వరంగల్ గడ్డపైనే నిరాహారదీక్షకు దిగుతామణి హెచ్చరించారు. నాడు కేసీఆర్ హయాంలో ఉచితంగా గుండె ఆపరేషన్లు చేసిన ఎంజీఎం ఆసుపత్రి.. నేడు కాంగ్రెస్ పాలనలో ఎలుకలు, పందికొక్కులకు అడ్డాగా మారిందనీ అన్నారు. బీఆర్ఎస్ నాయకులపై కక్ష సాధింపులు, అక్రమ అరెస్టులు మానుకొని ఆసుపత్రి నిర్మాణం పూర్తి చేయడం మీద ముఖ్యమంత్రి దృష్టి పెట్టాలనీ సూచించారూ. ఫ్యూచర్ సిటీ అంటూ కమిషన్లు వచ్చే రీ రియల్ ఎస్టేట్ వ్యాపారం పైనఉన్న సోయి ప్రజల ఆరోగ్యాన్ని నిలబెట్టి హెల్త్ సిటీ పైన లేకపోవడం సిగ్గుచేటని అన్నారు. బీఆర్ఎస్ హయాంలోనే 24 అంతస్తుల స్లాబులు పూర్తయిన ఈ సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిని చూస్తుంటే బాధేస్తోందనీ 2024 దసరాకే ఇది ప్రారంభం కావాల్సిందనీ కేసీఆర్ ఉండి ఉంటే ఈపాటికి ప్రజలకు అందుబాటులోకి వచ్చేదనీ అన్నారు. కానీ కాంగ్రెస్ వచ్చాక పనులు అటకెక్కి, రెండు దసరాలు పోయి మూడో దసరా వస్తున్నా కదలడం లేదనీ. రేవంత్ రెడ్డికి ఫ్యూచర్ సిటీ, రియల్ ఎస్టేట్ వ్యాపారం, కాంట్రాక్టర్ల మీద ఉన్న శ్రద్ధ.. కేసీఆర్ కట్టిన ఈ హెల్త్ సిటీ మీద లేదనీ అన్నారు. ఫ్యూచర్ సిటీకి పెట్టిన శ్రద్ధలో 10 శాతం పెట్టినా ఈ పనులు ఎప్పుడో పూర్తయ్యేవనీ విమర్శించారు. రోగుల బంధువుల కోసం కేసీఆర్ ధర్మశాల నిర్మించాలని నిర్ణయిస్తే, కాంగ్రెస్ ప్రభుత్వం దాన్ని సగానికి సగం తగ్గించిందనీ రోడ్ నెట్వర్క్, ఎలివేషన్ వర్క్స్ అన్నీ తగ్గించేశారు. కేసీఆర్ కి మంచి పేరు వస్తుందనే అక్కసుతోనే ఈ నిర్లక్ష్యం అని ఈ హెల్త్ సిటీకి ఎన్ని నిధులు కావాలో బీఆర్ఎస్ ప్రభుత్వమే సమకూర్చి పెట్టిందనీ అన్నారు. కానీ మీరు డిజైన్ల మార్పు పేరుతో నిర్ణయాలు తీసుకోకపోవడం వల్లే ఆసుపత్రి ప్రారంభానికి నోచుకోవడం లేదనీ అన్నారు. జూన్ 2న ఆసుపత్రిని ప్రారంభిస్తామని చెప్తున్నారనీ 2000 పడకల ఈ ఆసుపత్రికి 2000 మంది నర్సులు, 1500 మంది డాక్టర్లు, 1000 మంది పారామెడికల్ సిబ్బంది కావాలనీ అన్నారు. ఇంతవరకు రిక్రూట్మెంట్ కు క్యాబినెట్ ఆమోదం తెలిపిందా? నోటిఫికేషన్ ఇచ్చారా? కనీసం సిబ్బంది లేకుండా హాస్పిటల్ ఎలా ప్రారంభిస్తారో చెప్పాలని డిమాండ్ చేశారు. పేపర్లలో చూస్తే 'ఓపీ సేవలు' ప్రారంభిస్తాం అని రాశారు. ఇది సూపర్ స్పెషాలిటీ హాస్పిటలా? లేక బస్తీ దవాఖానానా? ఓపీ చూడ్డానికి ఈ హాస్పిటల్ ఎందుకు? బీఆర్ఎస్ హయాంలో వరంగల్ గల్లీగల్లీలో బస్తీ దవాఖానాలు పెట్టాం. దీన్ని కూడా మరో బస్తీ దవాఖానా చేయకండనీ అన్నారు. వెంటనే ఎక్విప్మెంట్, సిబ్బంది నియామకం పూర్తి చేసి పూర్తిస్థాయిలో ఆసుపత్రిని ప్రారంభించాలి. లేదంటే బీఆర్ఎస్ పక్షాన ఇక్కడే నిరాహారదీక్షకు దిగుతాం. ఉత్తర తెలంగాణకు సంజీవని లాంటి వరంగల్ లో ఆరోగ్య శాఖ పరిస్థితి దయనీయంగా మారిందనీ దుయ్యబట్టారు. వరంగల్ మంత్రులకు, ఎమ్మెల్యేలకు అసలు సోయి ఉందా? ఎంజీఎం పరిస్థితి చూస్తే వార్తలు రాసి రాసి పత్రికా విలేకరులే విసిగిపోయారు కానీ వీళ్ళకి చీమ కుట్టినట్లు కూడా లేదని అన్నారు. రేవంత్ రెడ్డి ఎన్నోసార్లు వరంగల్ వచ్చినా ఒక్కసారైనా ఎంజీఎంను చూశారా? అని ప్రశ్నించారు. రెండున్నరేళ్లలో ఆరోగ్య మంత్రి అటువైపు వెళ్లారా? ఎంజీఎం ఇప్పుడు ఎలుకలు, పందికొక్కులకు నివాసంగా మారింది. వీల్ చైర్లు, స్ట్రెచర్లు, మంచాలు లేవు. టెస్టులకు మెటీరియల్ లేదనీ అన్నారు. బీఆర్ఎస్ హయాంలో ఎంజీఎంలో 250 గుండె ఆపరేషన్లు ఉచితంగా చేశాం. కానీ ఇప్పుడు ఆపరేషన్ థియేటర్లలో ఏసీలో నీళ్లు కారుతున్నాయని థియేటర్లనే మూసేశారు. రోగులను హైదరాబాద్ కు పంపిస్తున్నారు. మేము కేథలాబ్ లు, మూడు ఆక్సిజన్ ప్లాంట్లు ఏర్పాటు చేసి మీ చేతిలో పెడితే, వాటిని నడిపించే సత్తా కూడా మీకు లేదనీ ఆరోపించారు. ఎక్స్‌రే మిషన్లు పనిచేయవు. ఆయుష్ ఆసుపత్రిలో మందులు లేవు. ఎంజీఎంను తక్షణమే సమీక్షించి, అవుట్ సోర్సింగ్ ఉద్యోగులకు పెండింగ్ వేతనాలు చెల్లించాలనీ పాత కబుర్లనే తీపి కబుర్లుగా సీఎం చెప్తున్నారనీ ఖమ్మం జిల్లాలో మైసయ్య అనే రిటైర్డ్ ఎస్సై వైద్యానికి డబ్బులు లేక ప్రాణాలు కోల్పోయాడు. వెంటనే పీఆర్సీ అమలు చేసి, బకాయిలు చెల్లించండనీ అన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం ఉద్యోగులతో పాటు జర్నలిస్టులకు ఫ్రీ హెల్త్ స్కీమ్ తెచ్చింది. ఉద్యోగులకు 1% కంట్రిబ్యూషన్ తో, జర్నలిస్టులకు పూర్తిగా ఉచితంగా సేవలు అందించాలని నిర్ణయించాం. కానీ ఇప్పుడు ఈ ప్రభుత్వం జర్నలిస్టులను చూస్తేనే విసుక్కుంటోందనీకేసీఆర్ 100 కోట్లతో జర్నలిస్టుల సంక్షేమ నిధి ఏర్పాటు చేశారనీ కానీ కాంగ్రెస్ ప్రభుత్వం ఈ రెండు బడ్జెట్లలో జర్నలిస్టుల కోసం ఒక్క రూపాయి అయినా కేటాయించిందా? అని ప్రశ్నించారు. రెండున్నరేళ్లలో ఒక్కరికైనా కొత్త అక్రిడేషన్ కార్డ్ ఇచ్చారా? జర్నలిస్టులకు ఎలాంటి నిబంధనలు లేకుండా అక్రిడేషన్లు ఇవ్వాలనీ డిమాండ్ చేశారు. బీఆర్ఎస్ ప్రభుత్వం అమలు చేసినట్లుగా జర్నలిస్టుల యాక్సిడెంటల్ ఇన్సూరెన్స్ కు ప్రభుత్వమే ప్రీమియం చెల్లించాలనీ లేదంటే ప్రమాదవశాత్తు జర్నలిస్టులు మరణిస్తే వాళ్ల కుటుంబాలు రోడ్డున పడతాయనీ అన్నారు. ఎంప్లాయిస్ హెల్త్ స్కీమ్‌ను, జర్నలిస్టుల హెల్త్ స్కీమ్‌ను సమానంగా అమలు చేయాలని డిమాండ్ చేసారు. నిన్న వరంగల్‌లో కార్పొరేటర్లను, మొన్న బాల్క సుమన్‌ను, ఆమన్‌గల్లులో బీఆర్ఎస్ కార్యకర్తలను అక్రమంగా అరెస్టు చేశారు. కక్షలు కట్టడం కాదు, ముందు ఆసుపత్రి కట్టు రేవంత్ రెడ్డి అని సవాలు విసిరిరారుఆసుపత్రి పూర్తయితే కొన్ని వేల మంది పేదలకు వైద్యం దొరుకుతుంది. కేసీఆర్ మీద పడి ఏడ్వడం మానేసి, 20 లక్షల స్క్వేర్ ఫీట్స్ తో కడుతున్న ఈ ఆసుపత్రిని వెంటనే పూర్తి చేసి ప్రజలకు అంకితం చేయాలని డిమాండ్ చేస్తున్నాం అని అన్నారు. రాష్ట్రంలో నీటిపారుదల ప్రాజెక్టులను గాలికి వదిలేసి రైతులను పట్టించుకున్న పాపాన పోవడం లేదని హరీష్ రావు విమర్శించారు. దెబ్బకే సోయి వచ్చి ప్రాజెక్టుల పైన రివ్యూ నిర్వహిస్తున్నారని అన్నారు. మొన్న మేము దేవాదుల ప్రాజెక్టును సందర్శించినప్పుడు, సమ్మక్క బ్యారేజీలోని 10 మోటార్లలో కేవలం 6 మాత్రమే నడుస్తున్నాయని, రోజుకు 2700 క్యూసెక్కులు ఎత్తాల్సిన చోట 1700 క్యూసెక్కులు కూడా ఎత్తడం లేదని ఎత్తిచూపాం అని ాంగ్రెస్ నిర్లక్ష్యం వల్ల ప్రాజెక్టు ఏ విధంగా దెబ్బతింటుందో ప్రజల ముందు ఆ దెబ్బకు తెల్లారి ముఖ్యమంత్రి హడావిడిగా రివ్యూ చేసి అన్ని మోటార్లు నడపాలని ఆదేశించారు. ఇది బీఆర్ఎస్ విజయమే కాదు, రైతుల విజయం అని అన్నారు.

# రాష్ట్ర వ్యాప్తంగా మునిసిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ అరాచకం..

**- ప్రజా తీర్పును కాంగ్రెస్ అపహాస్యం చేస్తుంది.. - అధికారం ఎవరికీ శాశ్వతం కాదు.. - రాష్ట్రంలో వచ్చేది మా ప్రభుత్వమే... - అరాచకం చేస్తున్న వారికి మిత్తితో చెల్లిస్తాం... - బాల్క సుమన్ అక్రమ అరెస్ట్ తో బయపెట్టలేరు.. - బి ఆర్ ఎస్ వర్కింగ్ ప్రసిడెంట్ కేటీర్.. - ఆదిలాబాద్ జైల్లో బాల్క సుమన్ తో మూలాకత్...**

**ప్రజాదర్బార్, ఆదిలాబాద్ ప్రతినిధి 24:** రాష్ట్రవ్యాప్తంగా మున్సిపల్ ఎన్నికల్లో ఎన్ని అరాచకాలు కొనసాగుతున్నాయని, అందుకే కాంగ్రెస్, భారతీయ జనతా పార్టీకి ప్రజలు బుద్ధి చెప్పారని భారత రాష్ట్ర సమితి వర్కింగ్ ప్రసిడెంట్ కేటీఆర్ అన్నారు.గడిచిన మునిసిపల్ ఎన్నికల్లో మా పార్టీ అభ్యర్థులను బెదిరించడం, భయపెట్టడం,దాడులు చేయడం కాంగ్రెస్ పార్టీ చేసిందని..ఇదే కాకుండా ప్రజలు ఇచ్చిన తీర్పును అపహాస్యం చేసే విధంగా అనేక మున్సిపాలిటీల్లో కాంగ్రెస్ పార్టీ చేసిన అరాచకాలను, దుర్మార్గాలను మొత్తం రాష్ట్రం గమనించిందని పేర్కొన్నారు.మంచిర్యాల జిల్లా క్యాతన్‌పల్లి మున్సిపాలిటీలో మా పార్టీకి 10 స్థానాలు, మాతో పొత్తులో ఉన్న సిపిఐ పార్టీకి 4 స్థానాలు – మొత్తం 14 స్థానాలు వస్తే అధికారం చేజిక్కకుండా కాంగ్రెస్ పార్టీ అరాచకాలు చేసిందని,22 స్థాణాల్లో కేవలం ఏడు స్థానాలు గెలిచినా.. అప్రజాస్వామికంగా ఆ మున్సిపాలిటీని దక్కించుకునే అధికార దాహం, కక్కుర్తి కాంగ్రెస్ పార్టీ చూపించిందని ఆరోపించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సూచన మేరకు స్థానిక మంత్రి వివేక్ దురాగతాలు,అధికార యంత్రాంగం పూర్తిగా అరాచకంగా ప్రవర్తించి ప్రజలు ఇచ్చిన తీర్పును అపహాస్యం చేశారని మండిపడ్డారు.కేవలం అక్కడే కాకుండా రాష్ట్రంలో అనేక ప్రాంతాల్లో, ముఖ్యంగా రంగారెడ్డిలోని ఇబ్రహీంపట్నం వంటి చోట్ల కూడా ఇదే రకమైన అరాచకాన్ని కాంగ్రెస్ పార్టీ చేసిందని,అయితే క్యాతన్‌పల్లిలో ఎన్ని ప్రలోభాలకు గురిచేసినా మా 14 మంది కౌన్సిలర్లు కాంగ్రెస్ పార్టీకి లొంగకుండా నిలబడితే, మా పార్టీ మహిళా కౌన్సిలర్ల మీద కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్లు అసభ్యంగా ప్రవర్తించి దాడికి దిగినా అక్కడ ఉన్న మంత్రి గానీ, ఎంపీ గానీ నవ్వుకుంటూ చూశారు..కానీ నిలువరించే ప్రయత్నం చేయలేదన్నారు. ఇంత దిగజారుడు రాజకీయం బహుశా దేశ చరిత్రలో ఎక్కడ కూడా జరిగి ఉండదన్నారు.మరోవైపు జనగామలో కూడా దళిత మహిళా కౌన్సిలర్‌ను చేయి పట్టి బలవంతంగా గుంజి, చిల్లరగా ప్రవర్తించారని,అయితే క్యాతన్‌పల్లి మున్సిపాలిటీలో కాంగ్రెస్ అరాచకాలను, అధికారుల అక్రమాలను ప్రశ్నిస్తే మా మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ తో పాటు మాజీ ఉమ్మడి జిల్లా జడీపీ ఉపాధ్యక్షులు మూల రాజిరెడ్డిని, ఇంకొంతమంది పార్టీ నేతలను అరెస్ట్ చేసి ఆదిలాబాద్ సెంట్రల్ జైలుకు తరలించారని అన్నారు. అయితే అరాచకాలను అడ్డుకున్నందుకే మా పార్టీ నాయకుల పైన అక్రమ కేసులు పెట్టిన కాంగ్రెస్ ప్రభుత్వం మరి సొంత పార్టీ నాయకులు మాజీ ఎమ్మెల్యే జగ్గారెడ్డి కానీ, బీజేపీ ఎంపీ అరవింద్ కానీ అడ్డగోలుగా బూతులు తిట్టిన,బట్టలు ఊడదీసి కొడతా అన్న, ఈడియట్ అంటూ యూజ్ లెస్ ఫెలో అంటూ మాట్లాడిన పోలీస్ లు ఎలాంటి కేసులు పెట్టలేదన్నారు.అయితే రాష్ట్ర డీజీపీ ఒక పార్టీకి ఒక న్యాయం, కాంగ్రెస్ – బీజేపీకి ఇంకో న్యాయం అన్నట్లు వ్యవహరిస్తున్నారని,కాంగ్రెస్ పార్టీ, బీజేపీ పార్టీ నాయకుల అరాచకాలు డీజీపీకి కనిపించడం లేదా అని కేటీఆర్ ప్రశ్నించారు. మరోవైపు క్యాతన్‌పల్లి మున్సిపాలిటీలో ఒక్కొక్కరికి మూడు కోట్ల రూపాయల డబ్బులు ఆశ చూపినా నిజాయితీ కలిగిన బిడ్డలుగా కౌన్సిలర్లు లొంగలేదన్నారు. మీ పైసలు వద్దు, ఖచ్చితంగా మా నాయకుడు కేసీఆర్ వెంట ఉంటాం, మా సోదరుడు సుమన్ వెంట ఉంటామంటూ అండగా నిలబడ్డారని గుర్తు చేశారు. ఇంత బలంగా నిలబడిన మా పార్టీ కౌన్సిలర్లకు, పొత్తు ధర్మానికి అనుగుణంగా నిలబడిన సిపిఐ నాయకులకు ధన్యవాదాలు తెలియజేశారు.అయితే సుమన్‌ని జైల్లో పెట్టి పైశాచిక ఆనందం పొందుతున్న వాళ్ళకి ఒక్కటే చెబుతున్నానని... సుమన్‌కి ఇవాళ జైలుకు పోవడం కొత్త కాదని,ఉద్యమ కాలంలో అనేకసార్లు జైలుకు పోయిండని, ఆరు నెలలకు పైగా వివిధ సందర్భాల్లో జైల్లో ఉన్నాడని గుర్తుచేశారు. పోలీసుల అరాచకాలు, పోలీస్ స్టేషన్లు అయితే లెక్కలో లేనంత గొప్పగా పోరాటం చేసిండని, అలాంటిది రేవంత్ రెడ్డి ఈ అక్రమ కేసుతో మా నాయకుడిని భయపెట్టిస్తామంటే ఎవరూ భయపడరని తెలియజేశారు.అయితే ఒక్కటి మాత్రం గుర్తు పెట్టుకో రేవంత్ రెడ్డి అంటూ.. మళ్ళీ నువ్వు చిప్పకూడు తినే టైం వస్తుందని హెచ్చరించారు.తప్పకుండా ఆ రోజు నువ్వు తగిన శిక్షను అనుభవిస్తావని అన్నారు.రాష్ట్ర డీజీపీ శివధర్ రెడ్డి కూడా పెద్ద పెద్ద సినిమా డైలాగులు కొట్టినాడని – రెడ్ బుక్ ఉండదు, పింక్ బుక్ ఉండదు, కాకి బుక్ ఉంటుందని,మరి ఈరోజు కాకి బుక్ ఎక్కడికి పోయింది..? మీ పోలీసులను యూజ్ లెస్ ఫెలో అన్న, బట్టలు ఊడదీసి కొడతా అన్న కేసు ఎందుకు పెట్టడం లేదు..? రాష్ట్రంలో కాంగ్రెస్, బీజేపీ కేంద్రంలో అధికారంలో ఉంది కాబట్టి వాళ్లకు ఒక నీతి, ప్రతిపక్షంలో ఉన్నాము కాబట్టి మాకు ఒక నీతి అనే విషయాన్ని డీజీపీ తెలియజేయాలి. డీజీపీ గానీ, రేవంత్ రెడ్డి గానీ అధికారం ఎవడికీ శాశ్వతం కాదన్న విషయాన్ని గుర్తు పెట్టుకోవాలన్నారు. రానున్న రెండు సంవత్సరాల్లో కేసీఆర్ ముఖ్యమంత్రి అవుతారు, రాష్ట్రంలో గులాబీ జెండా ఎగురుతుంది. కచ్చితంగా మీ అరాచకాలకు అప్పుడు తగిన శిక్షను అనుభవిస్తారని హెచ్చరికలు చేశారు.ఈరోజు చట్టాలను, ప్రజాస్వామ్యాన్ని, న్యాయాన్ని,రాజ్యాంగాన్ని తుంగలో తొక్కే ప్రతి ఒక్కరిని వదిలిపెట్టకుండా ఎక్కడున్నా పట్టుకొని కచ్చితంగా శిక్షిస్తాం అని హెచ్చరించారు.ఇక ఎలక్షన్ కమిషన్ కూడా ప్రజాస్వామికంగా, రాజ్యాంగబద్ధంగా పనిచేయాలని విజ్ఞప్తి చేస్తున్నాం. వెంటనే క్యాతన్‌పల్లి, ఇబ్రహీంపట్నం, ఖానాపూర్‌లో ఎన్నికలు నిజాయితీగా, పారదర్శకతగా పెట్టాలి. సీసీ కెమెరాల మధ్య సీనియర్ అధికారుల పర్యవేక్షణలో ఎన్నికలు జరగనివ్వండి, గెలిచిన వాళ్లను ప్రమాణ స్వీకారం చేయనియ్యండి. రాష్ట్రంలోని కొంతమంది పోలీసులు కూడా కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల కన్నా దారుణంగా పనిచేస్తున్నారని, అలాంటి వాళ్ళు అవసరమైతే కాంగ్రెస్ కండువాలు కప్పుకుని పనిచేయాలని హెచ్చరిస్తున్నామని అన్నారు. ఎవరు ఎవరైతే తప్పులు చేశారో.. వాళ్ళందరినీ గుర్తుంచుకొని కచ్చితంగా వాళ్లను వదిలిపెట్టేది లేదని, మా ఎమ్మెల్యే ఆదివాసీ బిడ్డ కోవ లక్ష్మి పైన కూడా అక్రమంగా కేసు పెట్టారని, నిజాయితీగా పని చేసి, ప్రజాస్వామికంగా ప్రజల తీర్పును గౌరవించేలా కాపాడుకోవడమే ఆమె చేసిన పని తప్పా..? ఇలా అడ్డగోలుగా, అక్రమ కేసులు పెడుతున్న ప్రతి ఒక్కరూ రానున్న రోజుల్లో శిక్ష అనుభవించక తప్పదు. ఈ మొత్తం మున్సిపల్ ఎన్నికల దుర్మార్గాలను ఎలుగెత్తి బయటకు తీసుకువచ్చిన మీడియాకి, సోషల్ మీడియాలో బలంగా మా పార్టీ తరపున పనిచేసిన సోషల్ మీడియా వారియర్లకు, ప్రజలకు ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలియజేశా రు.సుమన్, పార్టీ నాయకుల బెయిల్ కోసం న్యాయస్థానాలను, పార్టీ లీగల్ న్యాయస్థానాల్లో ప్రభుత్వ అరాచకాలను ఎదిరిస్తున్నదని,న్యాయ నిపుణులు, మా లీగల్ టీమ్ అంతా ఉన్నారని.. మాకు న్యాయస్థానాల మీద నమ్మకం ఉందని,. కోర్టు తప్పకుండా ప్రజాస్వామ్యాన్ని కాపాడుతుందని నమ్ముతున్నాం అని... తప్పు చేసిన వాళ్ళని శిక్షించాలని కోరారు.ఇందులో అదిలాబాద్ ఇన్చార్జి,మాజీ మంత్రి జోగు రామన్న,బోత్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్, ఎమ్మెల్యే ప్రశాంత్ రెడ్డి, ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి, ఎమ్మెల్యే గంగుల కమలాకర్, ఎమ్మెల్యే సంజయ్ కల్వకుంట్ల,ఎమ్మెల్యే కె.పి. వివేకానంద గౌడ్, ఎమ్మెల్య గ్యాదరి కిషోర్, మాజీ ఎమ్మెల్యే,గొంగిడి సునీత, మాజీ ఎమ్మెల్యేలు జీవన్ రెడ్డి,నాయకులు జాన్సన్ నాయక్,ఖానాపూర్ నియోజకవర్గ ఇంచార్జ్ గెల్లు శ్రీనివాస్,మాజీ చైర్మన్ తుంగ బలు సతీశ్,పల్ల ప్రవీణ్,నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## హామీలు గాల్లో... రైతుబంధు గల్లంతు

**- నామాపురం మాజీ ఎంపీటీసీ సరిత నగేష్ తీవ్ర ఆగ్రహం**




**మునుగోడు/మర్రిగూడ 24 ఫిబ్రవరి ప్రజాదర్బార్** తెలంగాణ రైతాంగానికి వెన్నుదన్నుగా నిలిచిన రైతుబంధు పథకాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం వ్యవస్థబద్ధంగా నిర్వీర్యం చేస్తోందని నామాపురం మాజీ ఎంపీటీసీ సరిత నగేష్ తీవ్రంగా మండిపడ్డారు.రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుంచే రైతుబంధుపై నిర్లక్ష్య ధోరణి అవలంబిస్తోందని వారు ఆరోపించారు. అధికారంలోకి వచ్చిన రెండేళ్లలో ఒక్కసారి మాత్రమే రైతుబంధు ఇచ్చి, అదీ ఎన్నికల ఓట్ల కోసం మాత్రమే విడుదల చేయడం రైతుల పట్ల ప్రభుత్వ వైఖరికి నిదర్శనమన్నారు.డిసెంబర్‌లో ఇవ్వాల్సిన రెండవ దఫా రైతుబంధుపై రోజుకో మాట, పూటకో మీడియా లీక్ ఇస్తూ రైతులను మభ్యపెట్టారని విమర్శించారు. మున్సిపల్ ఎన్నికల తర్వాత ఇస్తామని, నాట్లు పూర్తయ్యేలోపు వేస్తామని చెప్పిన హామీలన్నీ అబద్ధాలేనని ఇప్పుడు స్పష్టమైందన్నారు.ఎన్నికలు పూర్తై, పొలాల్లో నాట్లు ముగిసిన తర్వాత జరిగిన కేబినెట్ సమావేశంలో రైతుబంధు అంశం ప్రస్తావనకే రాకపోవడం --- ఈ పథకాన్ని చంపేయాలనే నిర్ణయానికి కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిందని స్పష్టం చేస్తోందన్నారు.భారత రాష్ట్ర సమితి హయాంలో రైతుబంధు ద్వారా ప్రతి ఎకరాకు పెట్టుబడి సాయం అందించి రైతులను ఆత్మగౌరవంతో నిలబెట్టిందని గుర్తు చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతుబంధును రద్దు చేయాలనుకుంటే దాక్కుని రాజకీయాలు చేయకుండా బహిరంగంగా ప్రకటించాలని, రైతులను మోసం చేయడం వెంటనే ఆపాలని డిమాండ్ చేశారు.రైతుబంధుపై వెంటనే స్పష్టత ఇవ్వకపోతే రైతులతో కలిసి రాష్ట్రవ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలు చేపడతామని, కాంగ్రెస్ రైతు వ్యతిరేక విధానాలను ప్రజల్లోకి బలంగా తీసుకెళ్తామని సరిత నగేష్ హెచ్చరించారు.

## వృద్ధులను ఆదుకుందాం

**- డాక్టర్ కాప మురళీకృష్ణ**



వైరా //ఫిబ్రవరి 24: ప్రజా దర్బార్ వయసు పైబడిన నిరుపేద వృద్ధులను ప్రతి ఒక్కరు ఆదుకోవాలని వృద్ధాప్యంలో వారికి చేయూతనందించాలని ఫాస్ట్ జిల్లాగవర్నర్ డాక్టర్ మురళీకృష్ణ పేర్కొన్నారు. వైరాలోని గొల్లపూడి లో ఉన్న విశ్వాస వృద్ధుల వసతి గృహం నందు లయన్ ఉంద్రు శ్యాంబాబు తండ్రి అయిన ఉంద్రు ఆనందరావు రెండవ వర్ధంతి సందర్భంగా వైరా లయన్స్ క్లబ్ గ్రేట్ విజన్ క్లబ్ ఆధ్వర్యంలో ఆనందరావు జ్ఞాపకార్థం వృద్ధాశ్రమంలో వృద్ధులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు అనంతరం ఆయన మాట్లాడుతూ వృద్ధాశ్రమాలు ఉండటం బాధాకరమైన వృద్ధుల ను అత్యంత శ్రద్ధగా వారి ఆరోగ్య బాగోగులను ఆశ్రమ నిర్వాహకులు నిరంతరం పర్యవేక్షించాలని ఆయన సూచించారు వృద్ధాశ్రమంలో లయన్స్ క్లబ్ ద్వారా ప్రతి ఒక్కరు వృద్ధులకు చేయూతను అందించాలని ఈ సందర్భంగా తెలిపారు ఈ కార్యక్రమంలో 20 వార్డు కౌన్సిలర్ ఉంద్రు వరలక్ష్మి జిల్లా విజన్ ఐ కేర్ కోఆర్డినేటర్ ఉంద్రు శ్యామ్ బాబు జిల్లా కమిటీ సభ్యులు తోటకూర శ్రీకాంత్ గ్రేట్ విజన్ క్లబ్ వైస్ ప్రెసిడెంట్ జాలా మహాలక్ష్మి గ్రేట్ విజన్ క్లబ్ సెక్రటరీ గంగవరపు కిషన్ రాయి కోశాధికారి ఉయ్యూరు రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు

## శ్రీ కృష్ణవేణి టాలెంట్ స్కూల్లో ఘనంగా గ్రాడ్యుయేషన్ డే సంబరాలు




**జగిత్యాల, ఫిబ్రవరి 24,(ప్రజాధర్బార్)**జగిత్యాల పట్టణం బీట్ బజార్ లో గల శ్రీ కృష్ణవేణి టాలెంట్ స్కూల్లో మంగళవారం రోజు గ్రాడ్యుయేషన్ డే సంబరాలు చాలా అట్టహాసంగా నిర్వహించారు. ప్రిన్సిపల్ జ్యోతి మాట్లాడుతూ చిన్నారుల విద్య లో మొట్టమొదటగా జరిగే వేడుక అని చిన్నారులకు ఇది ఎంతో ప్రత్యేకంగా నిలుస్తుందని వారికి వారి జీవితంలో ఇది ఒక ప్రత్యేకమైన అనుభూతిగా మిగిలిపోతుందని తెలిపారు. కార్యక్రమంలో పిల్లల వేషధారణలు, వారి సాంస్కృతిక కార్యక్రమాలు, పలువురిని ఆకర్షించాయి. వారి చిన్ని చిన్ని ఉపన్యాసాలు ఎంతో ప్రత్యేకంగా నిలిచాయి.ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ జ్యోతి, కరస్పాండెంట్ రవీందర్ రెడ్డి ఉపాధ్యాయబృందం, ఫిరోజు, జానకీ రాము, దివ్య, ప్రపుల, స్వప్న , విద్యార్థులు, విద్యార్థుల యొక్క తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## ఇంటర్ వార్షిక పరీక్ష కేంద్రాల వద్ద నిషేధాజ్ఞలు అమలు

**--జిల్లా ఎస్పీ సంకీర్త్**



**భూపాలపల్లి ప్రజాదర్బర్ ప్రతినిధి ఫిబ్రవరి 24.** ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షల సందర్భంగా పరీక్ష కేంద్రాల వద్ద నిషేధాజ్ఞలు అమలు -- భూపాలపల్లి ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్ ఇంటర్మీడియట్ పరీక్షలు సజావుగా నిర్వహించేందుకు పరీక్ష కేంద్రాల వద్ద పటిష్టమైన పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశామని భూపాలపల్లి ఎస్పీ తెలిపారు. జిల్లా పరిధిలోని పరీక్ష కేంద్రాల వద్ద శాంతిభద్రతల రక్షణ లో భాగంగా సెక్షన్ 163 బిఎన్ఎస్ (144 సెక్షన్) అమలు చేయనున్నట్లు తెలిపారు.భూపాలపల్లి జిల్లా పరిధిలోని మొత్తం 08 పరీక్ష కేంద్రాల్లో(భూపాలపల్లి 02, కాటారం 02, చిట్యాల 02, మహాదేవపూర్ 01, తాడిచర్ల 01) తేది 25-02-2026 నుండి 18-03-2026 వరకు ఉదయం 09:00 గంటల నుండి మధ్యాహ్నం 12:00 గంటల వరకు పరీక్షలు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. పరీక్షల సమయంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందస్తు జాగ్రత్త చర్యలుగా ఈ నిషేధాజ్ఞలు అమలులో ఉంటాయని ఎస్పీ తెలిపారు. 1. పరీక్ష కేంద్రాల పరిసరాల్లో ముగ్గురు లేదా అంతకంటే ఎక్కువ మంది వ్యక్తులు గుమికూడరాదు. 2. సభలు, సమావేశాలు, ర్యాలీలు, ధర్నాలు నిషేధం. 3. పరీక్ష కేంద్రాల నుండి 500 మీటర్ల పరిధిలోని అన్ని జిరాక్స్ కేంద్రాలు తేది 25-02-2026 నుండి 18-03-2026 వరకు ప్రతిరోజూ ఉదయం 06:00 గంటల నుండి మధ్యాహ్నం 02:00 గంటల వరకు మూసివేయాలని ఎస్పీ ఆదేశించారు.ఎవరైనా ఈ ఉత్తర్వులను అతిక్రమిస్తే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోబడుతాయని ఎస్పీ హెచ్చరించారు.

## నేటి నుండి ఇంటర్ పరీక్షలు ప్రారంభం

**- విద్యార్థులకు ఆల్ ది బెస్ట్ చెప్పిన జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ**



**భూపాలపల్లి ప్రజాదర్బర్ ప్రతినిధి ఫిబ్రవరి 24.** నేటి నుండి ప్రారంభం కానున్న ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షలకు హాజరవుతున్న విద్యార్థులకు జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అల్ ది బెస్ట్ తెలిపారు. విద్యార్థులు ఎలాంటి ఆందోళనకు గురికాకుండా, ఆత్మవిశ్వాసంతో పరీక్షలకు హాజరై తమ ప్రతిభను చాటాలని సూచించారు.పరీక్షలు విద్యార్థుల భవిష్యత్తుకు ఒక ముఖ్యమైన దశ అని పేర్కొన్నారు. క్రమశిక్షణ, సమయపాలనతో పరీక్షా కేంద్రాలకు ముందుగానే చేరుకోవాలని సూచించారు. హాల్ టికెట్ వెంట తీసుకెళ్లాలని తెలిపారు.జిల్లా యంత్రాంగం తరఫున పరీక్షలు ప్రశాంతంగా, సజావుగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు తెలిపారు. పరీక్షా కేంద్రాల వద్ద తాగునీరు, విద్యుత్, వైద్య సదుపాయాలు, భద్రతా ఏర్పాట్లు కల్పించినట్లు తెలిపారు. విద్యార్థులు ఎలాంటి వత్తిడికి గురికావొద్దని, తల్లిదండ్రులు విద్యార్థులకు మానసిక ధైర్యం కల్పించి, ఒత్తిడి లేకుండా పరీక్షలకు పంపాలని సూచించారు.విద్యార్థులందరూ ఉత్తమ ఫలితాలు సాధించి జిల్లా, రాష్ట్రానికి మంచి పేరు తీసుకురావాలని జిల్లా కలెక్టర్ ఆకాంక్షించారు.ఏదేని సలహాలు, సందేహాలకు అలాగే పరీక్షా కేంద్రాల సమాచారం కొరకు కలెక్టరేట్ నందు ఏర్పాటు చేసిన కంట్రోలు రూము నంబర్లు ఉదయం 8 నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు 9705299368, మధ్యాహ్నం 2 గంటల నుండి రాత్రి 8 గంటల వరకు పనిచేసే 8008878060 నంబరుకు కాల్ చేయాలని ఆయన తెలిపారు.

## ఆడపిల్లల రక్షణ మనందరి బాధ్యత: సిడిపివో మమత





**మిర్యాలగూడ ఫిబ్రవరి 24 (ప్రజా దర్బార్):**-మిర్యాలగూడ మండల ప్రజా పరిషత్ మండలం ప్రజా పరిషత్ కార్యాలయంలో సిడిపిఓ మమత ఆధ్వర్యంలో మంగళవారం “బేటి బచావో- బేటి పడావో “కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ. బాల్యవివాహాల నిర్మూలనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని అన్నారు. ఆడపిల్లలను కాపాడుకోవడం మన అందరి బాధ్యత అని, వారి చదువు కోసం ప్రభుత్వం అనేక సదుపాయాలు కల్పిస్తుందని తెలిపారు. అక్రమ దత్తత, బాల్యవివాహాలు చట్టరీత్య నేరమని హెచ్చరించారు.భ్రూణ హత్యలు, శిశు విక్రయాలు జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో ఎమ్మార్వో శ్రీనివాస్, ఎంపీడీవో శేషగిరి శర్మ, మండల వైద్యాధికారి డాక్టర్ మొయినుద్దీన్, మండల విద్యాధికారి ధర్మానాయక్, ఏపిఎం దిలీప్ ,నిజాముద్దీన్ , కార్మిక అధికారి శేషారత్నం జిల్లా బాలల పరిరక్షణ విభాగం రమణి, పోలీస్ లు పిసి ఉష, అరుణ, ఐసిడిఎస్ సూపర్ వైజర్ లు రాధిక, వాణి ,నిహారిక తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే కుంభం ను మర్యాదపూర్వకంగా కలిసిన పాలకవర్గం



**యాదాద్రి బీబీనగర్ ప్రజాదర్బార్ ఫిబ్రవరి 24 :** భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి ని బీబీనగర్ మండల పరిధిలోని పడమటి సోమారం గ్రామ పాలకవర్గం మంగళవారం మర్యాదపూర్వకంగా కలిసి పలు గ్రామ అభివృద్ధి పనులపై చర్చించి, గ్రామ అభివృద్ధి కి సహకరించాలని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ బద్దం అంజయ్య, ఉపసర్పంచ్ తంతరపల్లి ప్రదీప్ గౌడ్, వార్డు సభ్యులు ఆల్వా లింగారెడ్డి, ఆముదాల సదానందం, ఎండి రేష్మ ఉస్మాన్, దేశం శ్రీనివాస్ గౌడ్, ఆల్వా పుష్పమమ్మ బాలరెడ్డి, దాసరి నాగలక్ష్మి కృష్ణ, నూనె అమృత, రాములు తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి సీనియర్ నాయకుడు అరుల్ రాజును కలిసిన డి వెంకటేష్



**అల్వాల్, ఫిబ్రవరి 24 :** బిజెపి సీనియర్ నాయకుడు పి.ఎల్. అరుల్ రాజ్ పుట్టినరోజు సందర్భంగా మంగళవారం ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసిన బీజేపీ సీనియర్ నాయకుడు దండుగుల వెంకటేష్ కేక్ కట్ చేసి, శాలువాతో సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అరుల్ రాజ్ ఆయురారోగ్యాలతో, దీర్ఘాయుష్షుగా జీవించాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో బిజెపి నాయకులు అజయ్ రెడ్డి, మల్లికార్జున్, రాజిరెడ్డి, అజిత్, పద్మిని, మాచర్ల శ్రీనివాస్, కరుణశ్రీ, తదితరులు ఉ

# భయంకరమైన వ్యాధిలా కుల వివక్షలి

**- చిన్నారి మృతి పట్ల నివాళులర్పించిన నాయకులు - కుమ్మెర నిందితులకు కఠిన శిక్షలు విధించాలి - ముస్తాబాద్ లో బహుజన కులాల డిమాండ్ - చదువుకున్నా కుల వివక్ష తగ్గడం లేదు**

**ముస్తాబాద్,ఫిబ్రవరి 24( ప్రజా దర్బార్)**రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండల కేంద్రంలోని చాకలి ఐలమ్మ విగ్రహం వద్ద రజక సంఘం అలాగే బహుజన సంఘాలు నిరసన చేపట్టడం జరిగింది. నాగర్‌కర్నూల్ జిల్లాలోని కుమ్మెర గ్రామంలో మల్లన్న జాతరలో రెడ్డి సామాజిక వర్గానికి చెందిన కొందరి దురహంకార కారణంగా కుల వివక్ష ఘటనలో చిన్నారి మృతి చెందడం పట్ల ఆగ్రహం వ్యక్తం చేస్తూ బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ మల్లన్న జాతరలో దర్శనానికి వెళ్లిన రజక కుటుంబం సభ్యుల పై రెడ్డి కులస్తులు కొందరు అహంకారంతో బీసీ,దళిత కుటుంబానికి చెందిన వారిపై అమానుషంగా దాడి చేసి రెండు నెలల పసికందు మరణానికి కారణమైన వాళ్లపై హత్యకేసుతో పాటు ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ యాక్ట నమోదు చేయించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. రాష్ట్రంలో ఇలాంటి ఘటనలు మళ్లీ జరగకుండా ఉండాలంటే బీసీ ఎస్సీ ఎస్టీలపై భౌతిక దాడులు భవిష్యత్తులో జరగకుండా నివారించాలంటే నిందితులను కఠినంగా శిక్షించాలని కోరుతూ... బాధిత కుటుంబమైన గణేష్, చంద్రకళలకు ప్రభుత్వపరంగా 50 లక్షలు రూపాయలు ఆర్థిక సాయం ప్రకటించాలన్నారు. ఈ కేసు ఘటనలో సంబంధం ఉన్న అందరనీ ఎలాంటి రాజకీయ ఒత్తిడిలకు తలగకుండా నిష్పక్షపాతంగా విచారణ జరిపించి బాధితులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ఆ బీసీ రజక కుటుంబానికి న్యాయం జరిగే వరకు బడుగు బలహీన వర్గాలు ఒక్కటిగా పోరాటం చేస్తామన్నారు. ఇలాంటి ఘటనలను అన్ని వర్గాల వారు కండించాలని కోరారు. జాతరకు దర్శనం కోసం వెళ్లిన రజక కుటుంబాన్ని గుడిలోకి ఎలా వస్తారని ప్రశ్నిస్తూ కులం పేరుతో అవమానించడమే కాకుండా దాడికి పాల్పడ్డారని ఆరోపించారు. ఈ ఘటనలో రెండు నెలల చిన్న పాప మృతి చెందడం అత్యంత దుర్ఘటనగా పేర్కొన్నారు. మన దేశంలో భయంకరమైన వ్యాధిలా కుల వివక్ష పెరుగుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. కుమ్మెర ఘటనకు బాధ్యులైన ఉపేందర్ రెడ్డి, శ్రీకాంత్ రెడ్డి, ఉంద్యాల శ్రీనివాస్ రెడ్డి, తుకారాం రెడ్డి, సతీష్ రెడ్డి, కన్ని రెడ్డి లపై కఠిన చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. దేశం అభివృద్ధి దిశగా ముందుకు సాగుతున్నప్పటికీ ఇంకా కుల వివక్ష కొనసాగడం బాధాకరమని మండిపడ్డారు. దేవుని ముందు అందరూ సమానమని, కుల ఆధారంగా



ఆంక్షలు విధించడం అన్యాయమని పేర్కొన్నారు. ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. మృతి చెందిన చిన్నారి కుటుంబానికి న్యాయం చేయడంతో పాటు కుటుంబ సభ్యుల్లో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం కల్పించాలని డిమాండ్ చేశారు. కులం పేరుతో ఎవరైనా వివక్షకు పాల్పడితే తీవ్రంగా ప్రతిఘటిస్తామని హెచ్చరించారు. అనంతరం స్థానిక పోలీస్ స్టేషన్లో వెనుక పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో రజక సంఘం మండల ఉపాధ్యక్షుడు ఆల్వాల వేణు, పట్టణ అధ్యక్షుడు శేరయ్య, జాతీయ బిసి యువజన సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శీలం స్వామి, బిసి జేఏసీ మండల అధ్యక్షుడు కొండ యాదగిరి, దీటి నర్సింలు,మనోహర్ బిక్షపతి,భూపతి,యాదగిరి, బాలయ్య,ఎస్టీ నాయకులు మధునాయక్ ,నర్సింహా నాయక్,దేవయ్య,అక్కరాజు పర్శరాములు, అనిల్, ఎమ్మార్పీఎస్ నాయకుడు మల్లన్న

## సోనియా గాంధీ నగర్ ఫేజ్ 1 కాలనీ సమస్యల పరిష్కారానికి కృషి

**- బొంతు శ్రీదేవి యాదవ్**



**నాచారం, ప్రజాదర్బార్, ఫిబ్రవరి 24:** చర్లపల్లి డివిజన్‌లోని సోనియా గాంధీ నగర్ కాలనీ ఫేజ్ 1 సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని బొంతు శ్రీదేవి యాదవ్ అన్నారు. చర్లపల్లి మాజీ కార్పొరేటర్ బొంతు శ్రీదేవి యాదవ్ మంగళవారం సోనియా గాంధీ నగర్ ఫేజ్ 1 కాలనీ వాసులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా కాలనీ ప్రజలు హై మాస్ట్ లైట్ పోలును ఏర్పాటు చేయాలని, అలాగే నోటరీ సమస్యల కారణంగా ఇళ్లకు సరైన హౌస్ నంబర్లు కల్పించాలని బొంతు శ్రీదేవి గారి దృష్టికి తీసుకువచ్చారు. ప్రజల సమస్యలను విన్న బొంతు శ్రీదేవి యాదవ్ , వాటి పరిష్కారం కోసం తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చి అనుకూలంగా స్పందించారు.

## ఆపదలో అండగా యువ సేవకుడు



**చేవెళ్ల, ఫిబ్రవరి 23(ప్రజాదర్బార్ :** చేవెళ్లకు చెందిన మంగలి శ్రీనివాస్ అనారోగ్యంతో బాధపడుతున్న విషయం తెలుసుకున్న యువ సామాజిక సేవకుడు అత్తెల్లి జగన్నాథ్ రెడ్డి మానవతా దృక్పథంతో ముందుకు వచ్చారు. ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న శ్రీనివాస్‌ను పరామర్శించి చికిత్సకు ఉపయోగపడేలా నగదు సహాయాన్ని అందజేశారు. ఈ సందర్భంగా జగన్నాథ్ రెడ్డి మాట్లాడుతూ, కష్టాల్లో ఉన్న వారిని ఆదుకోవడం ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత అని అన్నారు. ఆపదలో ఉన్న కుటుంబాలకు సమాజం బహిరంగంగా అండగా నిలవాలని పిలుపునిచ్చారు. శ్రీనివాస్ ఆరోగ్యం త్వరగా మెరుగుపడాలని ఆకాంక్షిస్తూ, దాతలు సహాయహస్తం చాపాలని కోరారు. అనారోగ్య సమయంలో తమకు తోడుగా నిలిచిన జగన్నాథ్ రెడ్డికి శ్రీనివాస్ కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

# ట్రిబుల్ ఐటీ బాసరలో ఘనంగా 'కథా రచన కార్యశాల



**ముధోల్, ఫిబ్రవరి 24(ప్రజాదర్బార్):**ఆర్జీయూకేటీ బాసర, తెలుగు శాఖ ఆధ్వర్యంలో "కథ రాయడం ఎలా?" అనే అంశంపై ఒకరోజు కథా రచన కార్యశాల అత్యంత ఉత్సాహభరితంగా నిర్వహించబడింది. విద్యార్థుల్లో దాగి ఉన్న సృజనాత్మకతను వెలికితీసేందుకు, కథా సాహిత్యం పట్ల వారికి అవగాహన కల్పించేందుకు ఈ కార్యక్రమం దోహదపడింది. అతిథుల ప్రసంగాలు: సాహిత్యం – సమాజంవిశిష్ట అతిథిగా పాల్గొన్న ఓ.ఎస్.డి. ప్రొ. ఇ. మురళీ దర్శన్ మాట్లాడుతూ, "మన నిత్య జీవితంలో ఎదురయ్యే సంఘటనలే కథలకు ముడిసరుకు. వాస్తవికతకు దూరంగా ఉంటే ఆ కథ పాఠకుడి మనసును తాకదు. సమాజంలోని రుగ్మతలను ఎండగట్టేలా, వాస్తవాలను ప్రతిబింబించేలా రచనలు ఉండాలి" అని సూచించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఆర్జీయుకేటి వి.సి. ప్రొ. ఎ. గోవర్ధన్ మాట్లాడుతూ, "సాంకేతిక విద్యనభ్యసించే విద్యార్థులకు సాహిత్యం పట్ల అభిరుచి ఉంచటం గొప్ప విషయం. పూర్వకాలంలో కథలు సమాజానికి దిశానిర్దేశం చేసేవి. కానీ నేటి కాలంలో సోషల్ మీడియా ప్రభావంతో పఠనాసక్తి తగ్గుతోంది. విద్యార్థులు మళ్ళీ పుస్తక పఠనం వైపు మళ్లాలి" అని కోరారు. ముఖ్య వక్త ప్రసంగం: శైలీ, శిల్పమే కథకు ప్రాణమన్నారు ముఖ్య వక్త. ఈ కార్యశాలకు ప్రముఖ కథా రచయిత, పరిశోధకులు డా. బి.వి.ఎస్. స్వామి వక్తగా విచ్చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కథ కేవలం కొన్ని పాత్రల సంభాషణ కాదని, అది జీవిత సత్యాన్ని అవిష్కరించే ఒక కళాఖండమని పేర్కొన్నారు. కథా నిర్మాణం: కథలో ఎత్తుగడలు, నడక, ముగింపు ఎలా ఉండాలో వివరించారు. ఒక సాధారణ విషయాన్ని అద్భుతమైన కథగా మార్చేది 'శిల్పం' అయితే, దానికి జీవం పోసేది 'శైలి' అని విద్యార్థులకు అవగాహన కల్పించారు. శిక్షణం అనంతరం విద్యార్థులతో ప్రత్యక్షంగా



కథలను రాయించి, వారిలోని రచనా నైపుణ్యాలను మెరుగుపరిచే సూచనలు చేశారు. తెలుగుశాఖ అధ్యక్షురాలు డా. ఎం. రమాదేవి ఈ కార్యక్రమానికి సమన్వయకర్తగా వ్యవహరించారు. ఆమె మాట్లాడుతూ, తెలుగు కథా సాహిత్యం యొక్క ఔన్నత్యాన్ని కథ ద్వారా సమాజంలో తీసుకురాగల మార్పును వివరించారు. ఈ కార్యక్రమంలో అసోసియేట్ డీన్లు డా. ఎస్. విఠల్, డా. కె. మహేశ్, ఎస్. శేఖర్, సి.ఎస్.ఒ.డా. డి. రాజేశ్ తో పాటు అధ్యాపకులు డా. పి. గోపాలకృష్ణ డా.బి. విజయ్ కుమార్, డా. కె. రాయమల్లు, యు. ముత్యం, పి. రాములు, లక్ష్మి, డా. ఎస్. శ్రవణ్, డా. జి. దేవరాజు, ఎ. విజయ్ మరియు భారీ సంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నారు.

# వైరా మండల శాఖ పిఆర్టియు ఆధ్వర్యంలో ఉంద్రు వరలక్ష్మి శ్యాంబాబు దంపతులకు ఘన సన్మానం..

**వైరా// ఫిబ్రవరి 24: ప్రజా దర్బార్** వైరా మున్సిపాలిటీ 20వ వార్డు కౌన్సిలర్ గా ఘన విజయం సాధించిన ఉంద్రు వరలక్ష్మి శ్యాంబాబు కు అభినందనలు తెలిపి ఘనంగా సన్మానించిన పిఆర్టియు వైరా మండల శాఖఈ సందర్భంగా జరిగిన కార్యక్రమాన్ని ఉద్దేశించి పిఆర్టియు వైరా మండల శాఖ అధ్యక్షులు వెలిశెట్టి నరసింహారావు మాట్లాడుతూ లయన్ కంటి ఆసుపత్రి ద్వారా ఎంతో మందికి నేత్రదానం ప్రసాదించి వారి కుటుంబాల్లో సంతోషాన్ని నిలిపిన ఉంద్రు శ్యాంబాబు ఎన్నికలలో 20వ వార్డు కౌన్సిలర్‌గా నిలబడి భారీ మెజారిటీతో గెలుపొందటం నిజంగా వారి సేవా భావానికి తార్కారమని తెలియజేశారు. మనం ఒకరికి సహాయం, సేవ చేస్తే అది ఏదో ఒక రూపంలో భగవంతుడు మళ్ళీ మనకు బహుమతిగా ఇస్తాడు అనటానికి శ్యాంబాబు వరలక్ష్మి విజయం ప్రత్యక్ష ఉదాహరణ అని తెలిపారు. పిఆర్టియు వైరా మండల ప్రధాన కార్యదర్శి వేమిరెడ్డి గోవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ లైన్స్ క్లబ్ ద్వారా వైరా మండలంలోని అనేక పాఠశాలలకు మౌలిక వసతులు కల్పించి విద్యాభివృద్ధి కోసం విశేషమైన కృషి చేశారని కొనియాడారు. లయన్ డాక్టర్ ఉంద్రు శ్యాంబాబు మాట్లాడుతూ ఉపాధ్యాయ మిత్రులతో నాకు చాలా సత్సంబంధాలు ఉన్నాయని, ఈ రోజున మా విజయానికి



అభినందనలు తెలియజేయడం కోసం ఇక్కడికి వచ్చిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పిఆర్టియు సీనియర్ బాధ్యులు గన్నవరం హై స్కూల్ ప్రధాన ఉపాధ్యాయులు చావా శ్రీనివాసరావు, మహిళా సీనియర్ బాధ్యులు సునీత, సరస్వతి రూప, వైరా మండల అధ్యక్షులు వెలిశెట్టి నరసింహారావు, మండల ప్రధాన కార్యదర్శి వేమిరెడ్డి గోవర్ధన్ రెడ్డి, సీనియర్ బాధ్యులు ప్రభాకర్, పోలూరి సనత్ కుమార్, రాగి సురేష్, మహబూబ్ అలీ, ఊరుకొండ శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ విధానాలను ప్రజలకు చేర్చడంలో గెజిటెడ్ అధికారుల పాత్ర ఎంతో కీలకం

**- ఎమ్మెల్యే గండ్ర. సత్యనారాయణ రావు**



**భూపాలపల్లి ప్రజాదర్బర్ ప్రతినిధి ఫిబ్రవరి 24.** భూపాలపల్లి ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో మంగళవారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా గెజిటెడ్ ఆఫీసర్స్ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన అధికారుల డైరీ మరియు క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమంలో భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు డైరీ, క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, ప్రభుత్వ విధానాలను ప్రజలకు సమర్థవంతంగా చేర్చడంలో గెజిటెడ్ అధికారుల పాత్ర ఎంతో కీలకమని పేర్కొన్నారు. ప్రజా సేవలో నిబద్ధత, పారదర్శకత, బాధ్యతతో పనిచేస్తూ జిల్లాలో అభివృద్ధి కార్యక్రమాలు విజయవంతం చేయాలని సూచించారు. జిల్లా అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలులో అధికారులు సమన్వయంతో పనిచేస్తే ప్రజలకు మరింత మేలు జరుగుతుందని తెలిపారు. ఉద్యోగుల డైరీ మరియు క్యాలెండర్ ప్రతి అధికారి పనితీరుకు మార్గదర్శకంగా ఉపయోగపడాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు విజయలక్ష్మి , ఆ.ర్టి.ఓ సంధాని , డిపిఆర్ఓ శ్రీనివాస్ ,హార్టికల్చర్ అధికారి సునీల్,పంచాయత్ రాజ్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# చేవెళ్లను ఆదర్శ పట్టణంగా తీర్చిదిద్దడంలో భగవంతుని ఆశీస్సులు లభించాలి

**- చైర్‌పర్సన్ సమతా వెంకట్‌రెడ్డి దంపతులకు ఘన సత్కారం**



**చేవెళ్ల, ఫిబ్రవరి 24 (ప్రజాదర్బార్):** చేవెళ్ల పట్టణాన్ని ఆదర్శ పట్టణంగా అభివృద్ధి చేసే దిశగా భగవంతుని ఆశీస్సులు పుష్టిగా లభించాలని గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు, సామాజికవేత్తలు ఆర్. శ్రీశైలం, బాలాజీ ఆటోమొబైల్ బామిని నాగరాజులు ఆకాంక్షించారు. మౌలిక వసతుల మెరుగుదలపై ప్రత్యేక దృష్టి సారించి అభివృద్ధిలో వేగం పెంచాలని సూచించారు. చేవెళ్ల మున్సిపాలిటీ నూతన



చైర్‌పర్సన్‌గా బాధ్యతలు స్వీకరించిన దేవర సమతా వెంకట్‌రెడ్డి దంపతులతో పాటు చేవెళ్ల మాజీ సర్పంచ్, 15వ వార్డు కౌన్సిలర్ బండారి దంపతులను వారు మర్యాదపూర్వకంగా కలిసి శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా పుష్పగుచ్ఛాలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, చైర్‌పర్సన్ దేవర సమతా వెంకట్‌రెడ్డి, కౌన్సిలర్ శైలజ ఆగిరెడ్డి నాయకత్వంలో ప్రజా సేవల మెరుగుదల కోసం వినూత్న కార్యక్రమాలు అమలు చేసి మున్సిపాలిటీని అభివృద్ధి దిశగా నడిపిస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. చైర్‌పర్సన్ దేవర సమతా వెంకట్‌రెడ్డి మాట్లాడుతూ, ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా పారదర్శక, బాధ్యతాయుత పరిపాలన అందించేందుకు కట్టుబడి ఉన్నానని తెలిపారు. అందరి సహకారంతో చేవెళ్లను అభివృద్ధి శిఖరాలకు చేర్చేందుకు కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమం లో దండు రాజు, శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.

# చిన్నారిని హతమార్చిన రెడ్డి గాండ్లకు ఉరిశిక్ష విధించాలి

**- రజక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు, చెన్నూరు వెంకటయ్య**

మహాదేవపూర్ , ప్రజాదర్బార్ ఫిబ్రవరి 24,మానవత్వం లేకుండా క్రూరాతి క్రూరంగా దేవుని సన్నిధిలో కుల వివక్షతో రజక కుటుంబాన్ని చిత్రహింసలు చేసి పసికందులు హతమార్చిన రెడ్డి గాండ్లపై హత్య యత్నం కేసు నమోదు చేసి వారికి ఉరిశిక్ష విధించేలా చర్యలు తీసుకోవాలని అన్నారు రజక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు చెన్నూరి వెంకటయ్య. మంగళవారం రోజు నాగర్ కర్నూల్ జిల్లా కమ్మెర గ్రామంలో, టికెట్ లేకుండా గుడిలో ప్రవేశించిన గణేష్ చంద్రకళ మౌనిక కుటుంబంపై, మానవత్వం లేకుండా దురహంకారంతో, అదే గ్రామానికి చెందిన, సర్పంచ్ తుకారాం రెడ్డి, సతీష్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, మధురెడ్డి, ఈ యొక్క రెడ్డి గాండ్ల వర్గం అహంకార ధోరణితో, కుల వివక్ష వెళ్ళవచ్చుతూ, మాటల్లో చెప్పలేని దుర్భసలాడుతూ, రజక కుటుంబం పై కనికరం లేకుండా చిత్రహింసలకు గురిచేసి, పసికందు అని చూడకుండా దాడి చేసి హతమార్చడం, పై రజక సంఘం తీవ్రంగా ఖండిస్తూ కుటుంబానికి ప్రగాఢ సానుభూతి ప్రకటిస్తుందని అన్నారు. ఇలాంటి దుర్మార్గులపై తక్షణమే కేసు నమోదు చేసి ఉరిశిక్ష ఖరారు



చేయాలని ఈ సందర్భంగా వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు, అలాగే కుటుంబానికి 10 లక్షల రూపాయల ఎక్స్గ్రేషియా అందించాలని అన్నారు. తక్షణమే ప్రభుత్వం హంతకులకు శిక్ష విధించని ఎడల జిల్లారాష్ట్రవ్యాప్తంగా రజక సంఘం, నిరసన జ్వాల ప్రారంభిస్తుందని ప్రభుత్వానికి, రజక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు, చెన్నూరి వెంకటయ్య హెచ్చరించారు.

# పెగడపల్లిలో ఉద్రిక్తతకు దారితీసిన లారీ ట్రాన్స్పోర్టు వివాదం

**కాల్వశ్రీరాంపూర్,ఫిబ్రవరి24(ప్రజాదర్బార్):**కాల్వశ్రీరాంపూర్ మండలంలోని పెగడపల్లి గ్రామంలో సుల్తానాబాద్–పెద్దపల్లి లారీ ట్రాన్స్పోర్టు యాజమానుల అసోసియేషన్ వర్గాలు మొక్కజొన్నల లోడ్ రవాణా విషయంలో ఘర్షణకు పాల్పడ్డారు. కాల్వశ్రీరాంపూర్ మండలం తమ పరిధిలోకి వస్తుందని ఇరు ట్రాన్స్పోర్టు వర్గాలు వాదనకు దిగాయి. దీంతో ఇరువర్గాల ఘర్షణ,తోపులాట ఉద్రిక్తతకు దారితీసింది. కాల్వశ్రీరాంపూర్ సుల్తానాబాద్ ఆర్ అండ్ బి రహదారిపై రాకపోకలూ స్థంభించాయి. ప్రయాణికులు ఇబ్బందులు పడ్డారు. స్థానికుల సమాచారంతో కాల్వశ్రీరాంపూర్ పోలీసులు గ్రామానికి వెళ్లి ఇరువర్గాలను శాంతింప చేశారు.



# ఎమ్మెల్యే కసిరెడ్డిని కలిసిన దొడ్లపహాడ్ సర్పంచ్ ఈదమయ్య...

**మాడ్గుల ఫిబ్రవరి24(ప్రజాదర్బార్)** కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డిని దొడ్ల పహాడ్ గ్రామ సర్పంచ్ ముచ్చర్ల ఈదమయ్య గౌడ్ పాలకవర్గ సభ్యులతో కలిసి శాలువాల్లు కప్పి సన్మానం చేశారు. గ్రామ అభివృద్ధికి సహకరించాలని ఎమ్మెల్యే ని కోరగా గ్రామ అభివృద్ధికి రాజకీయాలకతీతంగా తన వంతు సహాయ సహకారాలు అందిస్తానని హామీ ఇవ్వడం పట్ల ఆయన హర్షం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ కారింగు జంగయ్య గౌడ్, నాయకులు ఉడుతల గోపాల్, ఉడుతల పెద్దయ్య, గునిగంటి శేఖర్, రౌతు శ్రీశైలం, ఉడుతల కొండలు, ఎంగంపల్లి మచ్చేందర్, ఎంగంపల్లి మల్లేష్, ముద్దం పాండు, కారింగు తిరుపతయ్య, యాచారపు గణేష్, గౌని నందు,



ఎంగంపల్లి కార్తీక్, బాడిగ వంశీ, ఓర్స్ జగదీశ్వర్, నర్సింగ్ నవీన్, కూన శివశంకర్, గజ్జ మురళి గ్రామస్తులు పాల్గొన్నారు.

# నిందితులను అరెస్టు చేయకుంటే ఆందోళన ఉధృతం

## - అంబేద్కర్ విగ్రహం ధ్వంసం పై రోడ్డెక్కిన ప్రజా సంఘాలు
## - మోమిన్ పేట్ లో భారీ ర్యాలీ, మానవహారం



**మోమిన్ పేట ఫిబ్రవరి 24 ప్రజా దర్బార్.** అంబేద్కర్ విగ్రహం ధ్వంసం చేసిన నిందితులను వెంటనే అరెస్టు చేయాలని, లేనిపక్షంలో ఆందోళన ఉధృతం చేస్తామని ప్రజాసంఘాల నాయకులు హెచ్చరించారు. మోమిన్ పేట్ మండలం, అమ్రాది కలాన్ గ్రామంలో గత శనివారం అర్ధరాత్రి అంబేద్కర్ విగ్రహంపై కొందరు దుండగులు దాడి చేసి ధ్వంసం చేసిన ఘటన విధితమే. మూడు రోజులు గడుస్తున్నా ఇంకా నిందితులను గుర్తించడంలో పోలీసులు వహిస్తున్న నిర్లక్ష్యంపై నిరసన వ్యక్తం చేస్తూ మంగళవారం మోమిన్ పేట్ మండల కేంద్రంలో భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం అంబేద్కర్ చౌరస్తాలో మానవహారం చేపట్టారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న అంబేద్కర్ ప్రజా సంఘం రాష్ట్ర అధ్యక్షులు కట్టెల మల్లేశం, జై భీమ్ యూత్ ఇండియా రాష్ట్ర నాయకులు నడిమిదొడ్డి శ్రీనివాస్, బుద్ధ విజ్ఞాన కేంద్రం వ్యవస్థాపక అధ్యక్షులు బేగరి నర్సింలు మాట్లాడుతూ అంబేద్కర్ విగ్రహంపై దాడి చేయడం అంటే రాజ్యాంగం పైన దాడి చేయడమే అవుతుందన్నారు. ప్రజాస్వామ్యం, రాజ్యాంగాలపై గౌరవం లేని వ్యక్తులే ఇలాంటి దుశ్చర్యలకు పాల్పడతారని తెలిపారు. ప్రపంచవ్యాప్తమైన అంబేద్కర్ భావజాలాన్ని ఇలాంటి చిల్లర చేష్టల ద్వారా నిలువరించలేరని స్పష్టం చేశారు. ఈ దేశంలో నూటికి 85 శాతంగా ఉన్న ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ, అగ్రకుల మహిళలకు అంబేద్కర్ నిలువెత్తు జీవితం అన్నారు. ఈ వర్గాల సమగ్ర అభివృద్ధికి బాటలు వేసిన అంబేద్కర్ విగ్రహాన్ని చూసి మనువాదులు భయాందోళనకు గురవుతున్నారని అన్నారు. ఎన్ని కుట్రలు చేసినా అంబేద్కర్ ఆలోచనను ఆపడం సాధ్యం కాదని స్పష్టం చేశారు. రానున్న కాలంలో ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీలు ఏకమై వారి జీవితాలను నిలబెడుతున్న రాజ్యాంగాన్ని కాపాడుకోవడం కోసం సమిష్టి ఉద్యమాలు చేస్తారని తెలిపారు. సమ సమాజం వల్లనే దేశం అన్ని రంగాలలో అభివృద్ధి చెందుతుందన్న అంబేద్కర్ భావజాలాన్ని



సహించలేని ఉన్మాద శక్తులు ఈ సమాజాన్ని విచ్ఛిన్నం చేయడం కోసం కుట్ర చేస్తున్నాయని విమర్శించారు. కానీ భారతదేశ బహుజనుల ముందు ఇవి ఏమాత్రం సాగవని హెచ్చరించారు. దేశానికి దిశా నిర్దేశం చేసిన బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహంపై దాడి చేసిన వారు ఎంతటి వారైనా సరే కఠినంగా శిక్షించాల్సిందేనని డిమాండ్ చేశారు. మూడు రోజులు గడుస్తున్నప్పటికీ ఈ విషయంలో నిందితులను గుర్తించకపోవడం పోలీసుల నిర్లక్ష్యమేనని అన్నారు. ఇప్పటికైనా నిందితులను గుర్తించి 24 గంటలలో అరెస్ట్ చేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో దీనిని ప్రజా ఉద్యమంగా ముందుకు తీసుకెళ్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో అమ్రాది కలాన్ గ్రామ అంబేద్కర్ యువజన సంఘం నాయకులు ఎవాన్, ఆనందం, అమోస్, మండలంలోని వివిధ గ్రామాల అంబేద్కర్ యువజన, బహుజన సంఘాల నాయకులు పాల్గొన్నారు.

# ఉద్యోగులకు ఆరోగ్య పథకం చేపట్టడం శుభపరిణామం



**భూపాలపల్లి ప్రజాదర్బర్ ప్రతినిధి ఫిబ్రవరి 24.** ఉద్యోగుల ఆరోగ్య పథకం చేపట్టడం శుభ పరిణామం జయశంకర్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు బూరుగు రవికుమార్ గౌడ్ దశరథ రామారావు పేర్కొన్నారు. మంగళవారం వారు విలేకరులతో మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మంత్రివర్గము నిన్న జరిగిన క్యాబినెట్ సమావేశంలో ఉద్యోగుల ఆరోగ్య పథకం కోటి కోటి రూపాయల బీమా సదుపాయం కల్పించడం లాంటి పథకాలను అమలు చేయడం ఎంతో సంతోషకరమని అన్నారు ఉద్యోగుల సమస్యలపై నిరంతరం కృషి చేసిన టీఎన్జీవో ఉద్యోగ జేఏసీ చైర్మన్ మారం జగదీశ్వర్ పిఎన్జిఓ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మూజిక్ లకు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలుపుతున్నట్టు పేర్కొన్నారు అలాగే దీర్ఘకాలంగా ఆరోగ్యపరంగా ఎన్నో సమస్యలు ఎదుర్కొంటూ సరైన వైద్య సేవలు అందక వైద్య ఖర్చులను తొలగిస్తూ ఉద్యోగులు మరియు రిటైర్డ్ ఉద్యోగుల కొరకు ఆరోగ్య పథకాన్ని చేపట్టడం రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు అందరూ హర్ష వ్యక్తం చేస్తున్నట్టు పేర్కొన్నారు టీఎన్జీవో జిల్లా కార్యవర్గం సభ్యులు తదితరులు ఉన్నారు.

## ఇంటర్ పరీక్ష కేంద్రాల వద్ద బి ఎన్ ఎస్ 163 సెక్షన్ అమలు. ఎస్ఐ. అజయ్ కుమార్




**నడిగూడెం ప్రజా దర్బార్ న్యూస్** నడిగూడెం మండల కేంద్రంలో నేటి నుండి మార్చి 18 జరగనున్న ఇంటర్ వార్షిక పరీక్షల నేపథ్యంలో నడిగూడెంలోని పరీక్షా కేంద్రాలైన సాంఘిక సంక్షేమ గురుకుల బాలికల పాఠశాల, మరియు కొల్లు లక్ష్మీనరసమ్మ ప్రభుత్వ జూనియర్ కళాశాలల ప్రాంతంలో ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు బి.ఎన్.ఎస్ 163 సెక్షన్ అమల్లో ఉంటుందని ఎస్సై జి అజయ్ కుమార్ మంగళవారం తెలిపారు. పరీక్షా సమయంలో జిరాక్స్ సెంటర్ లు,ఇంటర్నెట్ సెంటర్ లు తీయరాదని సూచించారు.

# వచ్చే నెల 14 నుంచి "పది" పరీక్షలు

## - 10వ తరగతి పరీక్షలు సజావుగా జరగాలి - జిల్లా కలెక్టర్ ప్రతిక్ జైన్




**వికారాబాద్ జిల్లాప్రతినిధి, ఫిబ్రవరి24(ప్రజాదర్బార్)**జిల్లాలో జరిగే పదవ తరగతి పరీక్షల నిర్వహణ లో ఎలాంటి పొరపాట్ల కు తావివ్వకుండ సజావుగా నిర్వహించేందుకు చీఫ్ సూపర్డెంట్లు పూర్తి బాద్యత వహించాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ అన్నారు.మంగళవారం ఐ డి ఓ సి సమావేశం హాలు నందు విద్యా శాఖ అధ్వర్యంలో చీఫ్ సుపరింటేన్డేంట్లు మరియు మండల విద్యాదికారులకు ఏర్పాటు చేసిన అవగాహనా కార్యక్రమం లో కలెక్టర్ పాల్గొని మాట్లాడుతూ జిల్లా లో జరిగే 10వ తరగతి పరీక్షల నిర్వహణ పై పూర్తి అవగాహన కలిగి ఉండాలన్నారు. పదవ తరగతి పరీక్షలు మార్చి14 నుండి ప్రారంభం అవుతాయని,ఏప్రిల్ 16 వరకు పదవ తరగతి పరీక్షలు జరుగుతాయని ,జిల్లా లో 69 పరీక్ష సెంటర్ లు ఏర్పాటు చేయడం జరుగిందని, ఉదయం9.30 నుండి మద్యాహ్నం 12.30 గంటల వరకు పరీక్షలు ఉంటాయని అన్నారు.విద్యార్థులందరూ వారి వారి హాల్ టికెట్లు సరిచూసుకోవాలని , అదేవిధంగా విద్యార్థులందరూ పరీక్ష కేంద్రాలను ఒకరోజు ముందుగానే సందర్శించి ,ప్రతిరోజు ఒక గంట ముందుగానే పరీక్ష కేంద్రానికి చేరుకోవాల్సిందిగా సూచించారు. విద్యార్థులు మరియు పరీక్షలను నిర్వహించే అధికారులు, సిబ్బంది ఎలాంటి ఎలక్ట్రికల్ వస్తువులు మరియు సెల్ ఫోన్లు ఎట్టి పరిస్థితుల్లోను తీసుకు రాకూడదని సూచించారు. పరీక్ష కేంద్రంలో మరియు పరిసరాల్లో సెల్ ఫోన్ లు పూర్తిగా నిషేదించినట్లుగా తెలిపారు.పదవ తరగతి పరీక్షలకు మొత్తం 13579 మంది విద్యార్థులు పరీక్షలు రాస్తున్నారని తెలిపారు. ఎక్కడ కూడా చిన్న సమస్య రాకుండా ప్రభుత్వ ఆదేశాల ప్రకారం వెళ్లాలని, పరీక్షలకు సంబంధం లేని వ్యక్తులు ఎవరిని కూడా పరీక్ష హాలు లోకి అనుమతించరాదని, మాస్ కాపీయింగ్ కు అవకాశం ఇవ్వరాదని తెలిపారు. పరీక్ష కేంద్రాల్లోకి మొబైల్స్, వాచ్, ఎలక్ట్రానిక్ వస్తువులను అనుమతించరాదని ఆయన తెలిపారు. పరీక్ష కేంద్రాల వద్ద 144 సెక్షన్ విధించి పోలీసు




బందోబస్తు ఏర్పాటు చేయాలని అని తెలిపారు. పరీక్ష కేంద్రాలలో ఫర్నిచర్ , త్రాగునీరు, విద్యుత్ సౌకర్యం, టాయిలెట్లు, ఫ్యాన్లు అన్ని సౌకర్యాలు ఉండేలా చూడాలన్నారు. పదవ తరగతి పరీక్షలను అధికారులందరూ సమన్వయంతో పనిచేసి ప్రశాంత వాతావరణంలో పరీక్షలు నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. సమావేశం లో డిఈఓ రేణుకాదేవి, రామ్ రెడ్డి ఏ సి జి ఇ , మండల విదా ్యదికారులుప్రదానోపాద్యాయు లు సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## తెలంగాణ పోలీస్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ లో భూపాలపల్లి పోలీసుల ప్రతిభ

**భూపాలపల్లి ప్రజాదర్బర్ ప్రతినిధి ఫిబ్రవరి 24.** సైబరాబాద్ కమిషనరేట్ ఆధ్వర్యంలో నిర్వహించిన నాల్గవ తెలంగాణ పోలీస్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ పోటీలలో భూపాలపల్లి జిల్లా పోలీస్ సిబ్బంది పలు పతకాలు సాధించి జిల్లా ఖ్యాతిని నిలబెట్టారు.జిల్లా పోలీస్ కార్యాలయంలో జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్ విజేతలను ప్రత్యేకంగా అభినందించి శుభాకాంక్షలు తెలిపారు.లిబాస్కెట్‌బాల్ -- 2 బ్రాంజ్ మెడల్స్1. వెంకటేశ్వర్లు (సీఐ, మహాదేవపూర్)2. రమేజ్ హుస్సేన్ (గ్రాజ 1232, ఏఆర్ హెడ్‌క్వార్టర్స్)లిఆర్మ్ రెజ్లింగ్ -- గోల్డ్ మెడల్.కాశీరాం, రిజర్వ్ ఇన్స్పెక్టర్, భూపాలపల్లి.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ క్రీడల్లో ఇలాంటి విజయాలు సాధించడం అభినందనీయమని పేర్కొన్నారు.భవిష్యత్తులో కూడా మరిన్ని పోటీల్లో పాల్గొని ఉత్తమ ప్రతిభ కనబరచాలని సూచించారు.పోలీస్ సిబ్బంది క్రీడా ప్రతిభను ప్రోత్సహించడంలో జిల్లా పోలీస్ శాఖ ఎల్లప్పుడూ ముందుంటుందని తెలిపారు.

# అభివృద్ధి చేస్తానంటే అడ్డుకుంటారా

## - ఇదేం రాజకీయం



పుల్కల్,ఫిబ్రవరి24(ప్రజాదర్బార్)ఏళ్ల తరబడి పేరకపోతున్న పనులను తుడిచి పెట్టేందుకు ముందుకొచ్చిన గ్రామ సర్పంచ్ అభివృద్ధి పనులు చేస్తుంటే అడ్డుకోవడం సిగ్గుచేటుగా అనిపించలేదా. మంగళవారం పుల్కల్ మండల కేంద్రంలో మైనారిటీల కోసం ఏర్పాటుచేసిన కబ్రిస్తాన్ స్థలంలో నీటి సమస్య ఉండడంతో గ్రామ సర్పంచ్ లావణ్య కృష్ణారెడ్డి అక్కడ బోర్ వేయించారు. ఇది తెలుసుకున్న పుల్కల్ గ్రామ అధికార పార్టీ నాయకులు చేస్తున్న పనులకు జీర్ణించుకోలేక మండల అధికారులతో ఆ పని నిలిపి వేసేందుకు ముమ్మర ప్రయత్నాలు చేశారు. గ్రామ అభివృద్ధిని జీర్ణించుకోలేని నాయకులు గ్రామానికి ప్రజలకు ఏం సమాధానం చెప్పాలనుకుంటున్నారు ఇది ప్రజలందరూ గమనిస్తున్నారు. ఇన్నాళ్లుగా చేయని అభివృద్ధి పనులను ఇప్పుడు చేస్తుండడంతో ఇక వారి ఆటలు సాగాయని గుర్తించి అభివృద్ధికి అడ్డంకిగా మారిపోతున్నారు. దీంతో గ్రామస్తులు ముక్కున వేలేసుకుంటున్నారు. సర్పంచ్ సొంత నిధులతో అభివృద్ధి చేస్తుంటే అధికార పార్టీ నాయకులు ఆటంకపరిచారు.స్వార్థాల కోసం గ్రామీణ ప్రజల అభివృద్ధిని అధికార పార్టీ నాయకులు అడ్డుకుంటున్నారు .గ్రామంలో ఈ రోజు జరిగిన సంఘటన చూస్తే ఇట్లే అర్థమవుతుంది .సర్పంచ్ లావణ్య కృష్ణారెడ్డి గారు తమ సొంత నిధులతో గ్రామ ప్రజల అభివృద్ధి కోసం చేసిన ఈ మంచి పనిని కొందరు అధికార పార్టీ నాయకులు జీర్ణించుకోలేకపోయారు. వారు బోరు పనులను బలవంతంగా ఆపేందుకు చేసిన ప్రయత్నాలు గ్రామసభలో అసహనాన్ని రేకెత్తించాయి.అధికారంలో ఉన్న ఈ బడా నాయకులు తమ స్వార్థాల కోసమే గ్రామ ప్రజల భవిష్యత్తును ధిక్కరిస్తున్నారు. అంతా సర్పంచ్ లావణ్య కృష్ణారెడ్డి గారికి జేజేలు కొడతారు" అని వ్యక్తిగత ఈర్ష్యలతో బోరును పై అధికారులకు ఫోన్ చేసి ఆపించే ప్రయత్నం చేశారు. ఇది అధికార పార్టీ పాలిటిక్స్‌లోని మురికి రాజకీయాలకు మరో ఉదాహరణ. గ్రామ ప్రజలు ఈ అన్యాయానికి వ్యతిరేకంగా ధ్వని లేవనెత్తాలి.అధికార పార్టీ ఈ రకం చేయి చేస్తూ గ్రామీణ ప్రజలను మోసం చేస్తోందని స్పష్టమవుతోంది. రాబోవు రోజుల్లో మరికొన్ని అభివృద్ధి పనులు చేసినప్పుడు ఇలాంటి అడ్డంకులు సృష్టిస్తే గ్రామ ప్రజలు చూస్తూ ఊరుకోరు. ఏది ఏమైనప్పటికీ గ్రామ అభివృద్ధికి అందరు సహకరించాలి అని ప్రజలు కోరుతున్నారు.

# వర్షం తో నష్టపోయిన రైతాంగాన్ని ప్రభుత్వం ఆదుకోవాలి

## - నష్టపోయిన పంటను పరిశీలించిన ఎమ్మెల్యే పటేల్



**ముధోల్, ఫిబ్రవరి 24(ప్రజాదర్బార్):** గత రెండు రోజుల క్రితం ఈదురు గాలులతోవర్షం వడగల్లు కురవడంతో నియోజకవర్గంలో మొక్కజొన్నఇతర పంటలు వేసిన రైతాంగానికి కోట్లాది రూపాయల నష్టం వాటిల్లిందని ప్రభుత్వం తక్షణమే అదు కోవాలని ఎమ్మెల్యే పవార్ రామరావ్ పటేల్ డిమాండ్ చేశారు. తానూర్ మండలం లోని ఎల్వత్ లో నష్టపోయిన మొక్కజొన్న, జొన్న పంటలను పరిశీలించిన



సందర్భంగా ఆయన మాట్లాడారు. నియోజకవర్గంలోని అన్ని మండలాల్లో ఇదే పరిస్థితి ఉందని, మొక్కజొన్న, జొన్న, శనగ రైతులు అపారంగా నష్టపోవాల్సి వస్తుందన్నారు. మొక్కజొన్న ఎకరానికి 30 నుంచి 40 క్వింటాల్ల దిగుబడి వస్తే, ఈ వర్షంతో ఎకరానికి ఐదు కుంటలు మాత్రమే వచ్చే పరిస్థితి ఉందని తక్షణమే అధికారులు స్పందించి సర్వే చేపట్టాలన్నారు. ఈ విషయాన్ని ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్తానని, రైతుల పక్షాన పోరాడుతానన్నారు. వచ్చే అసెంబ్లీ సమావేశంలో పంట నష్టాన్ని వివరిస్తామన్నారు. ఎకరానికి 50వేల రూపాయల వరకు నష్టపోయారని ప్రభుత్వం ఆదుకోవాల్సిన బాధ్యత ఉందన్నారు.

# ఇంటర్ పరీక్ష కేంద్రాల్లో పరిశీలించిన అదనపు కలెక్టర్

**సిరిసిల్ల/ తంగళ్ళపల్లి, ఫిబ్రవరి 24, ప్రజాదర్బార్ ప్రతినిధి** :ఈ నెల 25 వ తేదీ నుంచి వచ్చే నెల 16వ తేదీ వరకు నిర్వహించనున్న ఇంటర్మీడియట్ పరీక్షా కేంద్రాల్లో అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ పరిశీలించారు.సిరిసిల్లలోని ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాల, ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల, సహస్ర జూనియర్ కళాశాల, సాయిశ్రీ జూనియర్ కళాశాల అలాగే తంగళ్ళపల్లి మండలం బద్దెనపల్లిలోని టీజీఎస్ డబ్ల్యూఆర్జేసీ కళాశాలలో చేసిన ఏర్పాట్లను మంగళవారం పరిశీలించి, అధికారులకు పలు సూచనలు చేశారు.జిల్లాలోని 16 పరీక్షా కేంద్రాల్లో అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని తెలిపారు. జిల్లాలోని ప్రభుత్వ, ప్రైవేటు కళాశాలలకు చెందిన ఇంటర్ ఫస్ట్ ఇయర్ విద్యార్థులు 4046, సెకండ్ ఇయర్ విద్యార్థులు 4060 పరీక్షకు హాజరు కానున్నారని పేర్కొన్నారు పరీక్షలు ఈ నెల 25వ తేదీ నుంచి వచ్చే నెల (మార్చి 16వ తేదీ) దాకా నిర్వహించనున్నారని,



ఉదయం 9 గంటలకు మొదలై మధ్యాహ్నం 12 గంటల వరకు చేపట్టనున్నారని తెలిపారు. పరీక్షల పర్యవేక్షణకు వివిధ శాఖల అధికారులతో బృందాలు ఏర్పాటు చేశామని వివరించారు.పరిశీలనలో జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి శరత్ కుమార్, తంగళ్ళపల్లి మండలం తహసీల్దార్ విజయ ప్రకాశ్ రావు, తదితరులు ఉన్నారు.

# లీగల్, హ్యూమన్ రైట్స్,ఆర్టీఐ విభాగంలో కీలక బాధ్యతలు

## - రమేష్ కుమార్ నియామకం పట్ల హర్షాతిరేకాలు - వెల్లువెత్తుతున్న అభినందనలు

**కొత్తగూడెం ఫిబ్రవరి 24 ప్రజాదర్బార్**తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ టిపిసిసి లో కీలక విభాగమైన లీగల్, హ్యూమన్ రైట్స్ మరియు ఆర్టీఐ విభాగానికి రాష్ట్ర కన్వీనర్‌గా కొత్తగూడెం పట్టణానికి చెందిన ప్రముఖ న్యాయవాది అడ్వకేట్ మారపాక రమేష్ కుమార్ నియమితులయ్యారు. ఈ మేరకు పార్టీ అధిష్టానం ఉత్తర్వులు జారీ చేసింది. గత కొంతకాలంగా పార్టీ పట్ల ఆయన చూపిస్తున్న అంకితభావం, న్యాయవాదిగా సామాజిక అంశాలపై ఆయనకున్న పట్టును గుర్తించి ఈ బాధ్యతలను అప్పగించినట్లు తెలుస్తోంది.ప్రస్తుత రాజకీయ పరిణామాల నేపథ్యంలో, పార్టీ కార్యకర్తలకు న్యాయపరమైన రక్షణ కల్పించడంతో పాటు.. మానవ హక్కుల ఉల్లంఘనపై గళమెత్తడం, సమాచార హక్కు చట్టం ద్వారా ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టడంలో రమేష్ కుమార్ నియామకం పార్టీకి పెద్ద ఎత్తున కలిసి రానుంది. చట్టంపై పూర్తి అవగాహన ఉన్న రమేష్ కుమార్, రాష్ట్ర స్థాయిలో ఈ విభాగాన్ని మరింత బలోపేతం చేస్తారని పార్టీ శ్రేణులు భావిస్తున్నాయి.రాష్ట్ర కన్వీనర్‌గా బాధ్యతలు చేపట్టనున్న రమేష్ కుమార్ కు ఉమ్మడి ఖమ్మం జిల్లా సహా తెలంగాణ వ్యాప్తంగా ఉన్న కాంగ్రెస్ నాయకులు, న్యాయవాద మిత్రులు మరియు శ్రేయోభిలాషుల నుండి అభినందనలు వెల్లువెత్తుతున్నాయి. ఆయన నియామకం పట్ల పలువురు నేతలు హర్షం వ్యక్తం చేస్తూ, భవిష్యత్తులో ఆయన మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు.ఈ సందర్భంగా రమేష్ కుమార్ మాట్లాడుతూ పై నమ్మకం ఉ



ంచి ఈ కీలక బాధ్యతను అప్పగించిన టి పి సి సి నాయకత్వానికి ధన్యవాదాలు. సామాన్యుల పక్షాన, పార్టీ కార్యకర్తల పక్షాన నిలబడి న్యాయ పోరాటాలు చేస్తాను. లీగల్ మరియు హ్యూమన్ రైట్స్ విభాగం ద్వారా ప్రజా సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తాను.

ప్రజాదర్బార్
తెలుగు దినపత్రిక
Wednesday, February,25,2026

# లబ్ధిదారులకు డబుల్ బెడ్రూంల మోక్షమెప్పుడో...

**- అల్లరి మూకలకు,మందుబాబులకు అడ్డగా డబుల్ బెడ్రూం లు**
**- సరైన వసతులు కల్పించి, లబ్ధిదారులకు చెందేలా చర్యలు తీసుకోవాలని**
**- మున్సిపల్ కమిషనర్ కి లబ్ధిదారులు వినతిపత్రం అందజేత**



**రామకృష్ణాపూర్, ఫిబ్రవరి 23(ప్రజాదర్బార్)**తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా పేదలకోసం డబుల్ బెడ్రూంనిర్మాణాలు పూర్తి అయిన అనంతరం,క్యాతనపల్లి మున్సిపాలిటీ పరిధిలో నిర్మాణాలు పూర్తయిన ఇళ్లను గత ఏడాది అర్హులైన పేదలకు లాటరీపద్ధతిద్వారా సంబంధిత అధికారుల సమక్షంలో నియామక పత్రాలను ( ప్రిసైడింగ్) అందజేయడం జరిగింది. నియామక పత్రాలను అందించప్పటికీ తగిన వసతులు కల్పించిన అనంతరం నివాసాలు ఉండేందుకు చర్యలు చేపట్టాకనే మంజూరైన లబ్ధిదారులు నివాసాలు ఉండాలని అధికారులు సూచించారు.కానీ,నియామక ప్రక్రియ జరిగి సుమారు 8 నెలలు గడుస్తున్నప్పటికీ ఇప్పటివరకు మంజూరైన లబ్ధిదారులకు మోక్షం లేదని వాపోతున్నారు. డబుల్ బెడ్రూం పరిసరాల ప్రాంతంలో నెమ్మదిగా జరుగుతున్న పనుల వలన,రాత్రి పూట పోకిరీల కు,మందుబాబులకు అడ్డగా మారిపోయిందనీ,అడప దడప జరిగిన పనులను కూడా కొంతమంది పోకిరీల తోజరుగుతున్న పనులను,జరిగినపనులలో అమర్చిన కిటికీల కున్న అద్దాలు,తలుపులు, వాటర్ ట్యాంక్ లను పగలగొట్టడాలు జరుగుతున్నాయనీ,డబుల్ బెడ్రూంలలో నివాసముండే మోక్షమెప్పుడాని లబ్ధిదారులు ఎదురుచూస్తున్నారు.
నెలకొన్న పలు సమస్యలపై లబ్ధిదారులు క్యాతనపల్లి మున్సిపల్ కమిషనర్ మారుతి ప్రసాద్ కి వినతిపత్రాన్ని అందించారు.ఇప్పటికైనా



డబుల్ బెడ్రూం ప్రాంతంలో పెరిగిన పిచ్చి మొక్కలను తొలగించి, త్రాగునీటి వసతి,విద్యుత్ సౌకర్యం,డ్రైనేజ్ సమస్యలు, సీసీ రోడ్ల నిర్మాణాలు చేపట్టి,సకాలంలో సమస్యలను పరిష్కరించి,మౌలిక వసతులను కల్పించి, లబ్ధిదారులకు అందించాలని వారు కోరారు. కమిషనర్ మారుతి ప్రసాద్ సానుకూలంగా స్పందించి, వెంటనే సమస్యలను పరిష్కరించీ లబ్ధిదారులకు సకాలంలో అందిస్తామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో అమ్మా వికలాంగుల సంక్షేమ సంఘం పట్టణ అధ్యక్షుడు మారపెల్లి నరేష్, దండు సదానందం, మేడిపట్ల సంతోష్ ,బిసా శ్రీనివాస్,కారుకూరి శ్రీనివాస్,పటేల్ నర్సమ్మ,ఆకునూరీ ఎల్లబాయి, దొంగరి మాధవి,గడ్డం ప్రభ,నల్ల సరిత, పాల్తి సౌజన్య,సత్యవతి తదితరులు పాల్గొన్నారు.

## ఆర్థిక బలహీన వర్గాలకు సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా వైద్య సహాయం



**అల్వాల్, ఫిబ్రవరి 24 (ప్రజాదర్బార్):** ఆర్థికంగా బలహీన వర్గాలకు సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా వైద్యసహాయం అందించేందుకు ఎల్లవేళల కృషి చేస్తామని మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి తెలిపారు. మంగళవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా మంజూరైన రూ.5,5 లక్షల విలువైన ఎల్ఓసి పత్రాలను అల్వాల్ మాజీ కార్పొరేటర్ శాంతి శ్రీనివాస్ రెడ్డితో, ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి లబ్ధిదారులకు అందజేశారు. అల్వాల్ హరిజన బస్తీకి చెందిన వెంకటేష్‌కు రూ.2,25 లక్షలు, ఎస్పి నగర్‌కు చెందిన అబ్దుల్ నదీమ్‌కు రూ.3,25 లక్షలు మంజూరయ్యాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో లబ్ధిదారులు తదితరులు ఉన్నారు.

# గిరిజన విద్యారంగ సమస్యలను పరిష్కరించాలి

**దుమ్ముగూడెం/ప్రజా దర్బార్/24 ఫిబ్రవరి 2025:** గిరిజన విద్యారంగ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ఈనెల 26వ తేదీన అన్ని జిల్లా కలెక్టర్లకు ఐటిడిఏ పిఓ లకు వినతి పత్రం సమర్పించాలని తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ సంఘం పిలుపునిచ్చింది. అన్ని గిరిజన సంక్షేమ హాస్టల్ ను ఆశ్రమ పాఠశాలలో మార్చాలని, పండిట్స్, పిఈటి పోస్టులను అప్గ్రేడ్ చేయాలని, సి ఆర్ టి లను, డైలీ వేజ్ వర్కర్లను రెగ్యులరైజ్ చేయాలని కోరుతూ గతంలో అనేకసార్లు ప్రభుత్వ ఉన్నతాధికారులకు, మంత్రులకు అనేక వినతి పత్రాలు అందజేసిన ప్రభుత్వ స్పందించకపోవడంతో రెండవ దశ ఉద్యమ కార్యచరణలో భాగంగా వచ్చేనెల 10వ తేదీన గిరిజన సంక్షేమ కమిషనర్ కార్యాలయం ముందు నిరసన ప్రదర్శన జరపనున్నట్లు తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ (టిపిటిఎఫ్) రాష్ట్ర ఉపాధ్యక్షులు బుటారి రాజు తెలిపారు. మంగళవారం నిర్వహించిన దుమ్ముగూడెం మండల కమిటీ సమావేశంలో వారు మాట్లాడుతూ జీవో 317 అలాకేషన్లలో స్థానికత కోల్పోయిన వారికి షరతులతో కూడిన డిప్టేషన్లకు కన్వర్టెడ్ ఆశ్రమ పాఠశాలలలోని ఖాళీలను పరిగణించాలని, అన్ని కన్వర్టెడ్ ఆశ్రమ పాఠశాలలలో రెగ్యులర్ పోస్టులను మంజూరు చేయాలని, అన్ని ప్రాథమిక పాఠశాలలకు పిఎస్ హెచ్ఎం పోస్టులు మంజూరు చేయాలని, సర్వీస్ పర్సన్లను నియమించాలని, ఆశ్రమ ఉన్నత పాఠశాలలకు అన్ని రకాల గ్రాంట్లు విడుదల చేయాలని, గిరిజన



సంక్షేమ శాఖలో కామన్ సర్వీస్ రూల్స్ రూపొందించి ఉపాధ్యాయులకు గ్రేడ్ వన్ హెచ్డబ్ల్యుఓ, ఎటిడిఓ, డిటిడిఓ, డిడిలుగా ప్రమోషన్లలో అవకాశాలు కల్పించాలని, అన్ని ఆశ్రమ ఉన్నత పాఠశాలలకు హెచ్డబ్ల్యుఓ పోస్టులు మంజూరు చేయాలని, జిల్లాలలో ఒకే విధమైన పరిపాలన పర్యవేక్షణ మరియు అకడమిక్ విధానం అమలు చేయాలని, గిరిజన సంక్షేమ శాఖలో ప్రత్యేక టీఆర్టిని నిర్వహించి ఉపాధ్యాయ ఖాళీలను భర్తీ చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ సమస్యల పరిష్కారం కొరకు ఈనెల 26న ఐటీడీఏ భద్రాచలం కార్యాలయం ఎదుట, మార్చి 10న కమిషనర్ గిరిజన సంక్షేమ శాఖ కార్యాలయం హైదరాబాద్ ఎదుట టిపిటిఎఫ్ ఆధ్వర్యంలో నిరసన ప్రదర్శన కలదని, ఈ నిరసన ప్రదర్శనలలో ఉపాధ్యాయినీ,ఉపాధ్యాయులు, సిఆర్టిలు, డైలీ వేజెస్ వర్కర్లు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

# పిప్రి లిఫ్ట్ ఇరిగేషన్ కు 77 కోట్ల రూపాయల నిధుల మంజూరు

**- గత పాలకుల నిర్లక్ష్యం వల్ల**
**పిప్రి కి సాగునీరు అందలేదు**
**- జూన్ నుంచి ఐదు వేల ఎకరాలకు**
**సాగు నీరు అందిస్తాం**

**- ఎమ్మెల్యే పవార్ రామరావ్ పటేల్**

**ముధోల్, ఫిబ్రవరి 24(ప్రజాదర్బార్):** పేరుకే పిప్రి లిఫ్ట్ ఇరిగేషన్ ఉన్నప్పటికీ పిప్రి గ్రామ రైతులకు సాగునీరు అందకుండా గత పాలకులు చేశారని, అప్పటి ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరి మూలంగా రైతులు నష్టపోయారని ఎమ్మెల్యే పవార్ రామరావ్ పటేల్ అన్నారు. పలుమార్లు ఈ విషయాన్ని అసెంబ్లీలో ప్రస్తావించడంతో అప్పటి ప్రభుత్వం 58 కోట్లు కేటాయిస్తే ప్రస్తుత ప్రభుత్వం 77 కోట్ల నిధులు మంజూరు చేయడం జరిగిందన్నారు. ఈ లిఫ్ట్ ద్వారా పిప్రి,నగర్,రాయపూర్ కాండ్లి, తో పాటు పలు గ్రామాల రైతులకు సాగునీరు అందుతుం



దన్నారు. పిప్రే నుండి సాగునీరు అందించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డికి, విన్నవించడంతో 77 కోట్ల నిధులు ఇచ్చి ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలిపారు. గత పది సంవత్సరాలుగా ఇక్కడి పాలకుల నిర్లక్ష్య వైఖరి మూలంగా రైతులకు అన్యాయం జరిగిందన్నారు. వచ్చే జూన్ కల్లా ఈ లిఫ్ట్ ద్వారా ఐదు వేల ఎకరాలకు సాగునీటినీ అందిస్తామన్నారు.

# బొర్రా రాజా ఉమాదేవి దంపతులకు ఘనస్వాగతం పలికిన పల్లిపాడు గ్రామ ప్రజలు

**వైరా// ఫిబ్రవరి 24 :ప్రజాదర్బార్**వైరా మున్సిపాలిటీ పరిధిలోని 17 వ వార్డ్ (పల్లిపాడు గ్రామం) లో నిన్న రాత్రి అక్కడి కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు అభిమానులు ఆహ్వానం మేరకు రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ ఉపాధ్యక్షుడు బొర్రా. రాజశేఖర్ పాల్గొన్నారు. కార్యకర్తలు పూలుచల్లుతూ ఘనస్వాగతం పలికారు. ఈ సందర్భంగా జరిగిన సభ లో బొర్రా రాజా మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వం లోని ప్రభుత్వం పేదప్రజానీకానికి అనేక సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తూ ప్రజల అభిమానాన్ని చురుగొన్నారని అందుకే పంచాయతీ మున్సిపల్ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ కి ప్రజలు బ్రహ్మరథం పట్టారని అన్నారు. మీకు ఏ సమస్య వచ్చిన అండగా ఉంటానని హామీ ఇచ్చారు ఈ కార్యక్రమం లో కౌన్సిలర్ మాజీ జడ్పిటిసి బొర్రా ఉమాదేవిని సన్మానించి అభినందించారు ఈ కార్యక్రమంలో ఓర్సు.రాధాకృష్ణ, బత్తుల. శేషగిరి,ఓర్సు పరుశరాం,షేక్ సమీర్, ఓర్సు శివ,దేవళ్ల లక్ష్మణుడు




,మాచర్ల నాగరాజు,బత్తుల శ్రీను, బత్తుల భాస్కర్, ఓర్సు బాలరాజు, డాక్టర్ నాగేశ్వర్ రావు,తమ్మారపు వెంకటేశ్వర్లు,రాయల రామ లక్ష్మణుడు, ఓర్సు పెద్ద వెంకన్న,ఈడ సత్యం ,రాయల వెంకటేశ్వర్లు, షేక్ ఇమావుద్దీన్,రాయల రామకృష్ణ, షేక్ చిన్న సైదులు, మాచర్ల సత్యం, షేక్ కాశీం, తదితరులు పాల్గొన్నారు

# నాచారం లో ఫాగింగ్ వాహనాన్ని ప్రారంభించిన పరమేశ్వర్ రెడ్డి

**నాచారం, ప్రజాదర్బార్, ఫిబ్రవరి 24:** నాచారం డివిజన్లో దోమలు విపరీతంగా పెరిగి ప్రజలను ఇబ్బంది పెడుతున్న సమస్య నుంచి విముక్తి కల్పించేందుకు నాచారం డివిజన్ సీనియర్ కాంగ్రెస్ నాయకులు వాసునూరి ప్రకాష్ రెడ్డి దోమల నివారణ కోసం సొంతంగా ఫాగింగ్ మిషన్ అందుబాటులోకి తెచ్చారు.ఫాగింగ్ మిషన్ వాహనాన్ని ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందుమూల పరమేశ్వర్ రెడ్డి ప్రారంభించారు. పరమేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ.. నాచారం డివిజన్లో ప్రజలు దోమలతో తీవ్ర ఇబ్బంది పడుతున్నారని దోమల నివారణకు డివిజన్ లో ప్రతి బస్తీలో మరి కాలనీలలో ఫాగింగ్ చేపట్టాలని పరమేశ్వర్ రెడ్డి తెలిపారు. ప్రకాష్ రెడ్డి మరిన్ని సేవా కార్యక్రమాలు చేపట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాచారం డివిజన్ అధ్యక్షులు బండారి శ్రీకాంత్ గౌడ్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు ప్రకాష్ రెడ్డి , కృష్ణారెడ్డి , హెచ్ఆర్ మోహన్ , రామ్ రెడ్డి , అశ్వద్ధామ రెడ్డి , ఎం రాజు ,రాజీ రెడ్డి ,ఉప్పల్ బాగాయత్ వైస్ ప్రెసిడెంట్ వకంటి శ్రీనివాస్ , మహేష్ యాదవ్, నూతలపాటి రాజు , భద్రయ్య, సత్యనారాయణ యాదవ్, బండారి రఘు, మహమ్మద్ అజ్మత్, రమేష్ గౌడ్, రాజి రెడ్డి, సంతోష్ రెడ్డి, నెమలి సునీల్ రెడ్డి, వెంకటేష్, శ్రీనివాస్ రెడ్డి, ప్రేమ్ కుమార్ గౌడ్, తుంగ తిరుపతి, శేఖర్ రెడ్డి, వెంకటరెడ్డి,



అశోక్, కృష్ణ యాదవ్, రాకేష్, రవి యాదవ్, సునీల్ రెడ్డి, సాహిద్, గొల్లం నరేష్, నర్సింగ్ రావు, మహమ్మద్ కుదీస్, మహమ్మద్ అజీమ్, పూర్ణచందర్ రావు, కే. శ్రీనివాస్ రెడ్డి, సిహెచ్ నరేష్, వెంకటేష్ గౌడ్, బాలు యాదవ్, గడ్డం శ్రీనివాస్, గౌడల్లి రాకేష్, శంకర్ గౌడ్, నరేందర్ యాదవ్, మణికంఠ, క్రాంతి కుమార్, సిహెచ్ బాలరాజ్, రేవంత్, అబ్రహం దిలీప్, శ్రీమంతు గౌడ్, మహమ్మద్ జాఫర్, మధు గౌడ్, జూపల్లి రాకేష్, కుమార్, యూసఫ్, మోహన్ చిన్న, డివిజన్ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# శిశువుల విక్రయం కేసులో ఏఎన్ఎం అరెస్ట్

**- నిందితురాలు పద్మను అరెస్టు చేసి సుల్తానాబాద్**
**కోర్టులో హాజరు పరిచినట్లు ఎస్సై వెల్లడి..**



**కాల్వశ్రీరాంపూర్,ఫిబ్రవరి 24(ప్రజాదర్బార్):**చిన్నపిల్లల విక్రయం కేసులో కాల్వశ్రీరాంపూర్ మండలం పెద్దరాత్ పల్లిలో ఏఎన్ఎంగా విధులు నిర్వహిస్తున్న పద్మను అరెస్టు చేసి,సుల్తానాబాద్ కోర్టులో హాజరు పరచామని కాల్వశ్రీరాంపూర్ ఎస్సై వెంకటేశ్వర్లు తెలిపారు.ఈనెల 22వ తేదీన చైల్డ్ ప్రొటెక్షన్ ఆఫీసర్ కీసర కనకరాజు పెద్దరాత్పల్లి గ్రామం లో జరిగిన పిల్లల విక్రయం గురించి ఫిర్యాదు



చేయగా,కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టడం జరిగిందన్నారు.కేసు దర్యాప్తులో భాగంగా నిందితురాలు ఏఎన్ఎం జెక్కెన పద్మ భర్త శ్రీనివాస్ ను అదుపులోకి తీసుకుని విచారించగా ఆమె పెద్దరాత్పల్లి గ్రామానికి చెందిన ఇద్దరు పిల్లలను డబ్బులకు వేరే వ్యక్తులకు అమ్మినానని ఒప్పుకొందని,దీంతో కేసు నమోదు చేసి ఆమెను సుల్తానాబాద్ కోర్టులో హాజరుపరిచిన తర్వాత కరీంనగర్ జైలుకి రిమాండ్ పంపినట్లు ఎస్సై తెలిపారు.కేసు దర్యాప్తు పూర్తి కానందున మిగిలిన నిందితుల వివరాలు బయటికి చెప్పడం లేదని,దర్యాప్తు పూర్తయిన అనంతరం పూర్తి వివరాలు తెలియజేస్తామని వెంకటేశ్వర్లు తెలియజేశారు.

# శిశు మందిరాల లక్ష్యం పోషకులకు అవగాహన సదస్సు

**- పోషకులు - ఆచార్యుల సమావేశం**



**ముధోల్, ఫిబ్రవరి 24(ప్రజా దర్బార్):** నిర్మల్ జిల్లా ముధోల్ మండల కేంద్రములోని శ్రీ సరస్వతీ శిశు మందిర్ తహసిల్ రోడ్ ప్రీ ప్రైమరీ పాఠశాలలో నర్సరి నుండి యూకేజి వరకు గల విద్యార్థుల పోషకులకు సమావేశం మంగళవారం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సమావేశంలో ప్రధానాచార్యులు సారథి రాజు శిశు మందిరాల లక్ష్యం, పోషక అవగాహన సదస్సు ఏర్పాటుకు గల కారణాల గురించి తెలియగా శ్రీ సరస్వతీ విద్యాపీఠం ఆదిలాబాద్ విభాగ్ కార్యదర్శి సరుకొండ దామోదర్ , నిర్మల్ జిల్లా ఉపాధ్యక్షులు ధర్మపురి సుదర్శన్ , నిర్మల్ జిల్లా కార్యదర్శి పురస్తు గోపాల్ కిషన్ టివి , సెల్ ఫోన్ ల వాడకం, జంక్ ఫుడ్, హెల్తీ ఫుడ్ లో గురించి ఇంటిదగ్గర పిల్లలపై తీసుకోవలసిన




శ్రద్ధ మొదలగు విషయాలపై మార్గదర్శనం చేశారు. ఈ సమావేశంలో 66 మంది పోషకులు పాల్గొని వారి అభిప్రాయాలను వెల్లడించారు. విద్యార్థుల, పాఠశాల అభివృద్ధికి అవసరమైన సలహాలు సూచనలు అందించారు. ఈ సందర్భంగా సంతృప్తిని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కార్యదర్శి వేదపాఠక్ నిశికాంత్ , ఆచార్యులు, పోషకులు పాల్గొన్నారు.

# మహిళలను ఆర్థికంగా బలోపేతం చేయాలి

**- కార్పొరేటర్ కొత్వాల విమలాదేవి**

మహిళలను ఆర్థికంగా బలోపేతం చేయాలనీ 46వ డివిజన్ కార్పొరేటర్ కొత్వాల విమలాదేవి అన్నారు.కొత్తగూడెం మున్సిపల్ కార్పొరేషన్ లోని పాత పాల్వంచ 46వ డివిజన్ నుండి కార్పొరేటర్ గా ఎన్నికైన రాష్ట్ర మార్కెఫెడ్ మాజీ డైరెక్టర్,డి సి ఎం ఎస్ మాజీ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు సతీమణి కొత్వాల విమలాదేవి ని మంగళవారం పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ – మెప్మా ఆధ్వర్యంలో శాలువా, బొకే, స్వీట్లతో ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా కొత్వాల విమలాదేవి మాట్లాడుతూ మహిళలకు ఉపాధి అవకాశాలు, తద్వారా ఆర్థిక స్వలంబన లభించేలా ప్రభుత్వం చర్యలు చేపట్టాలన్నారు.ఈ కార్యక్రమంలో మెప్మా ఎ డి ఎం సి చంద్రశేఖర్ బాబు, కమ్యూనిటీ ఆర్గనైజర్స్ జె శాంత కుమారి, వి నాగమణి, బి సరితా, అమ్మ



దీవెన పట్టణ సమాఖ్య అధ్యక్షురాలు పి ప్రవళిక, స్వరూప, నాగమణి, టి ఎల్ ఎఫ్ ఆర్ పి సునీతా, సమాఖ్య ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

Publisher,Printer,Owned by Gonguluri Venu Gopal Sharma, Printed at Prajadarbar Printer, H.No.2-10-27/1, Main Road, Uppal, Hyderbad-39, Published From H.No.2-10-27/1, Main Road, Uppal, Hyderabad- 39
Medchal Malkajgiri District, Telangana State., RNINo. 52925/94, EDITOR :GONGULURI VENU GOPAL SHARMA, Ph & Fax :040-27201814, Cell: 9440391525, E-mail :prajadarbar94@gmail.com